

సామాజిక విజ్ఞానం

(భాగం - 1)




# చరిత్ర మరియు రాజకీయ శాస్త్రం

## ఏడవ తరగతి

ఉపాధ్యాయ విద్య నిర్దేశాలయం మరియు
రాష్ట్ర విద్య పరిశోధన మరియు శిక్షణ పరిషత్
ఒడిషా, భువనేశ్వర్

ఒడిషా ప్రాథమిక శిక్ష కార్యక్రమ అదికారము
భువనేశ్వరం



# చరిత్ర మరియు రాజకీయ శాస్త్రం

## ఏడవ తరగతి


సంపాదకయ మండలి

శ్రీ ప్రతాపు కుమార్ పట్నాయక్
డా. హరిహర పండా
శ్రీ. బిష్ణు చరణ్ పాత్రో
శ్రీమతి శైలబాళా పాఢీ

సమీక్ష మండలి

డా. శంభుప్రశాద్ శామంతరాయ్
శ్రీ. బైష్ణబ చరణ దాస్
శ్రీ. ప్రతాప్ కుమార్ పట్నాయక్
శ్రీమతి రేణుబాళా దాస్
శ్రీమతి రత్నమంజరీ దాస్
ప్రొఫెసర్ డా. ఆశోకనాథ్ పరిడ
ప్రొఫెసర్ డా. సూర్యనారయణ మిశ్ర
డా. హరికృష్ణ సాహు
డా. పుష్పాంజలి పాణి

సంజోజౌన

శ్రీ సత్యజిత్ దాస్ మహాపాత్రో
డా. మీనాక్షీ పండ
డా. తిలోత్తమ సెనాపతి
డా. సబిత సాహు

అనువాదక మండలి

VKDV ప్రసాద్ రావు
K. రామినాయుడు (అనువాదక)
R. మధుకుమార్ (పున్హరక్షిక)
K. రామరావు
Y. ధర్మరావు
S. సుగుణ కుమారి

సంజోజౌన :
డా. సబిత సాహు




ప్రచురణ : విద్యలయ మరియు గణశిక్షా విభాగము, ఒడిషా ప్రభుత్వం

ముద్రణ సంవత్సరము : 2022

ప్రస్తుతి : ఉపాధ్యాయ శిక్షా నిర్దేశాలయం మరియు రాష్ట్ర విద్య పరిశోధన మరియు శిక్షణ పరిషత్ ఒడిషా, భువనేశ్వర్ మరియు ఒడిషా రాష్ట్ర పార్య పుస్తక తయారీ మరియు ముద్రణాలయ సంస్థ, భువనేశ్వర్

ముద్రణ : పార్య పుస్తక ఉత్పాదన మరియు విక్రయం, ఒడిషా, భువనేశ్వర్



జగన్మాత యొక్క చరణాలపై ఇప్పటి వరకు ఏమేమి సమర్పిస్తున్నానో, వాటిలో మౌళిక శిక్ష నాకు అన్నిటి కంటే అధిక విప్లవాత్మకమైనది మరియు మహోన్నత మైనది. వీటి కన్నా అధిక మహోన్నతము మరియు అధిక విలువైన నా యొక్క సమర్పన జగత్తులో ఉంచగలుగుతానో దీని కంటె ప్రత్యయం మరిలేదు. ఇదియే నా సమగ్ర రచనాత్మక కార్యక్రమమునకు ప్రయోగాత్మకంగా చేయు తాళం చెవి. ఏ నూతన ప్రపంచము గూర్చి నేను పరితపిస్తున్నానో, అది దీని నుండియే ఉద్భవించును. ఇది నా ఆఖరి అభిలాష అని చెప్పవచ్చును.

మహాత్మా గాంధీ

# విషయ సూచిక

## సామాజిక శాస్త్రం

### చరిత్ర


| అధ్యాయం | విషయం | పేజీ నెం. |
|---|---|---|
| మొదటి అధ్యాయం | నూతన శక్తుల అభ్యుత్థానం (అవిర్భావం) | 1 |
| రెండవ అధ్యాయం | ఢిల్లిలో సుల్తాన్ల పరిపాలన | 26 |
| మూడవ అధ్యాయం | మొగల సామ్రాజ్యం | 45 |
| నాల్గవ అధ్యాయం | ఐరోపా దేశీయుల భారతదేశ ఆగమనం | 62 |
| ఐదవ అధ్యాయం | భక్తి మరియు సుఫీవాదాల ఆందోళన | 69 |
| ఆరవ అధ్యాయం | మొగల సామ్రాజ్య పతనం | 78 |
| ఏడవ అధ్యాయం | ఒడిశాలో సూర్యవంశ పాలకులు | 82 |


### రాజకీయ శాస్త్రం


| | | |
|---|---|---|
| మొదటి అధ్యాయం | రాజ్యాంగం | 91 |
| రెండవ అధ్యాయం | స్వరాజ్య పోరాటం - భారతీయ రాజ్యాంగ నిర్మాణ ప్రక్రియ | 99 |
| మూడవ అధ్యాయం | భారత రాజ్యాంగం యొక్క మౌళిక విశిష్టతలు | 104 |
| నాల్గవ అధ్యాయం | మానవ హక్కులు | 116 |

## మొదటి అధ్యాయం

# నూతన శక్తుల అభ్యుత్థానం (ఆవిర్భావం)

### క) చరిత్రకారులు మరియు వారి కృషి :

ఏ సమయంలోనైనా చరిత్ర రాయుటకు మూలకాంశాలు అవసరం. లభించిన మూలకాంశాలను విశ్లేషిస్తూ చరిత్రకారులు చరిత్రను రచిస్తారు. మధ్యయుగ భారతదేశ చరిత్రను రాయడానికి అనేక మూలకాంశాలు ఉన్నాయి. వీటిని ఆధారంగా చేసుకొని చరిత్రకారులు తురకల దండయాత్ర, రాజపుత్రుల అభ్యున్నతి, గంగ వంశపు రాజుల పరిపాలన, భక్తివాద ఉద్యమాలు, మొగులుల పరిపాలన, భారతదేశానికి ఐరోపా దేశీయుల రాకపై విశ్లేషన చేయడం జరిగింది.

సుల్తాన్ మహమ్మద్ పరిపాలనకు సంబంధించిన విషయాలు ఫిర్దోషి రాసిన "శహనామా" గ్రంథం నుండి లభిస్తున్నాయి. మిన్‌హాజ్-ఉద్దీన్-సిరాజ్ తన "తబాకత్-ఇ-నాసిరీ"లో మహమ్మద్ ఘోరీ, ఇల్‌టిత్‌మిన్, బాల్బన్‌ల గూర్చి వర్ణించియున్నాడు. ఇది కాకుండా అమీర్‌ఖుస్రో రాసిన ''తుగ్లక్‌నామా'' గ్రంథంలో మహమ్మద్-బీన్ తుగ్లక్ కార్యకలాపాలను గూర్చి వర్ణించియున్నాడు. బాబర్ ఆత్మ చరిత్ర లేక ఆత్మకథ అయిన "అక్బర్‌నామా" గ్రంథం మొగల పాలకుడైన బాబర్, అక్బర్‌ల గుర్చి అనేక విషయాలు తెలియజేస్తుంది. ఈ విధంగా భారతదేశంలో మధ్యయుగమందు రాయబడిన అనేక గ్రంథాలు ఆ కాలంనాటి పరిపాలనకు సంబంధించిన అనేక విషయాలను తెలియజేస్తున్నాయి.

**మీకు తెలుసా ?**

- అమీర్ ఖుస్రూ యొక్క "ఖాజాయిన-ఉల్-ఫుతు" అనే గ్రంథం అల్లాయుద్దీన్ ఖిల్జీ యొక్క విజయాలు వర్ణించబడి ఉన్నాయి.
- ఫిరోజ్‌షా తుగ్లక్‌నకు అనే పుస్తకంలో అనేక సూచనలు గలవు. తారిక్-ఇ-ఫిరోజ్‌షా అనే పుస్తకంలో అనేక సూచనలు గలవు.
- హుమాయాన్ సోదరి గులబదిన్‌బేగ్ తన "హుమాయాన్ నామా" అనే గ్రంథంలో హుమాయూన్‌కి సంబంధించి అనేక విషయాలు పేర్కొని ఉన్నది.
- ఇనాయత్ ఖాన్ యొక్క "సాజహన్ నామా" గ్రంథంలో మొగల చక్రవర్తి సాజహన్‌కి సంబంధించి అనేక విషయాలు కలవు.
- ''బాబర్‌నామా'' గ్రంథం యొక్క మరొక పేరు తుజుక్-ఇ-బాబరీ"

మొగలుల పరిపాలనలో ఆ కాలంలో రాయబడ్డ చారిత్రక గ్రంథాలలో మొగల చక్రవర్తుల ఏఏ కార్యక్రమాలు వర్ణించబడినవో మీ మిత్రులతో కలసి ఆలోచించండి.

మిన్‌హాజ్-ఉద్దిన్-సిరాజ్ అనే రచయిత "తబాకిత్-ఇ-నాసిరీ" అనే గ్రంథాన్ని రాసెను. ఈ విధంగా ఢిల్లీ సుల్తాన్‌ల గూర్చి రాసిన ఇతర రచయితల రచనలను గూర్చి స్నేహితులతో ఆలోచించి రాయండి.

"బీజక" గ్రంథంలో గల "దొహా" నుండి కబీర్ ధర్మ భోదన గూర్చి మనం తెలుసుకోగలుగుతున్నాం. "ఆధిగ్రంథ్" లేక "గురుగ్రంథ్ సాహేబ్" నుండి నానక్ భోదన గూర్చి సూచనలు లభిస్తాయి. శ్రీ చైతన్యుని భోదనలను చైతన్య చరితామృతం అనే గ్రంథం నుండి మనం తెలుసుకొగలుగుతున్నాం.

**మీకు తెలుసా ?**

❖ దోహా అన్నది రెండు వరుసలలో రాసిన ఒక పదం. ప్రతీ దోహా కేవలం ఒకే ఒక భావం వ్యక్తం చేస్తుంది.

మీకు తెలిసిన కొంతమంది మత ప్రచారకుల పేర్లు మరియు వారికి సంబంధించిన గ్రంథాల పేర్లను రాయండి.

గోవాలో గల సెయింట్ జావియర్స్ చర్చ్ రికార్డుల నుండి భారతదేశంలో పోర్చుగీస్ వారి కార్యకలపాలను సంబంధించిన సూచనలు తెలుస్తున్నాయి. కలకత్తాలో గల పోర్టు విలియం రికార్డుల నుండి భారతదేశంలో ఆంగ్లేయుల ప్రాథమిక కార్యక్రమాలను గూర్చి విషయాలు తెలుసుకున్నారు.



విలియమ్ ఫోర్టు

**మీకు తెలుసా ?**

❖ శాసనం : ఒక పరిపాలనని గూర్చిన విషయాలు తెలియ జేసేవి శిలాశాసనాలు, తామ్రశాసనాల, నాణేలు రూపంలో ఉంటాయి.

ఒడిషాలో సోమవంశం, గంగ వంశపు రాజుల చరిత్రను తెలుసుకొనుటకై ఈ రాజులు విడిచి పెట్టియున్న శాసనాలు సహాయపడుతున్నాయి. దక్షిణ భారతదేశాన్ని పరిపాలించిన చోళ, చొర, పాండ్య, యాదవ మొదలైన రాజవంశాల చరిత్రను తెలుసుకొనుటకై ఆయా రాజవంశపు రాజులు ప్రవేశపెట్టిన శాసనాలు సహాయపడుతున్నాయి. ఈ శాసనాల వల్ల రాజుల విషయాలు, పరిపాలనా పద్ధతులు, భూదానాలు మొదలైన విషయాలు తెలుస్తున్నవి.



తామ్ర (రాగి) శాసనాలు



(పాండులిపి అనుకరణ)

మధ్యయుగంలో ముద్రణా యంత్రాలు లేవు. అందుచేత పాండులిపిలు ముద్రించబడలేదు. ఒకరి పాండులిపి (చేతిరాత)ని చూసి మరొకరు రాసుకొనేవారు. లేఖలు రాసుకొనే సమయంలో అధిక భాగం అక్షరాలు, పదాలు మారిపోతుండేవి. లేఖకులు రాసుకొనే సమయంలో మధ్య మధ్యన ఒకటి రెండు వరుసలలో తమ భావాలను కూడా జోడించి రాసుకొనేవారు. ఇటువంటి చారిత్రక తప్పిదాలు ఈనాటికి తొలిగిపోలేదు. దీనివల్ల అధిక భాగం రచయితలు, కవులు, చరిత్రకారులు మూలరచనలు లభించకుండా పోయాయి. అయినప్పటికి లభించిన గ్రంథాలను ఆధారంగా చేసుకొని చరిత్ర రచన జరుగుతుంది.


వివిధ గ్రంథాలు, శాసనాలను పురావస్తు సురక్షణ కేంద్రాలలోను, గ్రంథాలయాలలోను, భద్రపరచి ఉన్నారు. చరిత్రకారులు వాటిని చదివి వివిధ సమయాలకు, సంబంధించిన చరిత్రలను రాస్తున్నారు. అధిక భాగం ప్రాచీన తాళపత్ర గ్రంథాలను ఇతర గ్రంథాలను చెదలు తిని వేస్తుండడం వల్ల అవి కనుమరుగయ్యే ప్రమాదం గలదు. కావున శాస్త్రియ పద్ధతులను అనుసరించి వాటిని ఆధునిక రీతులలో భద్రపరచ వలసిఉన్నది. ఇటువంటి సంగ్రహాలయాలు దేశంలో ఎన్నో చోట్ల కలవు. చరిత్రకారులు వీటిని పరిశోధించి అనేక కొత్త విషయాలను తన రచనల ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నారు. అందుచే చరిత్రను రాయుటకు మూలకాంశాలే అత్యంత ముఖ్యమైనవి.

మధ్యయుగంలో ముద్రణా యంత్రాలు ఉండి ఉంటే ఎటువంటి సదుపాయలు ఉండేవి ?

**మీకు తెలుసా ?**

సంగ్రహాలయులలో అనేక రికార్డులు, దినచర్యలు మొదలైన గ్రంథాలు ఉంటాయి. పరిశోధకులు పరిశోదనలకు ఇవి ఎంతగానో సహాయపడుతుంటాయి.

- తాలపత్ర గ్రంథాలలో అవసరమయ్యే ఇతర గ్రంథాలను ఎలా సంరక్షించుకోవాలో స్నేహితులతో ఆలోచించి రాయండి.
- మన రాష్ట్రంలో సంగ్రహాలయం ఏచ్చట కలదు ?



## ఖ) తురకల దండయాత్రలు :

పదో శతాబ్దంలో భారతదేశంలో రాజకీయ అస్థిరత ఏర్పడింది. వివిధ రాజ వంశాలకు చెందిన రాజులు పరస్పరం అంతః కలహాలతో యుద్ధాలు చేస్తుండేవారు. దీన్ని సదావాకాశంగా తీసుకొని వాయువ్య భాగం నుండి తురకులు భారతదేశంపై దండయాత్రలు చేసేడివారు. వీరిలో మొదటివాడు గజనీ రాజ్య సుల్తాన్ మహమ్మద్.

### మహమ్మద్ గజనీ భారతదేశ దండయాత్ర :



సుల్తాన్ మహమ్మద్

పదో శతాబ్దంలో ఆఫ్ఘనిస్థాన్‌లో అలప్తగిన్ అనేవాడు గజనీ అనే చిన్న రాజ్యాన్ని స్థాపించెను. క్రీ.శ. **977**లో సంబుక్తగిర్ దీని పరిపాలకుడయ్యెను. అతడు చనిపోయిన తరువాత సుల్తాన్ మహమ్మద్ క్రీ.శ. **977**లో గజనీకి సుల్తానయ్యెను. గజనీని ఒక శక్తివంతమైన రాజ్యంగా తీర్చి దిద్దాలని అతడు కలలు కనేవాడు. మధ్య ఆసియాను జయించి ఒక విశాల గజనీ సామ్రాజ్యం స్థాపించుటకై అతని మనసు తొందర పెట్టింది. దీని కొరకు అతడు గొప్ప సైన్యాన్ని ఏర్పాటు చేసాడు. భారతదేశంలోని సిరిసంపదలు అతనికి ప్రభావం కలిగించాయి. అతడు క్రీ.శ. **1000** నుండి క్రీ.శ. **1077** మధ్యకాలంలో **17** సార్లు భారతదేశంపై దండయాత్ర చేసెను.

> గజనీని శక్తివంతమైన రాజ్యంగా తీర్చిదిద్దుటకై సుల్తాన్ మహమ్మద్ ఇంకా ఏమేమి చేశాడో, స్నేహితులతో ఆలోచించి రాయండి.

మహమ్మద్ పంజాబ్, ములతాన్, థానేశ్వర్ మొదలైన ప్రాంతాలను వశపరచుకొని తన వీరత్వాన్ని ప్రదర్శించెను. తన రాజ్యంలో కలుపుకొనెను. క్రి.శ. **1025**లో మహమ్మద్ గుజరాత్‌లో ప్రసిద్ధ సోమనాద దేవాలయాన్ని దోచుకొనెను. ఈ దేవాలయం నుండి అధిక పరిమాణంలో ధన రత్నాలను తన రాజ్యానికి తీసుకొని పోయెను. అనేక హిందూ దేవాలయాలను ధ్వంశం చేసెను. వాటిని దోచుకొనెను. ఇస్లాం మత ప్రభావాన్ని పెంచుటకు ప్రయత్నించెను.

> సుల్తాన్ మహమ్మద్ సోమనాథ దేవాలయాన్ని దోచుకొనే సమయంలో దాని రక్షణకై అచ్చట ప్రజలు ఏమేమి చేసి యుంటారో ఆలోచించి రాయండి.

క్రీ.శ. **1030**లో సుల్తాన్ మహమ్మద్ చనిపోయెను. సమగ్ర ఉత్తర భారతదేశం ఒక దురాక్రమణదారుని దోచుకొనేవాని కబంధహస్తాల నుండి విమోచన పొందింది. కాని మహమ్మద్ ఎంతో అభివృద్ధి చేశాడు. అచ్చట ఒక విశాల పఠనాగారాన్ని అందమైన మసీదును నిర్మించాడు.

**మీకు తెలుసా ?**

- మహమ్మద్ తన **17** భారతదేశ దండయాత్రలో భారతదేశంలోని అనేక రాజ్యాలపై దండయాత్ర చేసాడు. అవి కాశ్మీర్, బంగ్లా, బుందేల్‌ఖండ్, మాలవా, అజ్మీరులు
- సోమనాథ దేవాలయాన్ని దోచుకొనే సమయంలో గుజరాత్ రాజైన భీమదేవు రాజ్యాన్ని విడిచిపెట్టి పారిపోయాడు.
- సోమనాద దేవాలయం గుజరాత్‌లో కథువాడ సముద్రతీరంలో ఉన్నది.
- బాగ్దాద్ ఖలీపా మహమ్మద్‌ను "ఇస్లాం మత రక్షకుడు" అని సన్మానించెను.

మహమ్మద్ ఆస్థానంలో అనేకమంది పండితులు, జ్ఞానులు ఉండేవారు. వారిలో పారశీక కవి ఫిర్దోషి గొప్పవాడు. అతడు "శహనామా" అనే గ్రంథాన్ని రాసెను. దీనివల్ల అతడు ప్రజలలో స్థిరంగా నిలిచిపోయాడు. మహమ్మద్, అల్‌బెరూణి అనే విద్యావేత్తను భారతదేశం గూర్చి తెలుసుకొనుటకై పంపించెను. అతడు భారతదేశంలో అనేక సంవత్సరాలు ఉండి భారతదేశం గూర్చి ఒక గొప్ప గ్రంథం రాసెను.

దాని పేరు "తహకిక్-ఇ-హిందూ" అనగా భారతదేశానికి సంబంధించిన వాస్తవాలు అని అర్థం.

ఒకవేళ నీవు సుల్తాన్ మహమ్మద్ ఆస్థాన కవిగా ఉన్నట్లైతే అతని గూర్చి ఎటువంటి రచన చేసేవాడివి ?

మహమ్మద్ చనిపోయిన తరువాత గజనీ రాజ్యం పతనం కాసాగింది. అతని వారసులు బలహీనులై పోయారు. దీనితో గజనీ పతనం ప్రారంభమయ్యింది. ఈ సమయంలో ఆఫ్ఘనీ స్థానంలో ఘోరీ అనే పేరు గల మరొక రాజ్య స్థాపన జరిగింది. అతని పరిపాలకుడైన మహమ్మద్ ఘోరీ కూడ భారతదేశంపై దండయాత్ర చేసెను.

### మహమ్మద్ ఘోరీ భారతదేశ దండయాత్ర :

పన్నెండో శతాబ్దం చివరి నాటికి ఘోరీ రాజ్యపాలకుడైన మహమ్మద్ ఘోరీ భారతదేశంపై దండెత్తి పశ్చిమ, ఉత్తర భారతదేశాన్ని వశపరచుకొని దాన్ని తన రాజ్యంలో కలుపుకోవాలని అతనికి కొరిక ఉండెను. భారతదేశంలోని సిరిసంపదలు కూడా అతని దండయాత్రకు ప్రేరణ కలిగించాయి.



మహమ్మద్ ఘోరీ

మహమ్మద్ ఘోరీ క్రీ.శ. 1175లో ముల్తాన్‌ను వశపరచుకొని భారతదేశ దండయాత్రకై మార్గం ఏర్పాటు చేసుకొన్నాడు. ఆ తరువాత అతడు సింధూప్రదేశ్‌ను, పంజాబ్‌ను వశపరచుకొని ఢీల్లి దిశగా దండయాత్రని సాగించాడు. అప్పడికి ఢీల్లిని చౌహన్ వంశపు రాజైన పృద్వీరాజ్ పరిపాలిస్తుండెను. అతడు రాజపుత్రులను కూడగట్టుకొని వారి సహాయంతో క్రీ.శ. 1191లో తిరౌరి వద్ద మహమ్మద్ ఘోరీని ఓడించెను. దీన్ని మొదటి తిరౌరి యుద్ధం అందురు.

**మీకు తెలుసా ?**
మహమ్మద్ ఘోరీ మరొక పేరు సహబ్-ఉద్-బిన్-మహమ్మద్

రాజపుత్రులకు ఏఏ గుణాలు ఉండుటవల్ల పృద్వీరాజ్ వారి సహాయం తీసుకొనెనో ఇతరులతో చర్చించి రాయండి.



మహమ్మద్ ఘోరీ ఈ పరాభవాన్ని మరిచిపోలేదు. అతడు మరొక మారు భారతదేశంపై దండయాత్ర చేశాడు. క్రీ.శ. 1192లో రెండవ తిరౌరి యుద్ధంలో పృద్వీరాజ్‌ను ఓడించి ఢీల్లిని వశపరచుకొనెను. దీన్ని చూసి కనోజీ రాజ్యాన్ని పాలిస్తున్న రాథోడ్ వంశపు రాజైన జయచంద్రుడు రాజపుత్రులను కూడగట్టుకొని చాంద్వార్ (చందౌరీ) యుద్ధ రంగంలో మహమ్మద్ ఘోరీని ఎదిరించెను. ఈ యుద్ధంలో మహమ్మద్ ఘోరీ జయచంద్రుదుని ఓడించి భారతదేశం నుండి అధిక ధనరాశులను స్వదేశానికి తీసుకొనిపోయెను. అతడు వెళ్ళిపోయిన తరువాత అతని ముఖ్య సేనాపతి అయిన కుతుబుద్దీన్ అయిబాక్ బుందేల్‌ఖండ్, కాలింజర్, మహబా మొదలైన ప్రాంతాలను వశపరచుకొనెను. అతని మరొక సేనాపతి అయిన ఇక్తియారుద్దీన్ ఖల్జీ బెంగాల్, బీహార్‌లను వశపరచుకొనెను. మహమ్మద్ ఘోరీ లాహెూర్ నందు క్రీ.శ. 1206లో చనిపోయెను.


**మీకు తెలుసా ?**
మహమ్మద్ ఘోరీ ముఖ్య సేనాపతి అయిన కుతుబుద్దీన్ అయిబక్ ఢీల్లిలో "బానిస వంశ" పరిపాలన స్థాపించెను.

పృద్వీరాజ్ మరియు జయచంద్రుల మధ్య ఏ సంబంధం గలదో మిగిలిన వారితో ఆలోచించి రాయండి.

❖ పృద్వీరాజ్ వీరత్వం గూర్చి చంద్ బర్దాయి రాసిన “పృద్వీరాజ్ రాసో” అను గ్రంథం నుండి తెలుస్తుంది.

## గ) ప్రతిహార, చోళ, పాండ్య, హయశాల, యాదవ వంశాలు :

భారతదేశ రాజకీయ రంగంలో ఎనిమిదవ శతాబ్దం నుండి పన్నెండవ శతాబ్దం మధ్యకాలంలో అనేక రాజవంశాలు వెలశాయి. ప్రతిహారులు ఉత్తర భారతదేశంలో పరిపాలిస్తున్న సమయంలో దక్షిణ భారతదేశంలో చోళ, పాండ్య, హొయశాల, యాదవ వంశపు రాజులు పరిపాలన చేసెను.




ప్రతిహారులు, చోళులు, పాండ్యులు, హొయశాలలు, యాదవులు రాజ్యాలు

### ప్రతిహార వంశం :

ప్రతిహారులు శక్తివంతమైన రాజపుత్ర జాతికి చెందినవారు. ''ప్రతిహార్'' అంటే కాపలదారు. ఆ కాలంలో వాయువ్య భాగమందు గల పర్వత మార్గాల గుండా అనేకమంది విదేశీ శత్రువులు, భారతదేశంలోకి ప్రవేశిస్తుండేడివారు. వారిని ఎదిరించి పర్వత మార్గాల కాపలదారులుగా ఉండుటవల్ల వీరికి ప్రతిహారులనే పేరు వచ్చిందని భావం గలదు.

భారతదేశ మేపుని చూసి ఉత్తర భారతదేశంలోని రాజపుత్ర రాజ్యాలు, దక్షిణ భారతదేశంలోని రాజ్యాల పేర్లని రాయండి.

**మీకు తెలుసా**

❖ ప్రతిహారులను గుర్జర ప్రతిహారులు అని కూడా అందురు.

❖ ప్రతిహారుల రాజ్యం ఉత్తరమున కాశ్మీర్ మొదలుకొని దక్షిణాన నర్మదా నది వరకు, పడమరన కధియావాడ్ నుండి తూర్పున బీహార్ వరకు వ్యాపించి యుండెను.

❖ రాజశేఖరుడు “కావ్య మీమాంస” అనే గ్రంథమును రచించెను.

ప్రతిహార వంశపు రాజులలో మొదటి మిహిరభోజుడు గొప్పవాడు. ఇతడు క్రీ.శ. 840లో సింహాసనమును ఆరోహించెను. యుద్ధాలు చేసి రాజ్యాలు జయించుట ద్వారా ఇతడు విశాల సామ్రాజ్యాన్ని స్థాపించెను. ఇతడు క్రీ.శ. 890లో మరణించెను. అతని తరువాత అతని కుమారుడు మహేంద్రపాల్ క్రీ.శ. 890 నుండి 908 వరకు పరిపాలించెను. ఇతడు బెంగాల్‌ను వశపరచుకొని తన సామ్రాజ్యంలో కలుపుకొనెను.

ప్రతిహారులకు కనోజ్ రాజధానిగా ఉండెను. వీరు విష్ణువును, సూర్యున్ని ఆరాధించెడివారు. వీరి ఆస్థానంలో అనేకమంది కవులు, పండితులు ఉండేవారు. వీరిలో రాజశేఖరుడు గొప్పవాడు.

### చోళ వంశం :

పదో శతాబ్దంలో దక్షిణ భారతదేశం ఏర్పడ్డ రాజ్యాలలో చోళ రాజ్యం ఒకటి. దీని రాజైన మొదటి రాజరాజు క్రీ.శ. 985లో సింహాసనాన్ని ఆరోహించెను. అతడు చాసుక్య, పాండ్య, చేర రాజ్యాలను ఓడించెను. అతడు వేంగి (ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతం) రాజ్యంను ఓడించెను. అతడు చేరి రాజుని ఓడించి అతని నుండి విశాల నౌకా సైన్యాన్ని తెచ్చుకొనెను. వివిధ రాజ్యాలను జయించి అతడు ఒక విశాల సామ్రాజ్యాన్ని స్థాపించెను. అతడు క్రీ.శ. 1000లో తన రాజ్యంలోని భూమి కొలతలను పూర్తి చేయించెను.

> మేపుని చూసి చోళ రాజ్యాన్ని దాని పొరుగు రాజ్యాలను గుర్తించండి.

మొదటి రాజరాజు మత సహనం కలిగియుండెను. తంజాపూర్ నందు గల రాజరాజేశ్వర శివమందిరం, విష్ణు మందిరాలు, ఇతని కీర్తికి నిదర్శనాలు. ఇతడు నాగపట్నం నందు ఒక భౌద్ధ మందిరం నిర్మాణానికి సహాయపడెను. ఇతడు సముద్ర మార్గాల ద్వారా మసాలా, తేయాకు, విలువైన రాళ్ళు (రత్నాలు) కార్బన్ వస్త్రాలు మొదలైన వాటిని పశ్చిమ దేశాలకు పంపించి అధిక పరిమాణంలో ధనార్జన చేసెను. ఆ డబ్బుతో తన రాజ్యాన్ని అభివృద్ధి చేసెను.

**మీకు తెలుసా ?**

ముత్తురాయిర్ అనే ఓ చిన్న రాజవంశం కావేరీ నదీముఖ ద్వారంలో నివశిస్తుండెను. వీరు కాంచీపురంలో పల్లవ రాజవంశానికి సామంతులుగా ఉండిరి. ఊరమూరర్ చోళ వంశం యొక్క విజయాలయ ముత్తురాయుడలను ఓడించి తంజాపూరు నగర నిర్మాణం చేసెను. అతని తర్వాత ఆ వంశంవారు పల్లవ, పాండ్య రాజ్యాలను జయించి చోళ సామ్రాజ్యాన్ని స్థాపించెను.

> మత సహనం కలిగియుండుటకై ఒక రాజునకు ఉండవలసిన లక్షణాలేమిటో మీ స్నేహితులతో ఆలోచించి రాయండి.

మొదటి రాజరాజు తర్వాత అతని కుమారుడు రాజేంద్ర చోళుడు. క్రీ.శ. 1012లో సింహాసనానికి వచ్చెను. తండ్రి తరువాత అతడు విచక్షణ గల యోధునిగా ఉండెను. ఇతని కాలంలో నౌకాదళ బలం పెరిగింది. ఇతడు పల్లవులను, గంగ వంశీయులను ఓడించిన తరువాత ఒడిషా మీదుగా సైన్యాన్ని నడిపించి గంగానది తీరంలో పాల్ వంశీయులను ఓడించెను. ఇతడు తన బలమైన నౌక దళం సాయంతో సింహళంను కూడా ఓడించెను. ఇతడు అగ్నేయాసియాలో కూడా కొన్ని రాజ్యాలను జయించెను. దీనివల్ల ఒక విశాలమైన చోళ సామ్రాజ్యం ఏర్పడింది.

రాజేంద్ర చోళుడు జనాధరణ పొందిన రాజు. వ్యవసాయాభివృద్ధికై ఇతడు అనేక కాలువాలను, చెరువులను తవ్వించెను. అనేక నదులకు ఆనకట్టలు కూడా నిర్మించెను. అతని ఆదేశాలతో చోళ రాజ్యంలో అనేక దేవతలు, రాజులు, రాణులు అందమైన విగ్రహాలు నిర్మించడమయ్యింది. వాటిలో నాట్యరూపంలో ఉన్న శివుడు లేక నటరాజు విగ్రహం అత్యంత అందమైనది. అకర్షణీయమైనదిగా ఉండెను. తంజావూరు వారికి రాజధానిగా ఉండెను.

పదమూడవ శతాబ్దం చివరి నాటికి, రాజేంద్రచోళుని వారసులు బలహీనులై పోయిరి. దీని ఫలితంగా ముస్లిముల దండయాత్రలో చోళ రాజ్యం పతనమై పోయింది.



నటరాజ్

నదులకు ఆనకట్టలు కట్టుట వల్ల ప్రజలకు ఏఏ లాభాలు కలుగుతున్నాయో స్నేహితులతో ఆలోచించి రాయండి.

చోళులు నిర్మించిన దేవాలయాలు జనవసతులకు కేంద్ర బిందువులుగా ఉండేవి. ఈ దేవాలయాలకు చుట్టూ ప్రజల నివాసాలు ఉండేవి. దేవాలయాల ఆధీనంలో చాలా భూమి ఉండేది. దేవాలయ పూజారులు, పూలమాలలు కట్టేవారు. వాద్యకారులు, పరిచారకులు, నృత్య పర్యవేక్షకులు దేవాలయాలకు సమీపంలో నివసిస్తుండేవారు. కాలానుగుణంగా చోళులు నిర్మించిన దేవాలయాలు ఆ కాలానికి సంబందించిన సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక జీవితానికి కేంద్ర బిందువులుగా ఉండేవి.

చోళులు నిర్మించిన దేవాలయాలు ఏఏ పనులకు ఉపయోగపడేవో మిత్రులతో ఆలోచించి రాయండి.

చోళులు వ్యవసాయం, నీటి పారుదలకు అధిక ప్రాధాన్యత ఇచ్చేడివారు. కావేరి నది నుండి కాలువాలు త్రవ్వించి నీటిపారుదల చేసేవారు. చెరువులు, సరస్సులను త్రవ్వించి వాటి నుండి కూడా వ్యవసాయ భూములకు నీటిపారుదల చేయించేవారు. వ్యవసాయాభివృద్ధికై చోళ సామ్రాజ్యం సశ్య శ్యామలంగా ఉండేది.

చోళులు గొప్ప పరిపాలనా నైపుణ్యం గలవారు. కేంద్ర పరిపాలనలో రాజు ముఖ్యుడు. అతనికి సలహా లిచ్చుటకై ఒక మంత్రిమండలి ఉండేది. యుద్ధాలు, పన్నుల ద్వారా ఆదాయం, న్యాయ విధానం మొదలైనవి కేంద్రపాలనా ఆధీనంలో ఉండేది. రైతుల ద్వారా ఏర్పడే గ్రామాలకు "ఉర్" అనేడివారు. కొన్ని ఉర్‌లు కలసి ఒక గ్రామ పరిషత్‌గా ఏర్పడేవి. ఇటువంటి గ్రామాలను "నాదు" అనేడివారు. బెల్లాల జాతికి చెందిన ధనవంతులైన రైతులు నాడుపాలనను నియంత్రించేడివారు.

> ఈనాటి పరిపాలనా విధానాన్ని చోళుల పరిపాలనా విధానంలో సరిపోల్చుతూ స్నేహితులతో ఆలోచించి రాయండి.


చోళ రాజులు బ్రాహ్మణులకు భూధానం చేసేడివారు. బ్రాహ్మణులు ఉండే ఆ గ్రామాలను "బ్రహ్మదేయ" అని అనేడివారు. ఒక్కొక్క బ్రహ్మదేయ పరిపాలన బ్రాహ్మణుల ద్వారా ఎన్నికైన సభ ద్వారా జరిగేది. సభ వివిధ కమిటీలు లేక భారిమమ్ యొక్క సభ్యులను ఎన్నుకొని వారి సహాయంతో గ్రామాలలో తోటలు, చెరువులు, నీటి పారుదల, దేవాలయాలు మొదలైన వాటి అభివృద్ధికి కృషి చేయుచుందును. చోళులు ఈ గ్రామీణ పరిపాలన అందర్ని ఆకర్షించుచుండేది.

**మీకు తెలుసా ?**

"భారియమ్"లోని సభ్యులను ఎన్నుకొనుటకై వీరు లాటరీ పద్ధతిని అనుసరించేవారు. కొంతమంది పేర్లను తాటాకులపై రాసి ఒక గిన్నెలో ఉంచి ఒక చిన్న పిల్లవాని చేత వాటిలో ఒక్కొక్క దాన్ని తీయించేవారు. వాటిలో ఎవరి పేరు ఉంటే వారు ఎన్నికైనట్లు ప్రకటించేవారు.

## పాండ్య వంశం :

మధ్యయుగంలో దక్షిణ భారతదేశంలో పాండ్యవంశం ఉన్నతి చెందింది. పాండ్య రాజులలో మొదటి జటాబర్మన్ సుందరి పాద్యుడు (క్రీ.శ. **1251-1268**) శక్తివంతుడైన రాజు. అతడు చెర, చోళ, హొయశాల, కాదవ, సింహళు లను ఓడించెను. అతడు "మహారాజాధిరాజు శ్రీ పరమేశ్వర" అనే బిరుదును కలిగియుండెను. అతని తరువాత మారబర్మన్ కులశేఖర పాండ్యుడు (క్రీ.శ.. **1268-1310**) పరిపాలించెను. అతడు మూడవ రాజేంద్ర చోళుని, రామనాధ హొయశాలుని ఓడించి వారి రాజ్యాలను వశపరచుకొనెను. అతని పరిపాలనా కాలంలో మార్కో పోలో అనే ఇటలీ యాత్రికుడు భారతదేశానికి వచ్చెను. కులశేఖరుని తరువాత అతని వారసులు బలహీనులగుట వల్ల పాండ్య రాజ్యం బలహీణమయ్యింది. ముస్లిముల దండయాత్ర వల్ల పద్నాలుగవ శతాబ్దం ప్రారంభంలో పాండ్య రాజ్యం పతనం జరిగింది.



భారతదేశంలో పర్యటించిన మార్కోపోలొ వంటి ఇతర విదేశీ యాత్రికుల పేర్లను స్నేహితులతో ఆలోచించి రాయండి.

పాండ్యులకు మధుర రాజధానిగా ఉండేది. (ప్రస్తుతం తమిళనాడులో ఉన్న మదురై పూర్వం పేరు మధుర) కొయల్ ఈ రాజ్యంలో పెద్ద రేవు పట్టణం. అరేబియా సముద్రం మీదుగా, చైనా నుండి అధిక పడవులు ఈ రేవుకి వచ్చేవి. దీనివల్ల అనేక విదేశాలలో పాండ్యులకు వర్తక వ్యాపార సంబంధాలు ఉండేవి. పాండ్య రాజ్యంలోని ప్రజలు సుమారుగా హిందూ మతస్థులు. ఈ రాజ్యంలో జైనుల సంఖ్య చాలా తక్కువగా ఉండేది. భౌద్ధ మతస్థులు పాండ్య రాజ్యంలో లేకుండిరి. నౌకా వ్యాపారంలో పాటు వీరత్వానికి కూడా పాండ్యులు పేరుగాంచి యుండిరి.

కోయల్ రేవు పట్టణం ఏఏ పనులకుఅ ఉపయోగపడేదో అడిగి తెలుసుకొని రాయండి.

## హొయశాల వంశం :

హొయశాల వంశీయులు ఈ నాటి మైశూర్ ప్రాంతాన్ని పరిపాలించేవారు. ఈ వంశానికి చెందిన రాజులలో విష్ణు వర్ధనుడు గొప్పవాడు. ఇతడు ద్వార సముద్రం వద్ద రాజధానిని నిర్మించెను. ఇతడు వైష్ణవ మతమును అవలింభించెను.

రెండవ వీరభల్లాలుడు ఈ వంశంలో మరొక గొప్పరాజు. ఇతడు చాళుక్యులు, యాదవులతొ యుద్ధం చేసి తన రాజ్యాన్ని కాపాడుకొనే సామర్థ్యం కలిగియుండెను. మూడవ వీరభల్లాలుడు ఈ వంశంలో చివరి రాజు పద్నాలగవ శతాబ్దం మధ్యకాలంలో ముస్లిముల దండయాత్ర ఫలితంగా హొయశాల వంశం అంతమైపోయింది.

## యాదవ వంశం :

కల్యాణిని పరిపాలించిన చాళుక్యులు పతనమైన తరువాత దక్షిణభారతదేశంలో యాదవ వంశ పరిపాలన ప్రారంభమయ్యింది. దేవగిరి యాదవుల రాజధానిగా ఉండేది. (ఇది ఈనాటి మహరాష్ట్రంలోని దౌలతాబాద్). విల్లిమా ఈ వంశంలో ప్రసిద్ధి చెందిన రాజు. అతని కుమారుడు జైతుగీ లేక జైత్రపాలుడు యుద్ధంలో కాకతీయులని ఓడించెను.

**మీకు తెలుసా ?**

ఢీల్లి సుల్తాన్ అల్లాయుద్దీన్ ఖీల్జి సైన్యాధిపతి అయిన మాలికాఫీర్ దక్షిణ భారతదేశంపై దండెత్తి వచ్చి అనేక రాజ్యాలను ఓడించి వారి రాజ్యాలను వశపరుచుకొనెను.

జైత్రపాలుని తరువాత సింహతా యాదవ వంశానికి రాజయ్యెను. యుద్దాలు చేసి ఇతడు యాదవ రాజ్యాన్ని విస్తరింపజేసెను. రామచంద్రుడు ఈ వంశంలో శక్తివంతమైన రాజు. ఇతని కాలంలోనే ఢీల్లి సుల్తాన్ అయిన అల్లాయుద్దీన్ ఖీల్జీ దేవగిరిపై దండెత్తివచ్చి అధిక ధన ధాన్యాలను దోచుకొని పోయెను. రామచంద్రదేవు తరువాత శంకరదేవు, హరిపాలదేవులు ఈ రాజ్యాన్ని పరిపాలించారు. పద్నాలుగవ శతాబ్దం మొదటి భాగంలో ముస్లిముల దండయాత్ర ఫలితంగా యాదవ వంశం పతనమై పోయింది.

జైత్రపాలుడు తన సామ్రాజ్యాన్ని విస్తరించుటకై ఏమేమి చేసాడో స్నేహితులతో ఆలోచించి రాయండి.

## ఘ) ఒడిషాలో సోమవంశ పరిపాలన : రాజకీయ, సాంస్కృతిక రంగాల అభివృద్ధి :

రెండు వందల సంవత్సరాల సుదీర్ఘ కాలం సోమవంశపు రాజులు ఒడిషాను పరిపాలించి రాజకీయ, సాంస్కృతిక రంగాలలో నూతన అధ్యాయాన్ని సృష్టించారు.

### రాజకీయ సాఫల్యత :

సోమవంశీయులు చంద్ర వంశానికి చెందిన క్షత్రియులు. సోమవంశం కూడా కేసరి వంశంగా ప్రసిద్ధి చెందింది. ఈ వంశ పాలకులలో మొదటి జనమేజయునికి ముందు కొంతమంది రాజులు ఉన్నప్పటికీ వారిని గూర్చి చెప్పుకొదగ్గ విశేషాలేమి లేకుండెను. క్రీ.శ. **882**లో జనమేజయుడు సింహాసనానికి వచ్చెను. ఇతడు భంజ వంశపు రాజైన రణభంజదేవుని ఓడించెను. కొలచూరి వారు కూడా ఇతని చెతిలో ఓడిపాయారు. ఇతడు "పరమేశ్వర", "పరమభట్టారక" త్రికళంగాదీప అనే బిరుదులతో గౌరవింపబడెను. ఇతని రాజధాని సువర్ణపురం (ఈనాటి సోన్‌పూర్).

> జనమేజయునికి అనేక బిరుదులు ఉన్నాయని మీకు తెలుసు. ఈ కాలానికి చెందిన ఇతర రాజులెవరికి ఇలాంటి బిరుదులు ఉండేవో ఇతరులతో ఆలోచించి రాయండి.

జనమేజయుని తరువాత మొదటి యయాతి క్రీ.శ. **922**లో సింహాసనానికి వచ్చెను. ఇతడు మొదట సువర్ణపూర్ నుండి వినీత్‌పూర్‌కి ఆ తరువాత యాయాతి నగరానికి తన రాజధానిని మార్చెను. ఇతడు కూడా కొలచూరీలను ఓడించెను. ఇతడు భంజ రాజులను ఓడించుటతో పాటు ఉత్కళ పాలిస్తున్న భౌమ రాజుల నుండి కొంతభాగాన్ని వశపరచుకొని తన రాజ్యంలో కలుపుకొనెను.

> ఒడిషా మేపుని గీసి అందులో బిరజ మందిరాన్ని చూపించండి.

మొదటి యాయాతి తరువాత భీమరథ్, దర్మరథ్, నహుషుడు పరిపాలించారు. వీరి తర్వాత రెండవ యాయాతి క్రీ.శ. **1023**లో సింహాసనానికి వచ్చెను. ఇతడు భౌమ వంశీయులను ఓడించి ఉత్కళను వశపరచుకొనెను. ఇతనికి 'మహరాజాధిరాజు' అనే బిరుదు కలదు. ఇతడు బ్రాహ్మణ మత పోషకుడు. ఇతను కనౌజి నుండి **10,000** మంది బ్రాహ్మణులని తన రాజ్యానికి ఆహ్వానించెను. ఇతని తరువాత ఉద్యోత కేసరి, రెండవ జనమేజయుడు, పురంజయుడు మొదలైనవారు పాలించిరి. సోమవంశంలో కర్ణదేవుడు లేక కర్ణకేసరి చివరి రాజు. క్రీ.శ. **1110**లో ఇతనిని గంగ వంశపు రాజైన చొడగంగాదేవు ఓడించి ఉత్కళను వశపరచుకొనెను.

> **మీకు తెలుసా ?**
>
> ❖ సోమవంశపు రాజుల కాలంలో బిరాజ మందిరం ఒక ధర్మపీఠంగా ఉండెను.
>
> ❖ ఇది జాజిపూర్ జిల్లాలో వైతరణీ నదీ తీరంలో గలదు. బిరాజమందిరం, నాబిగయ, దశాశ్వమేధ ఘాట్‌లతో పాటు, సప్తమాతృక పీఠం ప్రసిద్ధి చెందినదిగా వీరి కాలంలో ఉండెను.

## సాంస్కృతిక ఉన్నతి :

సోమవంశపు రాజుల మందిర నిర్మాణశైలి అత్యంత అందంగా ఉండేది. భువనేశ్వర్‌లోని లింగరాజు మందిరం, ముక్తేశ్వర మందిరం, రాజరాణి మందిరం, చండీఖెల్‌లోని మహా వినాయక మందిరం మొదలైనవి సోమవంశపు రాజుల గొప్ప కీర్తి చిహ్నాలు. మందిరాల శిల్పకళా సౌందర్యం ఈనాటికి పర్యాటకులను ముగ్ధులను చేస్తుంది. వీరి కాలంలో నిర్మాణమైన మందిరాలలో భువనేశ్వర్‌లోని లింగరాజు మందిరం ప్రసిద్ధి గాంచినది. రెండవ యయాతి సమయంలో ఈ మందిర నిర్మాణం జరిగింది. దేవాలయం ఎత్తు సుమారు 55 మీటర్లు. గుడి, జగమోహన, నటమందిరం, భోగమండపంల మొత్తంలో ఈ మందిరం ఏర్పడింది. ఈ విశాల మందిరం చుట్టుప్రక్కలందు అనేక చిన్న చిన్న మందిరాలు కలవు. లింగరాజ మందిరం కళింగ శిల్పకళా నైపుణ్యానికి సర్వ శ్రేష్టమైన నిదర్శనం.

మీ ప్రాంతంలో వివిధ దేవాలయాల పేర్లను రాసి, అవి ఎందుకు ప్రసిద్ధి చెందాయో రాయండి ?

**మీకు తెలుసా ?**

భువనేశ్వర్‌లోని రాజారాణి మందిరంలో ఎటువంటి దేవతా పూజలు జరగవు.



లింగరాజ మందిరం

## 1) ఒడిషాలో గంగ వంశపు పరిపాలన :

### చొడగంగదేవు, మొదటి నరసింహదేవు, పూరీ జగన్నాథ మందిరం మరియు కొణార్కు సూర్యమందిరం :

సోమవంశం పతనమైన తరువాత ఒడిషాలో గంగ వంశ పరిపాలన ప్రారంభమయ్యింది. సుమారు మూడు వందల సంవత్సరాల సుదీర్ఘకాలం గంగ వంశీయుల పాలనలో మధ్యయుగమందు ఒడిషా ఒక నూతన అధ్యయాన్ని సృష్టించుకొన్నది. ఒడిషా పొరుగున గల హిందూ రాజ్యాలు ముస్లిముల దండయాత్రకి గురి అవుతుండగా అందుకు వ్యతిరేకంగా ఒడిషా ఉండెను. గంగ రాజుల వీరత్వం వల్ల సుదీర్ఘకాలం ఒడిషా ఒక శక్తివంతమైన రాజ్యంగా ఉండెను. గంగ వంశపు రాజుల శిల్పకళాభిలాషకు నిదర్శనంగా పూరీలోని జగన్నాథ మందిరం, కొణార్క్‌లోని సూర్యమందిరం ఈనాటికి నిలుస్తున్నాయి.

### చొడగంగదేవు :

గంగ వంశీయులను మొదట ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లానందు గల ముఖలింగం ప్రాంతాన్ని పరిపాలించెవారు. వజ్రహస్తదేవు, అతని తరువాత రాజరాజ దేవుల ప్రయత్ని ఫలితంగా ఈ రాజవంశం శక్తి వంతమయ్యింది. వంశధార నదీ తీరమందు గల కళింగనగరం (ప్రస్తుతం అంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాలో గల ముఖలింగం) గంగ వంశీయులకి రాజధానిగా ఉండెను. రాజరాజదేవు చనిపోయిన తరువాత చొడగంగదేవు క్రీ.శ. **1077**లో సింహసనానికి వచ్చెను. అతడు అనేక రాజ్యాలను జయించి విశాల సామ్రాజ్యాన్ని స్థాపించెను. అతని **70** సంవత్సరాల సుధీర్ఘకాలం పరిపాలనలో ఒడిషా ఒక అభివృద్ధి చెందిన, శక్తివంతమైన రాజ్యంగా పరిణితి చెందింది.

### సామ్రాజ్య విస్తరణ :

చొడగంగదేవు దిగ్విజయ చక్రవర్తిగా కీర్తి పొందెను. అతడు సోమవంశపు చివరి రాజైన కర్ణదేవుని ఓడించి క్రి.శ. **1110**లో ఉత్కళను వశపరచుకొనెను. ఆ తరువాత బెంగాల్‌ని వశపరచుకొని ఆరమ్య, రాఢ ప్రాంతాలను తన ఆధీనంలోకి తెచ్చుకొనెను. దక్షిణ భారతదేశంలోని వేంగీ రాజ్యాన్ని కూడా తన సామ్రాజ్యంలో కలుపుకొనెను. దీని ఫలతంగా తన సామ్రాజ్యం ఉత్తరమందు గంగానది మొదలుకొని, దక్షిణమున గోదావరి నదీ వరకు విస్తరించెను. ఇతడు బరంగా, కటక్, చౌద్వార్, జాజపూర్, అమరావతి (కటక్ జిల్లాలో గలదు) లందు కోటలను నిర్మించినట్టు చరిత్రకారులు భావిస్తున్నారు. ఒక విశాల సామ్రాజ్యాన్ని స్థాపించి చొడగంగదేవు "మహారాజాధిరాజు", "త్రికలింగాధిపతి", "శ్రీగంగచూడామణి" మొదలైన బిరుదులు పొందెను. అతడు క్రీ.శ. **1147**లో చనిపోయెను.

> **మీకు తెలుసా ?**
>
> అనేక రాగి శాసనాలలో చొడగంగదేవుని విజయయాత్రలు వర్ణించబడి ఉన్నాయి. మొదట అతడు ఉత్కళ రాజైన కర్ణకేసరి లేక కర్ణదేవుని ఓడించిన విషయం రాగి శాసనాలతో ఉన్నది.

### రాజ్యపాలన :

చొడగంగదేవు గొప్ప పరిపాలకుడు. అతడు పంటలలో ఆరోవంతు (1/6) పన్నుగా వసూలు చేసెడివారు. దీనికి తోడు వాణిజ్య పన్నులను, ఉప్పుపన్నును, అడవి ఉత్పత్తులపైన పన్ను వసూలు చేసి రాజ ధనగారాన్ని నింపించేవాడు. అతడు పన్నుల రూపంలో వసూలు చేసిన ధనాన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలకి వినియోగించేడివాడు. ఇతడు భువనేశ్వర్ సమీపంలో కౌశల్య గంగ జలాశయాన్ని తవ్వించినట్టు ప్రజలు అనుకుంటుంటారు.

> చొడగంగదేవు వసూలు చేసిన పన్నులతో ఏఏ ప్రజాసంక్షేమ కార్యక్రమాలు చేసేవారో స్నేహితులతో ఆలోచించి రాయండి.

చొడగంగదేవు సాహిత్య పోషకునిగా కీర్తిగాంచెన అతని సమయంలో "సతానదా భాస్వతి" అనే పేరు గల పుస్తకాన్ని రాసెను. దానిలో స్వర్గస్థులైన వారికి పిండప్రదానం-చలనులకి తగిన సూచనలిచ్చెను. చొడగంగదేవు పరమత సహనం కలవాడు. అతడు శైవమతమును అవలంభించినప్పటికి తరువాత కాలంలో వైష్ణవ మతమును స్వీకరించెను. అతడు పూరీలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన జగన్నాథ మందిరాన్ని నిర్మించెను. అతని కాలంలో వైష్ణవమత విశిష్ట ప్రచారకుడైన రామానుజాచార్యుడు ఒడిషా వచ్చెను. చొడగంగదేవు జాజపురం నందు గంగేశ్వర శివ మందిరాన్ని, సింహచలంలో విష్ణుమందిరాన్ని నిర్మించెను. అతని రాణి అయిన కస్తూరీకామోదిని టెక్కలి నందు ఒక జగన్నాథ మందిరాన్ని నిర్మించెను.

> **మీకు తెలుసా ?**
>
> ❖ చొడగంగదేవు పూరీలో జగన్నాథ మందిరాన్ని నిర్మించిన విషయాన్ని గూర్చి "దాసగొబా" అనే శాసనంలో ఉన్నది.
>
> ❖ సతానాథ 'భాస్వతీ" స్వర్గీయ పిండాలస్థితి చలనం గూర్చి సూచనలు రాసెను. అటువంటి మరొక వ్యక్తి ఎవరైనా ఒడిషాలో గ్రహాలు-నక్షత్రాలను గూర్చి రాశారేమో స్నేహితులను అడిగి తెలుసుకొని రాయండి.

> చొడగంగదేవు గొప్ప దిగ్విజయ వీరుడు. ఉత్కళను వశపరచుకొన్న తరువాత ప్రజా సంతోషానికై అతడు ఏమేమి చేశాడొ తోటి వారితో ఆలోచించి రాయండి.

### మొదటి నరసింగదేవు :

మొదటి నరసింగదేవు గంగ వంశంలో ఒక గొప్ప చక్రవర్తి. అతడు క్రీ.శ. 1238లో సింహసనానికి వచ్చెను. అతని పరిపాలనా కాలంలో గంగ సామ్రాజ్యం అత్యున్నత స్థాయికి చేరుకున్నది. ఒడిషా చరిత్రలో ఇతడు లాంగుల్య నరసింగదేవుగా సుపరిచితుడు.

### రాజ్య విస్తరణ :

మొదటి నరసింగదేవు ఒక దిగ్విజయ చక్రవర్తిగా కీర్తి గాంచెను. అతడు బెంగాల్ పాలకుడైన తుఘిల్ తుఘన్ ఖాన్‌ని ఓడించి బెంగాల్‌లో వర్థమాన, హుగ్లీ, మేదినీపూర్ మొదలైన ప్రాంతాలను ఒడిషా సామ్రాజ్యంలో కలిపెను. అతడు తెలంగాణా రాజైన గణపతి దేవుని ఓడించెను. అతని పరిపాలనా కాలంలో గంగ సామ్రాజ్యం అభివృద్ధిలో ఉన్నత శిఖరాలను చేరుకొనెను.

> **మీకు తెలుసా ?**
>
> మొదటి నరసింగదేవుని లాంగుల్య నరసింగదేవు అని అందురు. అతడు నడిచే సమయంలో అతని రాజదుస్థులు నేలను తాకూతూ ఉండేవి. అవి ఒక తోక వలే కనిపించేవి. అందుకే అతనికా పేరు వచ్చింది (ఒరియాలో లంగుళో అనగా తోక)

మొదటి నరసింహదేవు విజయయాత్రల వెనుక ఎటువంటి కోరికలు ఉండేవో స్నేహితులతో ఆలోచించి రాయండి.

## రాజ్యపాలన :

మొదటి నరసింహదేవు గొప్ప పరిపాలనా సామర్థ్యం గల చక్రవర్తి. అతని కాలంలో సామ్రాజ్యం కళలు, శిల్పం అభివృద్ధి చెందాయి. సంస్కృత సాహిత్యంలో అతనికి అపార పాండిత్యం ఉండెను. విద్యాధరుడనే గొప్ప కవి ఇతని ఆస్థానంలో ఉండేవాడు. ఆ కవి "ఏకావళి" పేరుతో ప్రసిద్ధమైన అలంకార శాస్త్రంను రచించెను. ఇతని కాలంలో విశ్వనాథ కవిరాజనే గొప్ప కవి ఉండెను. అతడు "సాహిత్య దర్పణం" అనే గొప్ప గ్రంథాన్ని రచించెను. మొదటి నరసింహదేవు కోణార్క్‌లో సుప్రసిద్ధ సూర్య మందిరాన్ని నిర్మించెను. అతడు భువనేశ్వర్ నందు కూడా సదాశివపీఠంని నిర్మించెను. దీనికి తోడు బాలేశ్వర్ జిల్లాలో రెముణ వద్ద క్షీరచోరగోపీనాథ మందిరం కూడా అతని కీర్తి చిహ్నమే. క్రీ.శ. 1294లో మొదటి నరసింహదేవు మరణించెను.

మొదటి నరసింగదేవు రాజ్యంలో నీవు ఒక వ్యక్తి అయ్యుంటే ఏ పని చేయుటకు, ఎందుకు చేయుటకు సిద్ధం అయ్యేవాడివి. రాయండి.

## పూరీలో జగన్నాథ మందిరం :

పూరీలోని జగన్నాథ మందిరం చొడగంగదేవుని ఒక శాశ్వత కీర్తి. ఇది కళింగ శిల్పకళకు వాస్తవ ప్రతిరూపం. జగన్నాథ మందిరం యొక్క శిల్పకళ నైపుణ్యం ఉన్నతంగాను, మనోహరంగాను ఉండెను. దీని ఎత్తు సుమారు 60 మీటర్లు. ఈ మందిరం చుట్టూ పెద్ద ప్రహరీగోడ గలదు. ఇది మేఘనాథ ప్రహరీగా ప్రసిద్ధి గాంచియున్నది. ఈ మందిరంలోనికి ప్రవేశించుటకై నాలుగు దిక్కులందు నాలుగు ప్రవేశ ద్వారాలు గలవు. మందిరం తూర్పు దిక్కులోని ద్వారం ఎదురుగా 12 మీటర్లు ఎత్తు గల అరుణ స్తంభం గలదు. జగన్నాథ మందిరంలో బలభద్రుడు, సుభద్ర, జగన్నాథుని విగ్రహాలు కలవు.

**మీకు తెలుసా ?**

పూరీలోని జగన్నాథ మందిరంలోనికి ప్రవేశించుటకై గల నాలుగు ప్రవేశ ద్వారాలలో దక్షిణవైపు గల ద్వారంని "అశ్వద్వారం" ఉత్తర ద్వారంని "హస్తిద్వారం" తూర్పు ద్వారాన్ని "సింహద్వారం" పడమర ద్వారాన్ని "వ్యాఘ్రద్వారం" అని అందురు.



జగన్నాథ మందిరం

జగన్నాథ మందిరం ప్రహరీలోపు కాశీ విశ్వనాథ మందిరం, నృసింహ మందిరం, విమలా మందిరం, మహాలక్ష్మీ మందిరం, నవగ్రహ మందిరం మొదలైన చిన్న చిన్న మందిరాలు ఎన్నో కలవు. ముక్తి మండపం ఆనంద బజారు పూరీ జగన్నాథ మందిరం యొక్క రెండు ఆకర్షణీయ ప్రదేశాలు. పూరీని శ్రీక్షేత్రం, శంఖుక్షేత్రం అనే పేర్లు కూడా కలవు. జగన్నాథుని రథయాత్ర ప్రపంచ ప్రసిద్ధి గాంచియున్నది.

పూరీని శ్రీక్షేత్రం అన్నట్టే ఒడిషాలో ఏఏ స్థానాలను ఏఏ క్షేత్రాలుగా చెప్పుకుంటారో తెలుసుకొని రాయండి.

### కొణార్కులో సూర్యమందిరం :

కొణార్కులోని ప్రసిద్ధ సూర్యమందిరం ప్రథమ నరసింగదేవు యొక్క సాటిలేని కీర్తి చిహ్నం. చంద్రభాగ నదీముఖ ద్వారం సమీపంలో బంగాళాఖాతం తీరంలో ఈ మనోహరమైన మందిర నిర్మాణం జరిగింది. ప్రజానానుడిని బట్టి చూడగా ఈ మందిర నిర్మాణానికి **1200** మంది వడ్రంగులను నియమించినట్లు తెలుస్తున్నది. లాంగుల్య నరసింగదేవు మంత్రి అయిన శిభయి సామంతరాయ్, ఆ కాలంలో ప్రసిద్ధి గాంచిన శిల్పి బిశు మహరణ యొక్క **12** సంవత్సరాల కుమారుడు ఈ మందిరం శిఖరం అమర్చినట్లు తెలియుచున్నది.



కొణార్క్ మందిరం

కొణార్క్ మందిరాన్ని నిర్మించిన శిల్పులలో నీవు కూడా ఉండి ఉంటే మందిర సౌందర్యాన్ని పెంచుటకై ఏమి చేసేవాడివో తెలుసుకొని రాయండి.

కొణార్క్ మందిరం సూర్యుని రథం ఆకారంలో నిర్మించబడినది. దీనికి **24** చక్రాలు, ఏడు గుర్రాలు కలవు. మందిర నిర్మాణంలో ఇనుప కడ్డీలు, రాతిముక్కలు వినియోగించబడి ఉన్నాయి. కొణార్క్ ముఖ్య మందిరం ఈనాడు శిథిలావస్థలో ఉన్నది. సూర్యుని సింహాసనం ఇచ్చట మనం చూడగలం. మందిరంపై వివిధ దేవతలు, గంధర్వులు, అప్సరసులు, వర్తకులు, లతలు, చెట్లు, పూవులు, యుద్ధాల చిత్రాలు శిల్పాలు కలవు. నల్లరాయితో నిర్మించిన నవగ్రహ విగ్రహాలు, కొణార్క్ మందిరం ఎడమ భాగంలో గల నవగ్రహ మందిరంలో ప్రతిష్ఠించబడి యున్నాయి. కొణార్క్ మందిర పరిసరాలలో ఉన్న ఛాయాదేవి మందిరం, ఏనుగులు, సింహాలతో పాటు యుద్ధంలోను గుర్రాలు శిల్పాలు ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయి. కొణార్క్ మందిరం సౌందర్యం ఈనాటికి దేశవిదేశాల పర్యాటకులకు ఆశ్చర్యపరుస్తుంది.

**మీకు తెలుసా ?**

కొణార్క్ మందిరంపై గల వివిధ రకాల చిత్రాలతో పాటు ఒక జిరాఫీ చిత్రం కూడా గలదు.

● కొణార్క్ మందిరం నిర్మాణంలో ఉపయోగించిన పెద్ద పెద్ద రాళ్ళు ఎలా అంత ఎత్తునకు తీసుకొని పోబడినవి ? ఎలా జతచేసి మందిరాన్ని నిర్మించగలిగారు. తోటివారిని అడిగి తెలుసుకొని రాయండి ?
● కొణార్క్ మందిరంలో గల 24 చక్రాలు, 7 గుర్రాలు దేనికి ప్రతీకలు. తెలుసుకొని రాయండి ?

ప్రథమ నరసింగదేవు తరువాత ప్రథమ భానుదేవు, ద్వితీయ నరసింగదేవు తరువాత ద్వితీయ భానుదేవు రాజులు పాలించారు. చతుర్ధ భానుదేవు లేక మత భానుదేవు గంగవంశపు ఆఖరి రాజు. క్రీ.శ. 1435లో ఇతను మరణించెను. ఇతనితో గంగ వంశం లోపమై సూర్యవంశ పాలన ప్రారంభమయ్యింది.

### చ) నూతన వంశాలు - ఆధ్యాత్మిక సంస్థల ఆవిర్భావం :

### (కొత్త భాషలు-లిపిల ఉత్పత్తి కళారంగంలో కొత్త పోకడలు)

### నూతన మతాలు - ఆధ్యాత్మిక సంస్థల ఆవిర్భావం :

మధ్యయుగంలో భారతదేశమందు మతపరమైన అనేక మార్పులు సంభవించినవి. బౌద్ధమతం పతనమై పోవుటతోపాటు జైనమత ప్రభావం కూడా తగ్గిపోయింది. బ్రాహ్మణ మతంలో సంస్కరణలు వచ్చుటతో పాటు, భక్తివాధం, పుట్టుకొనివచ్చి ప్రసారం కాసాగింది. ఈ సమయంలో అనేక మంది మత సంస్కార వేత్తలు ఆవిర్భవించారు. వీరిలో అధికమంది దక్షిణభారతదేశంలో జన్మించినవారు అయినప్పటికి దేశమంతటా ప్రజాభిమానం పొందగలిగారు. ఉత్తర భారతదేశంలో కూడా అనేక మత సంస్కరణలు జరిగాయి.

దక్షిణ భారతదేశంలో భక్తివాదం ఎందుకు పుట్టిందో తోటి వారితో ఆలోచించి రాయండి.


శంకరాచార్యుడు

దక్షిణ భారతదేశంలో జన్మించిన మత సంస్కార వేత్తలలో శంకరాచార్యుడు శ్రేష్టమైనవాడు. అతడు క్రీ.శ. 788లో కేరళలోని కలాడీ నందు జన్మించెను. అతని మతవాదాన్ని "అద్వైత మతవాదం" అందురు. ప్రపంచ మంతటా మిధ్య, బ్రహ్మం (భగవంతుడు) ఒక్కటే సత్యం అని ప్రభోదించెను. జ్ఞానం వల్ల భగవంతుదుని చేరుకోగలమని అతడు భోదించెను. అతడు భారతదేశంలో అనేక మత పీఠాలను స్థాపించెను. ఒడిషాలో పూరీ నందు ఒక పీఠాన్ని స్థాపించెను. అతని వల్ల హిందూమతం తిరిగి ఉన్నతి చెందింది. అతడు 32వ ఏట మరణించెను.

పదకొండవ శతాబ్దంలో దక్షిణ భారతదేశంలో రామానుజుడు జన్మించెను. అతడు "భక్తివాదం"ని ప్రచారం చేసెను. తనకి తానుగా భగవంతునకు అర్పించుకొవలెనని ఇతడు భావించెను. ప్రేమ, భక్తి ద్వారా భగవంతున్ని చేరగలమని ఇతడు ప్రచారం చేసెను. జ్ఞానం కంటే భక్తి ద్వారానే భగవంతుడిని వేగంగా చేరుకొగలం అన్నది రామానుజుని వాదం

17

శంకరాచార్యుని వాదంనకు భిన్నంగా రామానుజుని వాదం ఉండెను. ఇతని అభిప్రాయాన్ని అనుసరించి మానవులంతా ఒకే జాతి. వీరిలో హెచ్చు తగ్గులు, ఉచ్ఛనీచాలు లేవు. అతని ఈ విధానం ఎంతో మందిని ప్రభావితం చేసింది. రామానుజుని ప్రధాన శిష్యుడు రామానందుడు. ఇతడు రామానుజుని వాదాన్ని ఉత్తర భారతదేశంలో ప్రసారం చేసెను. అతడు రాముని ఆదర్శం, నీతిమయం గూర్చి ప్రజలతో అవగాహన పెంచగలిగెను.

**మీకు తెలుసా ?**

శంకరాచార్యుడు భారతదేశంలో నాలుగు మఠంలను స్థాపించెను. అవి పూరీలో గోవర్థన పీఠం, బద్రినాథ్‌లో జ్యోతిర్మఠం, ద్వారకాలో శారదామఠం, కర్ణాటకలో శృంగేరీ మఠం.

శంకరాచార్యుని మతవాధం దక్షిణ భారతదేశంలో ఉండగా ప్రజలు రామానుజుని వాదానికి ఎందుకు ఆకర్షితులయ్యారో రాయండి ?

భక్తివాదం సన్యాసులు ప్రాంతీయ భాషలలో భజనలు, ప్రార్థనలు రచించి భగవంతుడిని ఆరాధించేడివారు సమాజంలో అన్ని తరగతుల ప్రజలు ఈ మతాన్ని స్వీకరించేవారు. దీనివల్ల ఉత్తర, దక్షిణ భారతదేశంలో భక్తివాదం అధిక ప్రచారం కాసాగింది. భక్తివాదం బ్రాహ్మణమత పునరుద్దరణకి ప్రతిబంధకమయ్యింది.

భక్తివాద సన్యాసులు ప్రాంతీయ భాషలలో భజనలు, ప్రార్థనలు రాసి ప్రచారం చేశారు. అదే విధంగా మీ ప్రాంతంలోని ప్రాంతీయ భాషలోని ప్రార్థనలో భజనలు సంపాదించి ఒక వివరణ రాయండి.

**మీకు తెలుసా ?**

భక్తివాదం దక్షిణ భారతదేశంలో జన్మించింది. దీన్ని రామానందుడు ఉత్తర భారతదేశానికి తెచ్చాడు. కబీరు అన్ని చోట్లా ప్రచారం చేశాడు.

ఈ సమయంలో ఉత్తర భారతదేశంలో శైవ, వైష్ణవ మతాలు కూడా ప్రజానురాగం పొందాయి. రామానుజునికి సమకాలికుడైన నింబర్కుడు దక్షిణ భారతదేశంలో జన్మించెను. కాని ఉత్తర భారతదేశంలో మధుర నందు నివాసం ఏర్పరచుకొనెను. అతడు వైష్ణవుడు. అతడు కృష్ణుని బాల్యక్రీడలు, రాధాయడ ప్రేమ, కంసునివధ మొదలైన ఘటనలని ప్రచారం చేస్తూ కృష్ణుని యడల ప్రజలను ఆకర్షింప గలిగాడు. కృష్ణునికి సంబంధించిన ఈ కథలు పద్య రూపంలో రాసి దేవాలయ గోడలపై చిత్రకరింపబడెను. దీని ద్వారా కృష్ణలీలలు ఉత్తర భారతదేశ మంతటా ప్రజానురాగం పొందాయి.

ఈ సమయంలో ఒడిషాలో బ్రాహ్మణమతం కూడా ప్రచారమయ్యింది. సొమవంశ పాలకులు శాక్త, శైవ, వైష్ణవ మతాలను పొషించేవారు. గంగ వంశీయుల కాలం జగన్నాథుని ఆరాధన ప్రజాబాహుళ్యం చెందింది. జగన్నాథుడు అన్ని మతాల సమన్వీయుడని ప్రజలు భావించేవారు.

**మీకు తెలుసా ?**

శివుని ఆరాధించే వారిని శైవులని, విష్ణువుని ఆరాధించే వారిని వైష్ణవులని, శక్తి (దేవి)ని ఆరాధించే వారిని శాక్యులు అని అందురు.

జగన్నాథుడు అన్ని మతాల సమన్వీయుడు ఎందుకొ మిగిలిన వారితో ఆలోచించి రాయండి.

## నూతన భాషలు - లిపిలు అవిర్భావం :

ఎనిమిదవ శతాబ్దం నుండి పన్నెండవ శతాబ్దం వరకు భారతదేశంలో సాంస్కృతిక వికాసం సంభవించింది. ఈ కాలంలో అనేక కొత్త భాషలు, లిపిలు ఆవిర్భవించాయి. వీటితో ప్రాంతీయ సాహిత్యం వికాసం చెందింది.

దక్షిణ భారతదేశంలో ముఖ్యంగా రెండు భాషలు వాడుకలో ఉండెను. మొదటిది సంస్కృతం, రెండవది భారతదేశంలో కొత్తగా పుట్టిన ప్రాంతీయ భాష. సాంస్కృతిక భాషను పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులు వాడుకొనేవారు. మత సంస్థలందు కూడా సంస్కృతిక భాష వాడుకలో ఉండెను. ప్రాంతీయ భాష వాడుక చోళ రాజ్యంలో అధికంగా ఉండెను. తమిళం ఇచ్చట ప్రాంతీయ భాషా రూపంలో వాడుకలో ఉండెను. ఈ తమిళం అధికంగా సంస్కృతించే ప్రభావితమై ఉండెను. తమిళ భాషతో పాటు, తమిళ లిపిని అభివృద్ధి చేసి తమిళంలో ఎన్నో గ్రంథాలు రాయడమయ్యింది. కంబన తమిళంలో రాసిన రామాయణం ఆ కాలంలో ప్రసిద్ధి చెందిన గ్రంథం. ఈ కాలంలో అనేక నాటకాలు, కవితలు రాయడమయ్యింది.

> మీకు ఎన్ని ప్రాంతీయ భాషలు తెలుసో రాయండి.

ఈ సమయంలో ఆంధ్రలో తెలుగు లిపి వ్యాప్తి చెందింది. తెలుగు భాషలో "రామాయణం" "మహాభారతం" రాయబడినది. నన్నయ రాసిన మహాభారతం తెలుగు సాహిత్యంలో ఆణిముత్యం తర్వాత కాలంలో తిక్కన మహాకవి నన్నయ విడిచిన భారతాన్ని ప్రజారంజకంగా పూర్తి చేసెను.

> మీ ప్రాంతంలో ప్రసిద్ధి గాంచిన గ్రంథాలు ఏఏ కారణాల వల్ల ప్రజారంజకమయ్యాయో తెలుసుకొని రాయండి.

ఈ కాలంలో మైసూర్‌లో కన్నడ భాష ఉత్పత్తి అయ్యింది. లింగాయత తెగకి చెందిన కొంతమంది సన్యాసులు సంస్కృత భాషకు బదులుగా కన్నడ భాషను వాడుక చేసి కన్నడ భాషలో సాహిత్య రచనలు చేయసాగారు. పంపడు, పొన్నలు, రాజాలు కన్నడ సాహిత్యంలో ప్రసిద్ధి చెందిన కవులు.

> మీ ప్రాంతంలో ప్రసిద్ధి గాంచిన కవులు, రచయితలు పేర్లు తెలుసుకొని రాయండి.

ఈ సమయంలో ఉత్తర భారతదేశంలో అనేక ప్రాంతీయ భాషలు, లిపిలు ఉత్పత్తి అయ్యాయి. సాధారణ ప్రజలు మాట్లాడుకొనే అపభ్రంశ మాటలు నుండి ఈ భాషలన్ని ఉత్పత్తి అయ్యాయి. పశ్చిమ భారతదేశంలో మరాఠి, గుజరాతీ, ప్రజల వ్యవహారిక భాషలుగా ఉండేవి. ఒడిషాలో ఒడియా భాష ఈ కాలంలోనే పుట్టింది. "చర్యగీతికి" ఈ సమయంలోనే రాయబడినది.

> భారతదేశంలో వివిధ ప్రాంతాలలో ఉండే ప్రజలు ఏఏ భాషలు మాట్లాడుతున్నారో తెలుసుకొని రాయండి.

## కళారంగంలో కొత్త పోకడలు :

కళలు, శిల్పకళా రంగంలో కొత్త శైలి విధానాల ఈ యుగపు విశేషాలు. దక్షిణ భారతదేశంలో మొదట రాళ్ళను కోసి వాటి మధ్య దేవాలయాలను నిర్మించేవారు. ఈ యుగంలో రాతిపై రాతిని అమర్చి స్వతం విధానంలో మందిర నిర్మాణం ప్రారంభమయ్యింది. దీనిలో రెండు గదులు ఉండేవి. ఒక ప్రదాన ఉపాసనా గది రెండవది ప్రవేశ గది. క్రమంగా దేవాలయంలో అనేక గదుల నిర్మాణం జరిగింది. దేవాలయం చుట్టూ ప్రహరీ నిర్మాణం కూడా ప్రారంభమయ్యింది. దేవాలయంలోకి వెళ్ళుటకై ప్రవేశ ద్వార నిర్మాణం జరిగింది. దీన్ని గోపురం అందురు. దేవాలయ ప్రాంగణంలో అనేక చిన్న చిన్న మందిర నిర్మాణాలు కూడా జరిగాయి. వాటిలో అనేక దేవతా విగ్రహాలు, సాధువుల విగ్రహాలు ప్రతిష్టించబడ్డాయి.



తంజాపూరులో బృహదేశ్వరాలయం

> దేవాలయానికి ప్రహరీ గోడ లేనిచో నష్టలేమిటో ఆలోచించి రాయండి.



చోళుల కాలంనాటి కంచు విగ్రహం

చోళులు నిర్మించిన మందిరాలు చాలా పెద్దదిగా, అందంగా ఆకర్షణీయంగా ఉండేవి. తంజాపూరులోని బృహదేశ్వర ఆలయం, గంగై కొండ చోళపురంలోని దేవాలయాల వీరి శాశ్వత కీర్తికి చిహ్నాలు. ఈ దేవాలయంలో రాతితోనూ లేక కంచుతోనూ చేసిన విగ్రహాలు ఉండేవి. ఈ కాలంలో చోళులు తయారు చేయించిన కంచు విగ్రహాలు ప్రపంచ ప్రసిద్ధి గాంచినవి.

> కంచుకు బదులు ఇతర లోహాలతో విగ్రహాలు చేసి దేవాలయంలో ప్రతిష్ట చేస్తే వచ్చే లాభాలు, నష్టాల గూర్చి ఇతరులతో ఆలోచించి రాయండి.

అధే విధంగా ఈ కాలంలో మధ్య భారతదేశమందు చండొాళ రాజులు నిర్మించిన కజురహొ దేవాలయం శిల్పకళకు ప్రసిద్ధి గాంచినది.

రాజస్థాన్‌లో మౌంట్‌అబూపై నిర్మించిన దిల్‌వార జైనమందిరం పాలరాతి అందాలకు ప్రతిరూపంగా ఉన్నది. ఒడిషాలో ఈ కాలంలో భువనేశ్వర్ నందు ముక్తేశ్వర మందిరం, అనంత-వాసుదేవ మందిరం, పూరీలో జగన్నాథ మందిరం, కొణార్క్‌లోని సూర్యమందిరం నిర్మించబడినది. ఇవి కళింగ శిల్పకళకు ప్రతి రూపాలుగా ఉన్నాయి.



భువనేశ్వర్‌లోని ముక్తేశ్వర మందిరం

ఒడిషాలో మరికొన్ని ప్రసిద్ధి చెందిన దేవాలయాల పేర్లు, ఇతరులతో ఆలోచించి రాయండి.

**మనం ఏం నేర్చుకున్నాం :**

- చరిత్ర రచనకు అనేక మూలాధార అంశాలు అవసరం.
- మధ్యయుగ చరిత్ర రాయుటకు శహనామా, బాబరునామా, ఆముక్తమాల్యదా, మరికొన్ని గ్రంథాలు, శాసనాలు అవసరం.
- సుల్తాన్ మహమ్మద్ 17 సార్లు భారతదేశంపై దండెత్తి వచ్చెను. అతడు సోమనాథ దేవాలయాన్ని దొచుకొనెను.
- మహమ్మద్ ఘోరీ రెండవ తిరోరీ యుద్ధంలో పృథ్వీరాజుని ఓడించెను.
- కనౌజీ ప్రతిహరులకు రాజధానిగా ఉండెను.
- చోళులకు బలమైన నావికాదళం ఉండెను. వీరు ఉన్నతమైన పరిపాలనా విధానం కలిగియుండిరి. పాండ్యులకు మధుర రాజధానిగా ఉండెను. వీరి కాలంలో మార్కొపొలొ భారతదేశానికి వచ్చెను. హొయశాలలు రాజధాని ద్వారసముద్రం. రెండవ వీరబల్లాలుడు ఈ వంశంలో గొప్పవాడు.
- యాదవులకి దేవగిరి రాజధానిగా ఉండెను.
- ఒడిషాలో సోమవంశానికి చెందిన జనమేజనుడు, మొదటి యయాతి కేసరీ, రెండవ యయాతీ కేసరీ, కర్ణ మొదలైనవారు పరిపాలించిరి.
- ఒడిషాలో గంగవంశపు రాజైన చొడగంగదేవు పూరీలో జగన్నాథ మందిరాన్ని నిర్మించెను. మొదటి నరసింగదేవు కొణార్క్‌లో సూర్యమందిరం నిర్మించెను.
- రామనందుడు, రామానుజుడు, నింబర్కుడు మొదలైన ఆధ్యాత్మిక భోధకులు వారివారి మత ప్రచారాలు చేశారు.
- ప్రాంతీయ భాషలుగా తమిళం, తెలుగు, ఒడియా మొదలైన భాషలు అభివృద్ధి చెందాయి.
- మధ్యయుగంలో దక్షిణ భారతదేశంలో, మధ్య భారతదేశంలో ఒడిషాలో నూతన శైలిలో దేవాలయాలు నిర్మాణం జరిగింది.

## ప్రశ్నలు - 1

**1. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

క) అధిక భాగం మధ్యభాగానికి యుగానికి చెందిన కవులు, రచయితలు, చరిత్రకారులు మూలరచనలు ఎందుకు లభించుట లేదు ?

ఖ) మహమ్మద్ ఆస్థానం గూర్చి మీకేం తెలుసో రాయండి ?

గ) మహమ్మద్ ఘోరీ భారత దండయాత్రను గూర్చి రాయండి ?

ఘ) చోళుల పరిపాలన గూర్చి క్లుప్తంగా రాయండి ?

ఙ) యాదవ వంశపు రాజుల కీర్తి ప్రతిష్ఠలనూ గూర్చి రాయండి ?

చ) మొదటి జనమేజయుని కీర్తిని గూర్చి రాయండి ?

ఛ) సోమవంశపు రాజుల సాంస్కృతి ఉన్నతిని గూర్చి వివరించండి ?

జ) చొడగంగదేవు దండయాత్రలను గూర్చి వివరించండి ?

ఝ) మొదటి నరసింగదేవు పరిపాలన గూర్చి రాయండి ?

ఞ) పూరీలోని జగన్నాథ మందిర నిర్మాణం శైలిని గూర్చి రాయండి ?

ట) రామానుజుడు ప్రచారం చేసిన మతం ఏది ?

ఠ) దక్షిణ భారతదేశంలో పుట్టిన భాషలు, సాహిత్యం గూర్చి రాయండి ?

డ) మధ్యయుగంలో ఒడిషా నందలి మందిరాల శిల్పకళను గూర్చి రాయండి ?

**2. తప్పులుంటే సరిదిద్ది రాయండి.**

క) సుల్తాన్ మహమ్మద్‌నకు సంబందించిన విషయం అమీర్ ఖుస్రూ రాసిన ఖజాయిన-ఉల్-ఫుతు నందు వర్ణించబడియున్నది.

ఖ) ఒడిషాలోని సోమవంశపు రాజుల పాలన గూర్చి "సాహిత్య దర్పణం" నుండి తెలుసుకొనుచున్నాము.

గ) ప్రతిహారులు శివుని, దుర్గదేవిని పూజించేవారు.

ఘ) రెండవ వీరబల్లాలుడు పాండ్య వంశంలో గొప్పరాజు.

ఙ) సోమవంశీయుల సూర్యవంశ పాలకులై యుండిరి.

చ) ముక్తేశ్వర మందిరం గంగ వంశపు రాజుల కీర్తికి చిహ్నం.

ఛ) సతానంద రాసిన 'భాస్వతి' సూర్యవంశపు రాజైన కపిలేంద్రదేవు కాలంలో రాయబడినది.

జ) క్షీరచొర గోపినాథ మందిరంను లాంగుల్య నరసింగదేవు నిర్మించెను.

ఝ) నింబార్కుడు అద్వైత మతమును ప్రచారం చేసెను.

ఞ) నన్నయ కన్నడ భాషలో రామాయణం రాసెను.

ట) లింగాయత వర్గానికి చెందిన సాదువులు సంస్కృత భాషను వాడేవారు.

ఠ) బీహార్ నందు గల అబూ పర్వతంపై గల దిల్వార్ జైనమందిరం పాలరాతి కళకు నిదర్శనం.

**3. బ్రాకెట్లలో పదాలలో సరైన దాన్ని ఎంచి ఖాళీలను పూర్తి చేయండి.**

క) తుగ్లక్‌నామాను __________ రచించెను.

(ఫిర్దౌషి, అబుల్‌ఫిజల్, అమీర్‌ఖుస్రో, ఇనాయత్‌ఖాన్)

ఖ) సుల్తాన్ మహమ్మద్ __________ సార్లు భారతదేశంపై దండెత్తి వచ్చెను.

(14, 15, 16, 17)

గ) పృద్వీరాజ్ మహమ్మద్ ఘోరీని __________ యుద్ధంలో ఓడించెను.

(మొదటి ఘోరీ, రెండవ ఘోరీ, చందేరీ, హర్దీఘాట్)

ఘ) మహెంద్ర చోళుడు __________ వంశానికి చెందినవాడు

(పాల్, ప్రతిహార, పాండ్య, చొళ)

ఙ) చోళుల రాజధాని __________

(తంజావూరు, కనోజీ, మధుర, ద్వార సముద్రం)

చ) భువనేశ్వర్‌లోని లింగరాజు మందిరం __________ కాలంలో నిర్మించబడినది.

(మొదటి జనమేజయుడు, మొదటి యయాతి, రెండవ యయాతి, కర్ణదేవుడు)

ఛ) భాస్వతి అనే గ్రంథాన్ని __________ రచించెను.

(విద్యాధరుడు, సతానంద, శరళదాస్, జగన్నాథదాస్)

జ) కంబన __________ భాషలో రామాయణం రచించెను.

(తెలుగు, తమిళం, కన్నడ, ఒడియా)

ఝ) గోపురం __________ భారతీయ దేవాలయంలో కనిపిస్తుంది.

(ఉత్తర, దక్షిణ, తూర్పు, పడమర)

ఞ) __________ కళింగ శిల్పకళకు నిదర్శనం.

(సోమనాథ మందిరం, రాజరాజేశ్వరీ మందిరం, దిల్వార మందిరం, ముక్తేశ్వర మందిరం)

ట) __________ అద్వైత మతాన్ని ప్రచారం చేసెను.

(రామానుజుడు, శంకరాచార్యుడు, రామానందుడు, నింబర్క)

**4. జతపరచండి.**

| 'క' స్తంభం | 'ఖ' స్తంభం |
|---|---|
| క్రీ.శ. 1192 | మొదటి నరసింగదేవు సింహాసనానికి వచ్చుట |
| క్రీ.శ. 1025 | చొడగంగదేవు ఉత్కళ అధికారం |
| క్రీ.శ. 1110 | మొదటి మిహిర భోజుడు సింహాసనానికి వచ్చుట |
| క్రీ.శ. 1238 | సోమనాథ మందిరం దోపిడి |
| క్రీ.శ. 840 | రెండవ తిరోరీ యుద్ధం |

**5. క్లుప్తంగా రాయండి.**

మొదటి తిరోరి యుద్ధం, మొదటి రాజరాజ విజియాలు, సభ చేయు పనులు, కోయల్ రేవు పట్టణంం మొదటి యయాతి రాజ్య విజియాలు, చొడగంగదేవు కోట నిర్మాణం, పూరీలోని జగన్నాథ మందిరం, రామానుజుడు, శంకరాచార్యుడు, కబీర్, నానక్, చైతన్యుడు, గోపురం, తెలుగు భాషలో సాహిత్యం.

6. మొదటి తిరోరి యుద్ధం - రెండవ తిరోరీ యుద్ధంలను సరిపోల్చి రాయండి ?
7. చోళ, పాండ్య, హొయశాల, యాదవ, ప్రతిహార వంశపు రాజుల జాబితాని తయారు చేయండి ?
8. మహమ్మద్ ఘోరీ, మహమ్మద్ ఘజినీ భారతదేశ దండయాత్రలో దేనికి అధిక ప్రాదాన్యత కలదు ? ఎందుచేత ?
9. మేపుని గీసి, అందులో చోళ, పాండ్య, హొయశాలుల రాజ్యాలను గుర్తించండి ?
10. శంకరాచార్యుడు, రామానుజాచారుడు, భోధనలను గూర్చి ఆలోచించండి ? ఏది ఎందుక ప్రాదాన్యత గాంచిందో రాయండి ?
11. మీరు చదివిన పాఠం నుండి ప్రాంతీయ భాషా సాహిత్యాలలో వచ్చిన రచనల జాబితాని తయారుచేయండి ?

## మీరు చేయవలసిన పని :

ముక్తేశ్వర, అనంత వాసుదేవ, మహవినాయక ఇటువంటి మూడు మందిరాల బొమ్మలను సంపాదించి అవి ఎక్కడున్నాయో రాయండి ? వాటిని ఒక నోట్ పుస్తకంలో అంటించి ఉంచండి.

## రెండవ అధ్యాయం

# ఢిల్లీలో సుల్తాన్ల పరిపాలన

ఢిల్లీలో తుర్కీ సుల్తాన్లు 300 సంవత్సరాలు పరిపాలన చేశారు. ఈ సుల్తాన్లు ఢిల్లీని తన రాజధానిగా చేసుకొని పదమూడవ శతాబ్దం ప్రారంభంలో భారత ఉపఖండంలో అనేక ప్రాంతాలను వశపరచుకొన్నారు. 5 రాజవంశాలు క్రీ.శ. 1206 నుండి 1526 వరకు ఢిల్లీని పరిపాలించారు. వీరి పాలనా కాలంలో భారతదేశ చరిత్ర, సంస్కృతి రంగాలలో నూతన అధ్యాయలు ఏర్పడ్డాయి.

**మీకు తెలుసా ?**
ఒక కుటుంబంలో ఒకరి తరువాత ఒకరు పరిపాలన చేసినచో ఆ కుటుంబాన్ని రాజవంశం అందురు.

## ఢిల్లీలో సుల్తాన్ల పరిపాలన

**టేబుల్ - 1**

**తుర్కీల పరిపాలన (1206 - 1290)**
కుతుబుద్దీన్ అయిబక్ : 1206-1210
సమసుద్దీన్ ఇల్‌తుత్‌మిస్ : 1210 -1236
రెడెయా : 1236-1240
గియాజుద్దీన్ బాల్బన్ : 1266-1286


ఇల్‌తుత్‌మిస్ సమాధి


అల్లయి దర్వాజ్

**ఖీల్జీవంశం : 1290 - 1320**
జలలుద్దీన్ ఖీల్జీ : 1290 - 1296
అల్లాఉద్దీన్ ఖీల్జీ : 1296 - 1316
**తుగ్లక్ వంశం : 1320 - 1414**
గియాజుద్దీన్ తుగ్లక్ : 1320 - 1324
మహమ్మద్ బీన్ తుగ్లక్ : 1324 - 1351
ఫిరొజ్‌షా తుగ్లక్ : 1351 - 1388

**సయ్యద్ వంశం : 1414 - 1451**
ఖజీర్ ఖాన్ : 1414 - 1421
**లోడీ వంశం : 1451 - 1526**
బహలుల్ లోడి : 1451 - 1489
సికిందర్ లోడి : 1489 - 1512
ఇబ్రహీం లోడి : 1512 - 1526


ఫిరొజ్‌షా తుగ్లక్ సమాధి

టేబుల్-1 చూసి 1206 నుండి 1526 వరకు పరిపాలించిన రాజవంశాలు, చక్రవర్తులు వారి పరిపాలనా కాలంను ఒక జాబితగా తయారు చేయండి.

## భారతదేశంలో తుర్కుల పరిపాలన : (1206 - 1290)


ఢిల్లీలో తుర్కుల పరిపాలనకు బానిస వంశంలో పునాది పడింది. ఈ వంశానికి చెందిన కొంతమంది సుల్తాన్లు బానిస పుత్రులై ఉండిరి. వీరు బానిసలుగా ఉండుటవల్ల వారు స్థాపించిన వంశానికి బానిస వంశం అని పేరు వచ్చింది. క్రీ.శ. 1206 నుండి క్రీ.శ. 1287 వరకు కుతుబుద్దీన్ అయిబక్, ఇల్‌తుత్‌మిస్, రెజియా, బాల్బన్‌లు ఢిల్లీ సింహాసనం ఎక్కి పరిపాలన చేశారు.

**మీకు తెలుసా ?**

అరబ్బులు, తురష్కులు ఉన్నతమైన తెలివితేటలు గలవారని గుమస్తాలు, సైనికులు, పరిపాలనా పదవులందు నియమించేవారు. ఈ బానిసలు మంచి పనులు చేసి తమ యజమానిని సంతృప్తి కలిగించినచో బానిసత్వం నుండి విమోచన లభించేది.

## కుతుబుద్దీన్ అయిబక్ (1206 - 1210) :

కుతుబుద్దీన్ అయిబక్ బానిస వంశంలో మొదటి చక్రవర్తి ఇతని ద్వారా బానిస వంశం పునాది పడింది. అతడు చక్రవర్తి అయ్యే ముందు మహమ్మద్ ఘోరీ యొక్క బానిసగా ఉండేవారు. అతనికి అసాధారణమైన ప్రతిభ ఉండేది. అందుచేత మహమ్మద్ ఘోరీ అతని సైన్యాధ్యక్షునిగా నియమించి ఉత్తర భారతదేశాన్ని జయించ వలసిన భాద్యతలను అప్పగించెను. కుతుబుద్దీన్ అయిబక్ చక్రవర్తి అగుటకు ముందు ఢిల్లీ, కోలి (అలిఘడ్) కనౌజ్, బీహార్ మొదలైన రాజ్యాలను జయించెను. మహమ్మద్ ఘోరీ మరణం తరువాత అతనికి పుత్రులు లేనందువల్ల క్రీ.శ. 1206లో కుతుబుద్దీన్ సింహాసనానికి వచ్చెను. ఇతడు అనేక మంది మేధావులను పోషించెను. వారిలో హసన్‌నిజామి చెప్పుకొదగ్గవాడు. అతడు ఢిల్లీ, అజ్మీర్ లందు మసీదులు నిర్మించెను. ఢిల్లీలోని కుతుబుమీనార్‌ని నిర్మిణం అతడే ప్రారంభించెను. పోలో అడుతున్న సమయంలో గుర్రంపై నుండి పడిపోయి కుతుబుద్దీన్ క్రీ.శ. 1210లో మరణించెను.



కుతుబుద్దీన్ అయిబక్

**మీకు తెలుసా ?**

కుతుబుద్దీన్ అయిబక్ కేవలం 4 సంవత్సరాలే పరిపాలించెను. అతడు ఢీల్లీలో క్వాత్-ఉల్-ఇస్లామ్, అజ్మీర్ నందు ధయి-దిన్‌కా ఝుపరా మసీదులు నిర్మించెను. కుతుభ్ మీనార్ ఢీల్లీలో మొహరాలి వద్ద కలదు.

ఢీల్లీలో సుల్తాన్లు నిర్మించిన ఏఏ మసీదులు ఇప్పుడు ఉన్నాయో ఇతరులతో ఆలోచించి రాయండి.

## ఇల్‌టుట్ మిస్ (1210 - 1236) :



ఇల్‌తుత్‌మిస్

కుతుబుద్దీన్ అయిబక్ తరువాత అతని అల్లుడు "ఇల్‌తుత్‌మిస్" ఢిల్లీ సింహాసనానికి వచ్చెను. రాజయ్యే ముందు ఇతను కూడా బానిసగా ఉండెను. ఇల్‌తుత్‌మిస్ రాజైనపుడు అనేక సమస్యలు ఎదురయ్యాయి. ఈ సమస్యలు కుతుబుద్దీన్ కుమారుడైన అరమషా, ములతానా, బీహార్ పాలకుడు, రాజపుత్రులు ద్వారా ఏర్పడ్డాయి. ఈ సమస్యలను అతడు ధైర్యంగా ఎదుర్కొని పరిష్కరించు కొగలిగెను. వీరిలో కొంతమంది యుద్ధం చేసి ఓడించెను. మరికొంత మందిలో స్నేహం చేసుకొనెను. ఫలితంగా అతని సామ్రాజ్యం తూర్పున బెంగాల్ నుండి పడమరన సిందూప్రదేశ్ వరకు వ్యాపించింది.

ఇతని పరిపాలనా కాలంలో గొప్ప బలశాలి అయిన మధ్య ఆసియాలోని మంగోలియా పాలకుడైన చెంగీజ్‌ఖాన్ భారతదేశంపై దండెత్తి వచ్చెను. అతడు సింధూనదీ తీరంలో అనేక ప్రాంతాలను ఆక్రమించుకొనెను. కాని ఇల్‌తుత్‌మిస్ తెలివితేటలు వల్ల చెంగీజ్‌ఖాన్ భారతదేశంలో మిగిలిన ప్రాంతాలను ఆక్రమించుకొనెను. కాని ఇల్‌టుట్ మిస్ రాజ్యాన్ని వశపరచుటకు ముందుకు రాలేదు. ఈ విధంగా అతడు అనేక సమస్యలను పరిష్కరించుకుంటూ ఢిల్లీని శక్తివంత రాజ్యంగా తీర్చిదిద్దగలిగాడు. అతడు ఇన్ని కారణాలు భారతదేశంలో సుల్తాన్ల పరిపాలన స్థాపించగలిగాడని చెప్పవచ్చును.

ఇల్‌తుత్‌మిస్ విచక్షణ గల వ్యక్తి. భాద్యత గల పరిపాలకుడు. అతడు రూపాయి పేరుతో నాణేములను ప్రవేశ పెట్టెను. న్యాయ విభాగంలో అతడు అనేక సంస్కరణలు చేసెను. ఇతని పరిపాలనా కాలంలో కళలు, శిల్పాలు, విద్యారంగాలు అధిక అభివృద్ధి చెందాయి. కుతుబుద్దీన్ ప్రారంభించిన కుతుబ్‌మీనార్ నిర్మాణంను ఇతడు పూర్తి చేసెను. ఇల్‌తుత్‌మిస్ క్రీ.శ. 1236లో చనిపోయెను.

**మీకు తెలుసా ?**

- ఇల్‌తుత్‌మిస్ పూర్తి పేరు సమాసుద్దీన్ ఇల్‌తుత్‌మిస్
- చిన్నతనంలో ఇతన్ని తన అన్నదమ్ములు జమాలుద్దీన్ అనే వర్తకునికి అమ్మివేసిరి. తరువాత కాలంలో ఇల్‌టుట్ మిస్ కుతుబుద్దీన్ అయిబక్ వద్ద బానిసగా ఉండెను.
- ఇల్‌టుట్ మిస్ కాలంలో ఢిల్లీ రెండవ బాగ్దాద్‌గా పేరు పొందింది.
- ఇల్‌టుట్ మిస్ తన రాజ్యాన్ని కొన్ని ఇక్తాలుగా విభజించెను.
- ఇతడు 40 మంది సామార్థ్యం గల బానిసలకు పరిపాలనా శిక్షణ ఇచ్చి వారికి వివిధ విభాగాలని అధిపతులుగా నియమించెను.

ఇల్‌టుట్ మిస్ రూపాయి పేరుతో నాణేలు ప్రవేశపెట్టుట వల్ల ప్రజలకు ఎటువంటి సదుపాయాలు కలిగాయో ఆలోచించి రాయండి.

## రెజియా (1236 - 1240 క్రీ.శ.) :

ఇల్‌తుత్‌మిస్ చనిపోయిన తరువాత అతని కుమార్తె రెజియా ఢిల్లీ సింహాసనం అధిష్టించెను. ఆమె పరిపాలనా కాలంలో తురకుల సామంతుల సహాయాన్ని పొందగలిగినప్పటికీ కొన్ని ప్రాంతాలు పాలకులు ఆమెను వ్యతిరేకించెను. ఆమె వంటి మరికొంతమంది బలహీన పాలకులు సక్రమంగా పరిపాలన చేయలేకపోయారు. దీని ఫలితంగా ఇల్‌తుత్‌మిస్ కుమారుడు నాసిరుద్దీన్ మహమ్మద్ చనిపోయిన తరువాత గియాజుద్దీన్ ఢిల్లీ సుల్తాన్ అయ్యెను.

**మీకు తెలుసా ?**

ఢిల్లీ సింహాసనాన్ని అధిరోహించిన మొదటి, చివరి ముస్లిం స్త్రీ రెజియా

> సుల్తాన్ రెజియా వలే మన దేశంలోను, విదేశాలలోను పరిపాలన చేసిన స్త్రీల పేర్లను చెప్పండి.

## గియజుద్దీన్ బాల్బన్ (1266 - 1287) :

గియజుద్దీన్ బాల్బన్ సుల్తాన్ అయ్యే ముందు ఇల్‌తుత్‌మిస్ యొక్క 40 మంది బానిసలలో ఒకనిగా ఉండెను. సింహాసనానికి వచ్చిన తరువాత ఇల్‌తుత్‌మిస్ సుల్తాన్ పదవీ మర్యాదను, సామర్థ్యాన్ని, ప్రభావాన్ని పెంచవలసి వచ్చెను. ఇతడు కొన్ని ముఖ్య ప్రదేశాలలో కోటలు నిర్మించెను. ఒక బలమైన గూఢాచారి వ్యవస్థను ఏర్పాటు చేసెను. కఠినమైన నిర్ణయాలు తీసుకొని ఢిల్లీ, దోయాబర్ చుట్టుప్రక్క ప్రాంతాలలో చట్టబద్దమైన క్రమశిక్షణలు అమలు చేసెను. బాల్బన్‌కు బలమైన సైనికశక్తి ఉండుటవల్ల మంగోలులు దండయాత్ర నుండి ఉత్తర భారతదేశాన్ని కాపాడుకొనెను.



గియాజుద్దీన్ బాల్బన్

> బాల్బన్ శక్తివంతమైన గూఢాచారి వ్యవస్థను ఎందుకు ప్రవేశపెట్టెనో స్నేహితులతో ఆలోచించి రాయండి.

బాల్బన్ తన సామ్రాజ్యాలలో పరిపాలనా సౌలభ్యం కొరకు ప్రజలను మంచి పరిపాలన అందజేయుటకై పరిపాలన సామాజిక రంగాలలో ఎన్నో మార్పులు చేసెను. కళలు, సాహిత్య ఉన్నతికై అధిక శ్రద్ధ చూపెను. అతడు అనేక మంది కవులు, పండితులు, మేధావులను తన ఆస్థానంలో ఉంచుకొనెను. వీరిలో మహాకవి అమీర్ ఖుస్రో గొప్పవాడు. బాల్బన్ అనేక మసీదులు నిర్మించాడు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించుట వల్ల బానిస వంశంలో గొప్ప చక్రవర్తిగా బాల్బన్ కీర్తి గాంచెను. ఇతడు 1287లో చనిపోయెను.

**మీకు తెలుసా ?**

- బాల్బన్ రాజుల శక్తిని తిరిగి ప్రతిష్ఠించుటకై స్వర్గీయ రాజపాలన (Divine right of kingdom)ను అనుసరించెను.
- సుల్తాన్ భగవంతుని ప్రతిరూపంగా చెప్పబడెను.
- సుల్తాన్‌ను దర్శించుకొనే సమయంలో సాష్టాంగ దండ ప్రణామం లేద పాదచుంబనం చేయవలెను.
- రక్తం-ఇనుము నీతి (కఠిన నియమం)ని ప్రారంభించి అతడు సామ్రాజ్యాన్ని శక్తివంతంగా మార్చెను.

అతను చనిపోయిన తరువాత బానిసవంశం పతనం ప్రారంభమయ్యెను. బానిసవంశంలో తరువాత వచ్చిన పాలకులు బలహీనులు అగుట వల్ల ఢిల్లీలో తరువాత ఖిల్జీ వంశం పరిపాలన ప్రారంభమయ్యింది.



జలాలుద్దీన్ ఖిల్జీ

బాల్బన్ శక్తివంతునిగా పెరుగుటకై ఏఏ చర్యలు తీసుకున్నాడో తెలుసుకొని రాయండి.

## ఖిల్జీ వంశం (క్రీ.శ. 1290 - 1320) :

క్రీ.శ. 1290లో జలాలుద్దీన్ ఖిల్జీ ఢిల్లీ సింహాసనం అధిరోహించెను. అతని మరణం తరువాత అతని అల్లుడు అల్లాఉద్దీన్ ఖిల్జీ ఢిల్లీ చక్రవర్తి అయ్యెను.

## అల్లాఉద్దీన్ ఖిల్జీ (క్రీ.శ. 1296 - 1316) :

అల్లాఉద్దీన్ ఖిల్జీ క్రీ.శ. 1296లో ఢిల్లీ చక్రవర్తి అయ్యెను. అతడు క్రీ.శ. 1316 వరకు సుమారు 20 సంవత్సరాలు పరిపాలన చేసెను. సుల్తాన్ల చరిత్రలో అల్లాఉద్దీన్ ఖిల్జీకి ప్రత్యేక స్థానం కలదు. అతడు రెండవ అలెగ్జాండర్ ప్రపంచాన్ని జయించాలని కొరికతో ఉండెను. కాని అనుభవ నీయుడైన సలహాదారుడు అలాఉద్దీన్ మాలిక్ సలహా మేరకు మొదట యావత్తు భారతదేశాన్ని జయించాలని నిర్ణయించుకొన్నాడు.



అల్లాఉద్దీన్ ఖిల్జీ

నీవుగాని అల్లాఉద్దీన్ ఖిల్జీ అయ్యుంటే ప్రపంచాన్ని జయించేందుక ఏం చేసేవాడివో ఆలోచించి రాయండి.

దీనికి తోడు మూడు పనులు చేయాలని ధృఢ నిశ్చయంతో ఉండెను. అవి తుర్క సామంతుల అధికారాలను తగ్గించుట, దక్షిణ భారతదేశ, రాజస్థాన్‌లని జయించుట, మంగోళియన్లు శక్తి నశింపజేయుట.


తన కొరికను నేరవేర్చుటకై అలాఉద్దీన్ ఖిల్జీకి గొప్ప సైన్యం అవసరమయ్యెను. సైన్యానికి అయ్యే ఖర్చును భరించుటకై అతడు గంగా-యమున నదుల మధ్య భాగంలో "దొయబ్" ప్రాంతంలో నివసిస్తున్న ధనవంతులపై అధిక పన్నులు విధించెను. దీనికి తోడు భూమి కొలతలు చేసి దాన్ని అనుసరించి పన్ను వసూలు చేసెను. ఈ విధంగా అతడు వివిధ రూపాలలో పన్ను వసూలు చేసి ధనాగారాలను నింపించెను. వస్తువుల ధరలను నియంత్రించెను.

### మీకు తెలుసా ?

- ❖ అల్లాఉద్దీన్ ఖిల్జీ జలాలుద్దీన్ సొదరుని కుమారుడు.
- ❖ సుల్తాన్ భగవంతునితో సమానమని అతన్ని సామాన్య మానవులు సరిపోల్చరాదని, సుల్తాన్ వాక్యమే చట్టమని చెప్పేడివాడు.
- ❖ అతడు చెప్పినది వేదావాక్కు అని చెప్పేవారు.

క్రీ.శ. 1299లో అల్లాఉద్దీన్ ఉలఘుఖాన్, నస్రత్‌ఖాన్‌ల నాయకత్వంలో ఒక సైన్య శిబిరాన్ని గుజరాత్ రాజధాని అనహిల్ వారాను వశపరచుకొనుటకై పంపించెను. ఈ సైన్యవాహిని గుజరాతు, మాల్వాలను జయించింది. తరువాత అల్లాఉద్దీన్ రత్నంబర్, మేవాడలోని చిత్తూరు దుర్గాన్ని ముట్టడించి వశపరచుకొనెను.

అతడు రాణీ పద్మినీని వశపరచుకొనుటకై మేవాడను ఆక్రమించుకొనెను. రాణి పద్మిని, ఇతర రాజపుత్రరాణులు అగ్నిలో పడి మాన సంరక్షణ కొరకు చనిపోయారు. అల్లాఉద్దీన్ సివానా, జాలోర్ మొదలైన రాజ్యాలను వశపరచుకొనెను.




అల్లాఉద్దీన్ సామ్రాజ్యం

ఉత్తర భారతదేశంలో అనేక రాజ్యాలను జయించిన తరువాత క్రీ.శ. 1307లో మాలికపూర్ నాయకత్వంలో దక్షిణ భారతదేశంలో వివిధ రాజ్యాలను జయించుటకై అల్లాఉద్దీన్ ఒక పెద్ద సైన్యవాహినిని పంపించెను. మాలికపూర్ దక్షిణ భారతదేశంలో దేవగిరి, తెలంగాణా, ద్వార సముద్రం, పాండ్య, హొయశాల మొదలైన రాజ్యాలను జయించి అధిక పరిమాణంలో డబ్బు, బంగారం తీసుకొని వచ్చెను. ఈ రాజ్యాలలోని రాజులంతా తమతమ రాజ్యాలను పరిపాలించుటకై అల్లాఉద్దీని అనుమతి ఇచ్చెను. దీనికి బదులుగా వీరు సుల్తానికి నియమిత పరిమాణంలో కప్పం (పన్ను) చెల్లించవలెను. ఈ విధంగా అల్లాఉద్దీన్ ఒక విశాల సామ్రాజ్యాన్ని నిర్మించి చక్రవర్తి అయ్యెను.

మేపుని చూసి అల్లాఉద్దీన్ రాజ్యాల పేర్లు రాయండి.

సామ్రాజ్యం – రాజ్యం మధ్య భేదం ఏంటుంటే సామ్రాజ్య విస్తీర్ణం అధికం, రాజ్యం విస్తీర్ణం తక్కువ ఇటువంటివే మరికొన్ని భేదాలను ఆలోచించి రాయండి.

ఖిల్జీ వంశంలో చివరి సుల్తానైన కుతుబుద్దీన్ ముబారక్ షా క్రీ.శ. 1320లో హత్య చేయబడెను. అతని తరువాత నాసిరుద్దీన్ ఖుస్రొ షా ఢిల్లీ సుల్తాన్ అయ్యెను. అతన్ని తురక అఫగన్ సామంతులు హత్య చేసెను.

**మీకు తెలుసా ?**

అల్లాఉద్దీన్‌కి ఇస్లాం మతంపై అధిక శ్రద్ధ ఉండుటవల్ల ఇస్లాం మత రక్షక పదవి అతనికి లభించింది.

అల్లాఉద్దీన్‌కి హిందువులపై నిర్దయ ఉండేది. వారి నుండి జిజియా, అబకారి, ఎగుమతి, దిగుమతి పన్నులను వసూలు చేసేడివాడు.

అతని స్థానంలో ఘాజియా మాలిక్ గియాజుద్దీన్ తుగ్లక్ కొత్త సుల్తాన్ అయ్యాడు. ఇతనితో తుగ్లక్ వంశం ప్రారంభమయ్యింది.

## మహమ్మద్‌బీన్ తుగ్లక్ (1324-1351) :

గియాజుద్దీన్ తుగ్లక్ ఒక ప్రమాదంలో చనిపోయెను. అతని తరువాత అతని కుమారుడు జనాఖాన్ మహమ్మద్ బీన్ తుగ్లక్ పేరుతో ఢిల్లీ సుల్తాన్ అయ్యాడు. అతడు 26 సంవత్సరాలు పరిపాలించెను. అతని అద్భుత స్వభావం అభినవ కార్యకలాపాలు వల్ల ఢిల్లీ సుల్తానులలో పేరుగాంచెను. అతని పరిపాలన గూర్చి ఉత్తరాఫ్రికా నుండి వచ్చిన యాత్రికుడైన ఇబన్‌బాటుటా ఒక పుస్తకం రాసెను. ఈ పుస్తకంలో అనాటి భారతదేశ పరిస్థితులు పేర్కొనబడ్డాయి.



మహమ్మద్‌బీన్ తుగ్లక్



ఇబన్‌బాటుటా

ఇబన్‌బాటుటా తరువాత మరెవరైన విదేశీ యాత్రికులు భారతదేశానికి వచ్చారెమో తెలుసుకొని రాయండి.

మహమ్మద్ బీన్ తుగ్లక్ ఆదర్శవాది అయిన రాజు. అతనికి తర్కశాస్త్రం, వేదాంతం, గణితం, మతంలకు సంబందించిన విషయాలలో అపారమైన శాస్త్రీయ జ్ఞానం ఉండెను. అతడు గొప్ప కవి, సాహిత్యవెత్త, గొప్పదాత, సరళమైన, నిరాడంబరమైన జీవితం గడిపేవాడు. తన సామ్రాజ్యాన్ని, సామ్రాజ్యంలో ప్రజల్ని ఉన్నత స్థితికి తెచ్చుటకై అతడు అనేక ప్రణాళికలు ప్రవేశపెట్టెను. కార్యక్రమాలను పూర్తి చేయలేక పొయేవాడు. అందుచేత ప్రజలు అతన్ని పిచ్చిరాజుగా భావించేవారు. మహమ్మద్ బీన్ తుగ్లక్ ప్రవేశపెట్టిన ప్రణాళికలను పరిశీలించుదాం.

## దొయబ్ ప్రాంతంలో పన్నుల పెంపకం (క్రీ.శ. 1326) :

మహమ్మద్ బిన్ తుగ్లక్ భారతదేశంతో పాటు మధ్య ఆసియాలో కొన్ని రాజ్యాలను జయించాలనుకున్నాడు. దీని కొరకు అతి పెద్ద సైన్యం అవసరం. సైనిక ఖర్చులను భరించుటకై అవసరమయ్యే ధన సేకరణకై గంగా-యమున నదుల మధ్య దొయబ్ ప్రాంతంలో నివసిస్తున్న రైతుల నుండి అధిక పన్నులు వసూలు చేయుటకై ఆదేశాలు ఇచ్చెను. దురదృష్టవశాత్తు ఆ సంవత్సరం వర్షాలు బాగా కురియనందువల్ల పంటలు బాగా పండలేదు. అందువల్ల ప్రజలు పెంచిన పన్నులను చెల్లించలేకపోయారు. రైతుల నుండి బలవంతంగా పన్నులను వసూలు చేయవలసినదిగా మహమ్మద్ ఆదేశించెను. రాజోద్యోగుల అత్యాచారాలను భరించలేని రైతులు అడవులకు పారిపోయారు. రాజోద్యోగులు వారిలో కొందరిని పట్టుకొని హత్య చేశారు. ఈ కారణాల వల్ల సారవంతమైన దొయబ్ ప్రాంతంలో పంటలు పండించక పోవడంతో దుర్భిక్షం వచ్చింది. మహమ్మద్ తన తప్పు తెలుసుకున్నాడు. ప్రజలకు క్షమాపన చెప్పి పెంచిన పన్నులను తగ్గించివేశాడు. వ్యవసాయం చేయుటకై రైతులకు రుణాలు ఇచ్చే ఏర్పాట్లు చేయించాడు. నీటి పారుదలకై అనేక నూతులు, బావులు తవ్వించాడు. కాని ఈ చర్యలన్నీ ఆలస్యంగా తీసుకొనుట వల్ల ఫలితాలు ఇవ్వలేకపోయాయి.

**మీకు తెలుసా ?**

సైన్యం లేనిదే రాజుల అధికారాలు నిలవవు. జీతాలు చెల్లించనిదే సైనికులు పని చేయలేరు. సైనికులకు జీతాలు ఇచ్చుటకై రైతుల నుండి భూమి శిస్తులు (పన్నులు) వసూలు చేయక తప్పదు. రైతులు ధనవంతులై ఆనందంగా ఉండగలిగిన నాడే పన్నులు చెల్లించగలుగుతారు.

- ❖ భూమి శిస్తువలే ప్రభుత్వం ప్రజల నుండి ఇంకా ఏఏ పన్నులు వసూలు చేస్తుందో రాయండి.
- ❖ మీరు ఒకవేళ తుగ్లక్ కాలం నాటి ప్రజలై ఉంటే ఏం చేసేవారో రాయండి.

## రాజధాని మార్పు (1329 క్రీ.శ.) :

మాంగోలియన్ల దండయాత్ర నుండి దేశాన్ని కాపాడుకొనుటకు, దక్షిణ భారతదేశంలోని రాజ్యాలను సులభంగా నియంత్రించుట కొరకు మహమ్మద్ బిన్ తుగ్లక్ తన రాజధానిని ఢిల్లీ నుండి దౌలతాబాద్ (ప్రస్తుతం ఔరంగబాద్) వరకు మార్చాలనుకున్నాడు. కాని దాన్ని అతడు సరిగా అమలు చేయలేకపోయాడు. ఎందుకంటే కేవలం రాజదర్బారు, రాజోద్యోగులను మాత్రమే తీసుకొనిపోకుండా ఢిల్లీలోని వారినందరిని మారవలసినదిగా ఆదేశించెను.

**మీకు తెలుసా ?**

❖ మహమ్మద్ తుగ్లక్ రాజధానిని మార్చుటకై రహదారులకు రెండు ప్రక్కలందు విశ్రాంతి మందిరాలు, పోష్టు (తపాలా) కార్యాలయాలు ఏర్పాటు చేయించాడు.

❖ ఢిల్లీ నుండి ఒక గ్రుడ్డి తనంతో అవిటి వానిగా ఉన్న వ్యక్తిని గుర్రం తోకకు కట్టించి దౌలతాబాద్ తీసుకొని వెళ్ళినట్టు ఇబాన్‌బాటుటా రచన వల్ల తెలుస్తుంది.



(ఢిల్లీ నుండి దౌలతాబాద్‌కి ప్రజల ప్రయాణం)

ఢిల్లీ నుండి దౌలతాబాద్‌కు చాలా దూరం (సుమారు 1500 కి.మీ.) అగుట వల్ల దారిలో అనేక మంది చనిపోయారు. దీనికి తోడు దౌలతాబాద్‌లోని వాతావరణం, పరిసరాలు, ఆహారం అనేక మందికి అనుకూలంగా లేకుండెను. దీనివల్ల చాలామంది చనిపోయారు. అంతేకాదు దౌలతాబాద్ ఢిల్లీకి చాలా దూరంలో ఉండుటవల్ల వారికి తగిన నియంత్రణ లేకుండెను. దీని ఫలితంగా ఒక సంవత్సరం తరువాత మహమ్మద్ తన రాజధానిని దౌలతాబాద్ నుండి తిరిగి ఢిల్లీకి మార్పించెను. ఇది అతని బలహీనతకు ఒక నిదర్శనంగా నిలిచిపోయింది. దీని ఫలితంగా దక్షిణ భారతదేశంలో బహమణి సుల్తాన్లు, విజయనగర రాజులు తమ శక్తిని పెంచుకొసాగారు. వీరిపై సుల్తాన్ ఎట్టి చర్యలు తీసుకోలేక పోయెను.

**మీకు తెలుసా ?**

మహమ్మద్ మొదట (200 రతిర్) దీనార్ పేరుతో బంగారు నాణేలు ప్రవేశపెట్టెను. తరువాత 'అదాలి' పేరుతో వెండి నాణేలు ప్రవేశపెట్టెను.

మహమ్మద్ ప్రవేశపెట్టిన రాగి నాణేలు ఎంతవరకు సమంజసమో స్నేహితులతో ఆలోచించి రాయండి.

## రాగి నాణేలు ప్రవేశపెట్టుట (1329-1330) :

మహమ్మద్ యొక్క మరొక ప్రణాళిక కూడా సఫలం కాలేదు. ఖాళీ అయిన అతని రాజ ధనాగారాన్ని భర్తీ చేయుటకై రాగి నాణేలను ప్రవేశపెట్టెను. వీటిని ఇచ్చి ప్రజలు రాజ ధనాగారం నుండి బంగారు, వెండి నాణేలు మార్చుకొనే విధానాన్ని ప్రవేశపెట్టెను. దీన్ని అవకాశంగా తీసుకొని ప్రజలు రాగి నాణేలను తయారుచేసి వాటిని మార్చుకొని వెండి, బంగారు నాణేలు తీసుకొని పోయారు. దీనివల్ల బంగారం ఖాళీ అయిపోయి రాజ్యం పేదరికానికి చేరుకున్నది. దీనివల్ల రాజ్యంలో వర్తక వ్యాపారం అస్తవ్యస్తం అయిపోయాయి.

ప్రజలను అనేక విధాలుగా అభివృద్ధి చేయుటకై మహమ్మద్ అనేక పరిపాలనా విధానాలను ప్రవేశపెట్టెను. కాని అతనికి దూరదృష్టి లేనందువల్ల అవన్నీ సక్రమంగా పని చేయలేదు. దీని ఫలితంగా ప్రజలు, సామంతులు, ఉలేమా (మత గురువులు) సహాయాన్ని పొందలేకపోయెను. అందుచేత చరిత్రలో అతడు ఒక విఫలమైన పరిపాలకునిగా మిగిలిపోయెను.

**మీకు తెలుసా ?**

సుల్తాన్ పరిపాలనలో ఇతర మంత్రులు

సదర్-ఉస్‌సదర్-మత విభాగమంత్రి.

మజిలెస్-ఇ-ఖలావజ్-సుల్తాను సలహాదారు

బారిద్-ఇ-మామలిక్ గుఢాచారి విభాగమంత్రి

దివాన్-ఇ-అమీర్-కొహి వ్యవసాయ మంత్రి

సఫలీకృతుడగుటకై ఒక రాజునకు ఉండవలసిన లక్షణాలు ఏమిటో ఆలోచించి రాయండి.

తుగ్లక్ వంశం తరువాత సయ్యద్ వంశం, లోడీ వంశం పరిపాలించెను. లోడీ వంశీయులు పరిపాలనకు ఇష్టపడని అఫగన్లు కాబుల్ రాజైన బాబర్‌తో సంబంధం పెంచుకొనెను. క్రీ.శ. **1526**లో ఇబ్రహీం లోడీని పరిపాలన నుండి తొలగించి ఢిల్లీలో మొగల వంశ పరిపాలన ప్రారంభమయ్యింది.

## సుల్తాన్ల పరిపాలన విధానం :

సుల్తాన్ల పరిపాలన భారతదేశంలో ఒక కొత్త యుగాన్ని సృష్టించింది. అల్లాఉద్దీన్ ఖిల్జీ, మహమ్మద్ బిన్ తుగ్లక్ వంటి సుల్తానులు రాజ్యంలో చక్కని పరిపాలనకై అనేక పరిపాలనా విధానాలను ప్రవేశపెట్టెను. ఈ పరిపాలన విధానాలు మూడు స్థాయిలలో పని చేసేవి. అవి **1)** కేంద్ర పరిపాలనా **2)** రాష్ట్ర (ప్రాదేశిక) పరిపాలన, **3)** స్థానిక పరిపాలన

మన దేశంలో పరిపాలన ఏఏ స్థాయిలలో జరుగుతుందో రాయండి.

## కేంద్ర పరిపాలన :

కేంద్ర పాలనలో సుల్తాన్ ముఖ్యుడు. అతడు పరిపాలన విభాగంలోనూ, సైనిక విభాగంలోను, సర్వోన్నతుడు. పరిపాలనలో అతనికి సహాయం చేయుటకై అనేక మంది మంత్రులు ఉంటారు. మంత్రులతో ప్రధానమంత్రిని "వజీరు" అందురు.

**మీకు తెలుసా ?**

జిజియా- ముస్లిములు కాని వారి నుండి పన్నులు వసూలగును.

జాకత్- మతపన్ను, ముస్లింల నుండి వసూలగును.

ఉస్ర- ముస్లిములకు నీటి పారుదల చేసినచో వారి నుండి ఈ పన్ను వసూలగును.

వజీరు ఆధీనంలో సైనిక విభాగం, రెవిన్యూ విభాగం ఉండెను. కాజి న్యాయవిభాగం భాధ్యతలు నిర్వహించును. దివాని-ఇ-ఇనఖా సమాచారం (లేఖలు మొదలైనవి) విభాగం భాధ్యతలు నిర్వహించును. బారిద్-ఇ-మామమలిక వార్తల సేకరణ విభాగం నిర్వహించును. బక్షీ సైనికులకు జీతాలు చెల్లించుట మొదలైన భాధ్యతలు నిర్వహించును. వీటికి తోడు రాజకుటుంబం వ్యవసాయం, నిర్మాణం మొదలైన వాటి భాధ్యతలను వేరువేరు ఉద్యోగులు నిర్వహించేవారు.

సుల్తాన్ కేంద్రపాలనలో ముఖ్యుడగుట వల్ల ప్రజలకు ఎట్టి సదుపాయాలు-అసదుపాయాలు ఉంటాయో ఆలోచించి రాయండి.

రాజ్యంలో ముఖ్య ఆదాయం భూమి పన్ను రూపంలో వస్తుందేది. పండిన పంటలో మూడింట ఒక వంతు (1/3 వంతు) పన్ను రూపంలో చెల్లించేవారు. ఢిల్లీ సుల్తాను జికత్, జిజియా, ఉస్ర వంటి 5 రకాల పన్నులు వసూలు చేసేడివారు. వ్యవసాయభివృద్ధికై సుల్తాన్లు వ్యవసాయాభివృద్ధి విభాగాలు నెలకొల్పారు. బజారు ధరలు, కొలతలు-తూనికలు చట్టాల ద్వారా నియంత్రించేవారు. నల్ల బజారు ఆహార కల్తీ చేసేవారికి కఠినంగా శిక్షించేవారు. ప్రజలు విద్య, ఆరోగ్య అభివృద్ధికై అనేక పాఠశాలలు, ఆసుపత్రులు స్థాపించారు.

మీ ప్రాంతంలో కొలతలు-తూనికలలో మోసం జరగకుండుటకై ఏం చేయాలో ఆలోచించి రాయండి.

## రాష్ట్ర (ప్రాదేశిక) పరిపాలన :

రాజ్యాన్ని కొన్ని ప్రదేశాలుగా విభజించెను. వీటి పరిపాలనా పర్యవేక్షణకై, ముకత్, వ్యాలి, నాయబ్-సుల్తాన్ మొదలైన పాలకులను నియమించెదరు. కేంద్రంలో సుల్తానుకు ఉన్న అధికారాలన్ని వీరికి ఉండెను. రాష్ట్రంలోని ఆధాయ వ్యయాలకి దివాని-ఇ-వాజిరతా ఆధీనంలో ఉండును. రాష్ట్ర స్థాయిలో నియమితమైన పాలకులు రాష్ట్ర స్థాయిలో అవసరమైన నీతి నియమాలను అమలు చేసేడివారు.

## స్థానిక పరిపాలన :

ప్రతీ రాష్ట్రాన్ని లేక ప్రదేశ్‌ని కొన్ని సిక్‌లుగాను, సిక్‌లు కొన్ని ప్రగణాలుగాను విభజింపబడి యుండును. వీటి పరిపాలనా అమీర్ ఆధీనంలో ఉండును. మకద్దామ్ ఖజానా (పన్నులు) వసూలు చేయు సమయంలో దగ్గరుండి వాటి లెక్కల చిట్టాలను తయారు చేయును. పట్వారీ రికార్డులను జాగ్రత్త పరుచును.

**మీకు తెలుసా ?**

- సుల్తాన్‌ల శాసనంలో ప్రతీ ప్రగణా (100 నుండి 84 గ్రామాలు)లతో ఏర్పడెను.
- గ్రామ ముఖ్యుదుని మకద్దామ్‌గా పిలిచేవారు.

పరిపాలనలో అతి కింద స్థాయిలో గ్రామం ఉండెను. గ్రామస్తులు ఏకమై పంచాయితిలను ఏర్పాటు చేసుకొనేడివారు. గ్రామ పారిశుద్యం, విద్య, విచారణ వంటి కార్యక్రమాలు గ్రామ పంచాయితి నిర్వహించు చుండును. చౌకదారులు గ్రామంలో నేరాలు జరగకుండా చూసుకొనును.

- సుల్తాన్ల కాలం నాటి స్థానిక పరిపాలన వలే మీ ప్రాంతంలో ఎటువంటి పరిపాలన ఉన్నదో ఆలోచించి రాయండి.
- మీ ప్రాంత ప్రజలు ప్రభుత్వానికి ఏఏ పన్నులు చెల్లిస్తున్నారో అడిగి తెలుసుకొని రాయండి.

ఈ విధంగా సుల్తాన్లు వివిధ నీతి నియమాలను ప్రవేశపెట్టి వాటిని సరిగా అమలు చేస్తూ పరిపాలన చేసేవారు. దీనివల్ల దేశమంతటా శాంతిభద్రతలు సంతృప్తికరంగా ఉండేవి.

## సుల్తాన్ల కాలంలో కళలు-నిర్మాణాల అభివృద్ధి :



(ఒక పురాతన ముస్లిం నిర్మాణం)

తుర్క అఫగన్లు భారతదేశానికి తమతో పాటు పారసీక, మధ్య ఆసియాలకు చెందిన కళలను కొత్త నిర్మాణ శైలిని, శిల్ప నైపుణ్యాన్ని తీసుకొచ్చారు. ఈ నిర్మాణ శైలీ విధానాలను అనుసరించి భారతదేశంలో అనేక మసీదులు, సమాధులు, మందిరాలు, కోటలు, రాజభవనాలు మొదలైన వాటిని నిర్మించారు. కాని వీటి నిర్మాణానికి అవసరమైనంత మంది అరబ్ శిల్పులు లభించలేదు. అందుచేత భారతీయ కళలు-నిర్మాణ శైలి, ఇస్లాం కళలు, నిర్మాణ శైలి కలిపి ఒక విశ్రమ శైలిలో నిర్మాణాలు చేసారు. ఈ కొత్త శైలిని ఇంకొ-ఇస్లాం కళలు-నిర్మాణం అందురు. భారతీయ నిర్మాణంలో ఆర్చీలు, గుమ్మటాలు ఈ సమయంలో తొలిసారి నిర్మించడమయ్యింది. గుమ్మటిల పైభాగం అర్ధ వృత్తాకారంలో ఉండునట్లు నిర్మించుటకై గణిత శాస్త్రవేత్తలు తమ తెలివితేటలు ఇంజనీరింగు నైపుణ్యాన్ని ప్రయోగించేవారు. మీనారుల నిర్మాణంలో రాయిపై రాయిని అమర్చి లంబాకారంలోను, ఎటవాలుగా నిర్మించగలిగారు.



కుతుభ్ మినార్

భారతీయుల నిర్మాణ శైలి ఢీల్లీ సుల్తాన్లను ఆకర్షించింది. మొట్టమొదట కుతుబుద్దీన్ అయిబక్ ఢీల్లీలో ప్రసిద్ధి "క్వాత్-ఉల్-ఇసలామ్" "ధాయి-దిన్‌కా-ఝంపరా" అనే పేరు గల రెండు మసీదులను ఈ శైలిని నిర్మించెను. అతడు కుతుభ్ నిర్మాణం కూడా ప్రారంభించెను. దీన్ని ఇల్‌టుట్‌మిస్ పూర్తి చేసెను.


ఢీల్లీ సుల్తాన్‌ల వినోధ భరితమైన జీవితం గడుపుట వల్ల అనేక అంధమైన ప్రాసాదాల నిర్మాణం జరిగింది. ఫిరొజ్‌షా నిర్మించిన ఫిరొజ్‌షా కొట్లా దీనికి నిదర్శనం. ఇల్‌తుత్‌మిస్ తన పెద్ద కుమారుని సమాధిని హిందూ నిర్మాణ శైలిలో నిర్మించెను. బాల్బన్ ఢీల్లీలో ఇనుప భవనాన్ని ఇస్లామీ శైలిలో నిర్మించెను. బాల్బన్ సమాది పూర్తి ఇస్లామీ శైలిలో నిర్మించబడినది. ఈ సమాది యొక్క గొళాకారా ప్రవేశ మార్గం తుర్క నిర్మాణ శైలికి ఒక నిదర్శనం.

ఖిల్జీల కాలంలో టర్కీ-అఫగన్ నిర్మాణ శైలి మిక్కిలి అభివృద్ధి చెందింది. ఈ సమయంలో నిర్మించిన జమాయత్‌ఖాన్ మసీదు, అల్లా-ఇ-దర్వాజ్ మొదలైనవి ముఖ్యమైనవి. సయ్యద్, లోడీ వంశాలకు చెందిన పాలకుల కీర్తికి నిదర్శనంగా మోత-కి-మసీదు గలదు. సామంతుల సమాదులు కూడా పెద్దవిగాను, చిన్నవిగాను నిర్మించబడ్డాయి.

**మీకు తెలుసా ?**

- ఖిల్జీ పరిపాలనా కాలంలో జమాహత్‌ఖాన్ మసీదు, హదార రాజమందిరం నిర్మించబడినది.
- శిరి అనే ప్రదేశంలో అల్లాఉద్దీన్ ఖిల్జీ ఒక శక్తివంతమైన దుర్గాన్ని నిర్మించెను.
- గియాజుద్దీన్ తుగ్లక్ ఢిల్లీ సమీపంలో తుగ్లబాద్ పట్టణాన్ని నిర్మించెను.
- సుల్తాన్ అహమ్మద్ షా క్రీ.శ. 1411లో అహ్మదాబాద్ నగరాన్ని నిర్మించెను.

ప్రాదేశిక పాలకులు కూడా తమ రాజధానులలో అనేక భవనాలను, సమాధులను నిర్మించారు. వీటిలో గుజరాత్ నందు అహమ్మద్ షా నిర్మించిన అహమ్మద్ నగరం, మాల్వాలోని నుండు వద్ద గల జమా మసీదు, హజాజ్ మహల్ చెప్పుకొదగినవి. జౌనపూర్‌లోని అతలదేవి మసీదు, లాల్‌దర్వాజ్‌లు ఈ కాలంలో ఒక్కొక్క శ్రేష్ట నిర్మాణాలు. ఇవి కాకుండా కాశ్మీర్ శిల్పులు మధ్యసియా శైలిలో అందమైన కర్ర భవనాలను నిర్మించారు.



బీజపూర్‌లోని గొళాకార గుమ్మటం

మీ ప్రాంతంలో ఉన్న ప్రాచీన మసీదులు, మందిరాలు, రాజభవనాలు మొదలైనవి ఉండే వాటి పేర్లను రాయండి.

దక్షిణాత్యంలో బహమనీ పాలకుల తమ రాజధాని గుల్బర్గ, బీదరు లందు ఢీల్లీల సుల్తాన్లను అనుకరిస్తూ అనేక అందమైన భవనాలను, మసీదులను నిర్మించారు. గుల్బర్గలోని జమా మసీదు, దౌలతాబాద్‌లోని చాందమీనార్, బీదర్‌లోని గవాన మసీదులు ఉన్నతమైన నిర్మాణ శైలిలో నిర్మించారు.

### ప్రాదేశిక రాజ్యాల ఉత్థానం :

ఢిల్లీ సుల్తాన్ల పరిపాలన క్రమంగా బలహీనమై పోయింది. ఈ బలహీనతను అవకాశంగా తీసుకొని ఢిల్లీ సుల్తాన్ల ఆధీనంలో ఉన్న ఉత్తర, దక్షిణ భారతదేశంలో ప్రాదేశిక రాజులు స్వతంత్ర రాజులుగా ప్రకటించుకున్నారు. వీరు ఢిల్లీ పాలన నుండి వేరయ్యారు. కొన్ని రాజపుత్ర రాజ్యాలు, గుజరాత్‌లోని కొన్ని ప్రదేశాల పాలకులు కూడా స్వతంత్రన్ని ప్రకటించుకొన్నారు. ఇంకా మాలవా, కాశ్మీర్, బెంగాల్ మొదలైన ముస్లిం రాజ్యాలు కూడా స్వతంత్ర్యాన్ని ప్రకటించుకొన్నాయి. మహమ్మద్ బీన్ తుగ్లక్ పరిపాలనా కాలంలోనే బహమనీ, విజయనగరం రాజులు స్వతంత్ర రాజులై పరిపాలన సాగించారు.

> సుల్తాన్ల బలహీనతను అవకాశంగా తీసుకొని స్వతంత్రం ప్రకటించిన రాజ్యాల పేర్లు రాయండి.

### బహమనీ రాజ్యం :

మహమ్మద్ బీన్ తుగ్లక్ పరిపాలన కాలంలో దక్షిణ భారతదేశంలో కొన్ని సామంత రాజ్యాలు సుల్తాన్‌కి వ్యతిరేకంగా దౌలతాబాద్‌ని వశపరచుకొన్నాయి. వీరు తమలోతాము నిర్ణయించుకొని నాసిరుద్దీన్ షాను రాజుగా నియమించుకొన్నాయి. అతడు పరిపాలన సామర్థ్యం లేనివాడు. కావున రాజు పదవిని విడిచి పెట్టుకొనెను. అతని తరువాత సామంతులు హసన్‌గాంగ్‌ను రాజు చేయాలని నిర్ణయించుకొన్నారు. హసన్‌గాంగ్ అగష్టు 13, 1347లో బహమనీ రాజ్యాన్ని స్థాపించెను. గుల్బర్గ దీనికి రాజధాని. తరువాత హసన్‌గాంగ్ బహిమన్‌షా బిరుదుతో బహమనీ రాజ్యాన్ని పరిపాలన చేసెను.

> **మీకు తెలుసా ?**
>
> ❖ బహమనీ రాజ్యం 180 సంవత్సరాలు ఉండెను.
>
> ❖ హసన్‌గాంగ్ పర్షియా రాజులైన బహమనీ వంశానికి చెందిన వానిగా చెప్పుకుంటారు.
>
> ❖ హసన్‌గాంగ్ అబుల్‌మజాఫర్ అల్లాఉద్దీన్ బహమన్‌షా బిరుదుని ధరించెను.

హసన్‌గాంగ్ ఒక శక్తివంతమైన రాజు. క్రమంగా అతడు కృష్ణానది వరకు గల దక్షిణాత్యలోని ఉత్తర భాగాలన్నింటిని తన రాజ్యంలో కలుపుకొనెను. చక్కని పరిపాలన చేయుటకై ఇతడు తన రాజ్యాన్ని నాలుగు భాగాలుగా విభజించి ఒక్కొక్క భాగం పరిపాలన భాధ్యతలు ఒక్కొక్కరికి అప్పగించాడు. బహమనీ రాజ్యాన్ని 18 మంది రాజులు 180 సంవత్సరాలు పరిపాలించారు. ఈ రాజులలో రెండవ అహమ్మద్ గొప్పవాడు. అతడు కవులు, పండితులు, మేదావులను పోషించెను. ఇతడు అనేక మసీదులు, పాఠశాలలు, ఆసుపత్రులను నిర్మించెను.

ఇతని కాలంలో ప్రజలు సుఖశాంతులతో జీవించారు. మహమ్మద్ షా బహిమనీ రాజ్యంలో చివరివాడు. అతని మరణం తరువాత బహిమనీ రాజ్యం ముక్కముక్కలై పోయింది. ఆ రాజ్యం బెరార, బీదర, గొల్కొండ, అహమ్మద్ నగర్, బీజాపూరు మొదలైన **5** స్వతంత్ర ముస్లి రాజ్యాలుగా విడిపోయింది.

> **మీకు తెలుసా ?**
> బహమనీ రాజ్యం పతనమైన తర్వాత స్వతంత్రం ప్రకటించుకొన్న **5** రాజ్యాలు రాజులు :
> బెరార : ఇమదాద్ షా
> అహమ్మద్ నగర్ : నిజాం అహమ్మద్ షా
> గొల్కొండ : కుతుబ్‌షా
> బీజాపూర్ : అదిల్ షా
> బీదర : బారిథ షా

> ❖ హసన్‌గాంగ్ తన రాజ్యాన్ని నాలుగు భాగాలుగా చేయుటకు గల కారణాలను ఆలోచించి రాయండి.
> ❖ ఏఏ కారణాల వల్ల దక్షిణ భారతదేశంలో **5** రాజ్యాలు ఏర్పడ్డాయో రాయండి.

## విజయనగర రాజ్యం :

బహమనీ రాజ్యానికి ఉత్తరమందు విజయనగర రాజ్యం కలదు. మహమ్మద్ బీన్ తుగ్లక్ పరిపాలన సమయంలో హరిహర, బుక్కరాయల అని ఇద్దరు అన్నదమ్ములు హొయశాల రాజ్యాన్ని (అధునిక మైసూర్) జయించి విజయనగర రాజ్యానికి పునాది వేశారు. హస్తినావతి లేక అధునిక హంపీ వీరి రాజధానిగా ఉండెను.



హరిహర, బుక్కరాయల

విజయనగర రాజ్యాన్ని పదహారు మంది రాజులు (క్రీ.శ. **1336** నుండి **1565**) **230** సంవత్సరాలు పరిపాలించారు. మొదట దీన్ని హరిహర రాయలు (క్రీ.శ. **1336-1356**), బుక్కరాయల (**1356--1377**) పరిపాలించారు. తరువాత కాలంలో దీన్ని సంగమవంశం, సార్వ, తులువ వంశీయులు పాలించారు.

విజయనగర రాజులు కవులు, పండితులు, మేదావులను ప్రోత్సాహించారు. వీరు తెలుగు, సంస్కృత భాషల వికాసానికి (అభివృద్ధికై) అనేక చర్యలు తీసుకున్నారు. కృష్ణదేవరాయుల వంటి కొంతమంది విజయనగర రాజులు గొప్ప కవులు కూడా కర్ర, ఏనుగు దంతాలపై చెక్కిన నగిషీ పనులు వీరి కాలంలో ప్రసిద్ధి గాంచినది.

> **మీకు తెలుసా ?**
> మూడు కారణాల వల్ల బహమనీ, విజయనగర రాజులు విరోధులయ్యారు. అవి :
> 1) రాయచూర్‌ని వశపరచుకొనుట.
> 2) గొల్కొండలో అధికంగా వజ్రాలు దొరుకుట వల్ల దాన్ని వశపరచుకొనుటకు
> 3) ఇరు రాజ్యాల రాజులకు రాజ్య విస్తరణాభిలాష.

విజయనగర రాజులు అనేక దేవాలయాలను, రాజప్రసాదాలను నిర్మించారు. వీటిలో హజరా, విఠల స్వామి మందిరాలు శ్రేష్ఠమైనవి. విజయనగరం రాజ్యం పారిశ్రామిక, వాణిజ్య రంగాలలో ప్రసిద్ధిగాంచి యుండెను. విజయనగర రాజ్యానికి చెందిన వర్తకులు బర్మా, చైనా, అరబ్, ఐరొపా ఖండంలోని కొన్ని ప్రదేశాలలో వర్తక వ్యాపారాలు చేసేవారు.

బహమనీ, విజయనగరం రాజుల మధ్య పరస్పర సంఘర్షణలు జరిగేవి. బహమనీ రాజ్యం ముక్కముక్కలై పోయిన తరువాత వారు స్నేహంగా ఉండలేకపొయారు. దీనికి ముఖ్య కారణం కృష్ణ, తుంగభద్రా నదుల మధ్య గల రాయచూర్‌ని వశపరచుకొనుటకు ఇరు రాజ్యాలు ప్రయత్నాలు చేయసాగాయి. యుద్ధంలో ఇరు పక్షాలు ఫిరంగులను ఉపయోగించారు. యుద్ధంలో తుపాకులు పేల్చుటకై, విజయనగర రాజులు యురోపియన్లని నియమించారు. బహమనీలు టర్కికి చెందిన కిరాయి సైనికులను నియమించారు.

బహమనీ, విజయనగరం రాజులు రాయాచూర్‌ని ఎందుకు వశపరచుకున్నారొ ఆలోచించి రాయండి.

తుళువ వంశానికి చెందిన కృష్ణదేవరాయులు విజయనగర రాజులలో శ్రేష్ఠమైనవాడు. అతని పరిపాలన కాలంలో విజయనగర రాజ్య కీర్తి ప్రతిష్టలు పెరగాయి. శత్రువుల యడల అతను మిక్కిలి కఠినంగా ఉండేవాడుకాదు. ఇతడు అన్ని మతస్థులను సమానంగా చూసెడివాడు.

విజయనగరన్ని రామరాయులు పాలిస్తున్న కాలంలో బహమనీ రాజ్యాల ముస్లిం రాజులంతా ఏకమై విజయనగరంపై యుద్ధం ప్రకటించెను. ఈ యుద్ధంలో డిల్లికోట వద్ద క్రీ.శ. 1565లో రామరాయులు ఓడిపొయెను. దీనితో విజయనగరం పతనమయ్యింది. తరువాత కాలంలో సుల్తాన్లు మొగలపాలకులకు లొంగిపోయెను.

**మీకు తెలుసా ?**

- వీరనరసింహుడు తుళువ వంశంలో మొదటివాడు.
- ఒడిషా రాజైన ప్రతాపరుద్రదేవు కృష్ణదేవరాయుల చేతిలో ఓడిపొయెను.

**మనం ఏం తెలుసుకున్నాం**

- క్రీ.శ. **1206** నుండి క్రీ.శ. **1526** వరకు **5** రాజవంశాలు ఢీల్లీని పరిపాలించాయి.
- కుతుబుద్దీన్ అయిబక్ వల్ల ఢీల్లీలో బానిస పరిపాలన ప్రారంభమయ్యింది.
- కుతుబుద్దీన్ అయిబక్ ఢీల్లీలో కుతుబ్ మీనార్ నిర్మాణం ప్రారంభించెను.
- కుతుబుద్దీన్ అయిబక్ తర్వాత ఇల్‌టట్‌మిస్ ఢీల్లీ సుల్తానయ్యెను.

- ఢిల్లీ సింహాసనం ఆరోహించిన మొదటి, చివరి ముస్లిం స్త్రీ రెజియా.
- గియాజుద్దీన్ బాల్బన్ సుల్తాన్ పదవీ మర్యాదను, సామర్థ్యాన్ని, ప్రభావాన్ని పెంచెను.
- ఖిల్జీ వంశంలో అల్లాఉద్దీన్ ఖిల్జీ శ్రేష్టమైన సుల్తాన్, ఇతడు ఉత్తర, దక్షిణ భారతదేశంలో అనేక రాజ్యాలను జయించెను.
- మహమ్మద్ బీన్ తుగ్లక్ సామ్రాజ్యాభివృద్ధికై అనేక ప్రణాళికలను ప్రవేశపెట్టెను. కాని వీటిని సరిగా అతడు అమలు చేయలేకపోయెను.
- సుల్తాన్ల పరిపాలన మూడు స్థాయిలలో జరిగేది.
- సుల్తాన్ల పరిపాలన కాలంలో కళలు, నిర్మాణ రంగాలు అభివృద్ధి చెందాయి.
- దక్షిణ భారతదేశంలో ప్రాదేశిక రాజ్యాలలో బహమనీ, విజయనగరం ప్రదానమైనవి.

## ప్రశ్నలు

**1. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

క) తుర్క సుల్తాన్ల ఢిల్లీని ఎన్ని సంవత్సరాలు పరిపాలించారు

ఖ) కుతుబుద్దీన్ స్థాపించిన వంశానికి బానిస వంశమని ఎందుకు అందురు ?

గ) ఇల్‌తుత్‌మిస్ అనేక సమస్యలని ఎలా పరిష్కరించెను ?

ఘ) సుల్తాన్ రెజియా అనేక సమస్యలని ఎదుర్కొనుటకు కారణాలేవి ?

ఙ) గియాజుద్దీన్ బాల్బన్ చక్రవర్తి పదవీ మర్యాదను పెంచుటకై ఏఏ చర్యలు తీసుకొనెను ?

చ) అల్లాయుద్దీన్ ఖిల్జీకి చరిత్రలో ప్రత్యేక స్థానం ఉండుటకు కారణమేమి ?

ఛ) మహమ్మద్ బీన్ తుగ్లక్ పిచ్చి తుగ్లకు అనుటకు కారణాలేమి ?

జ) సుల్తాన్ల పరిపాలన వివిధ స్థాయిలలో ఎలా జరిగేది ?

ఝ) ఇండో-ఇస్లామియ కళలు-నిర్మాణం ఎలా సృష్టి అయ్యింది ?

ఞ) హసన్‌గంగ్ బహమనీ రాజు ఎట్లు అయ్యెను ?

ట) కృష్ణదేవరాయులు ఏవరు ? అతని వ్యక్తిత్వం ఎలాంటిింది ?

**2. తప్పులుంటే సరిచేసి రాయండి.**

క) ఢిల్లీని తురక సుల్తాన్లు 500 సంవత్సరాలు పరిపాలించిరి ?

ఖ) రెజియా బాల్బన్ కుమార్తె

గ) అమీర్‌ఖుస్రో ఇల్‌తుత్‌మిస్ ఆస్థానంలో ఉండెను.

ఘ) అల్లాఉద్దీన్ ఖిల్జీ ఉలఘ్‌ఖాన్‌ని సైన్యాధిపతిగా నియమించి ఉత్తర భారతదేశంలో అనేక రాజ్యాలను జయించెను.

ఙ) కుతుబుద్దీన్ అయిబక్ కాలంలో చెంగిజ్‌ఖాన్ భారతదేశంపై దండెత్తి వచ్చెను.

చ) ఇబనుబాటుటా ఐరొపాకు చెందిన యాత్రికుడు.

ఛ) మహమ్మద్ తుగ్లక్ తన రాజధానిని ఢిల్లీ నుండి విజయనగరంకి మార్చించెను.

జ) దివాన్-ఇన్-బనస రెవెన్యూ విభాగంలో భాధ్యతలో ఉండెను.

ఝ) ధయి-దిన్‌కా-ఘొవరా మసీదును మహమ్మద్ బీన్ తుగ్లక్ నిర్మించెను.

ఞ) మహమ్మద్  షా అహ్మదాభాద్ నగరాన్ని నిర్మించెను.

**3. బ్రాకెట్లలో సరైన పదాన్ని ఎంచి ఖాళీలను పూర్తి చేయండి.**

క) క్రీ.శ. 1206 నుండి 1526 వరకు మధ్య కాలంలో ఢీల్లీని మొత్తంపై __________ రాజవంశాలు పరిపాలించెను.

(4, 5, 6, 7)

ఖ) కుతుబుద్దీన్ అయిబక్ క్రీ.శ. __________ లో సింససనానికి వచ్చెను.

(1203, 1204, 1205, 1206)

గ) కుతుబ్ మీనార్ నిర్మాణాన్ని __________ ప్రారంభించెను.

(కుతుబుద్దీన్ అయిబక్, ఇల్‌తుత్‌మిస్, బాల్బన్, రెజియా)

ఘ) బాల్బన్ క్రీ.శ. __________ లో మరణించెను.

(1284, 1285, 1286, 1287)

ఙ) పద్మిని __________ రాజ్యానికి రాణి.

(మేవాడ, రత్నంబర, జలోర, జయపూర్)

చ) మహమ్మద్ బీన్ తుగ్లక్ మొత్తం __________ సంవత్సరాలు పరిపాలించెను.

(26, 27, 28, 29)

ఛ) మహమ్మద్ బిన్ తుగ్లక్ ధనాగారాన్ని నింపుటకై __________ నాణేములు ప్రవేశపెట్టెను.

(బంగారం, వెండి, రాగి, కంచు)

జ) సుల్తాన్లు పంటలో __________వ వంతు పన్నుగా వసూలు చేసేవారు.

$\left(\frac{1}{3}, \frac{1}{4}, \frac{1}{5}, \frac{1}{6}\right)$

ఝ) ఫిరోజ్‌షా కోట్లా __________ నిర్మించెను.

(కుతుబుద్దీన్, ఫిరోజ్‌షా, అహమ్మద్ షా, రెజియా)

ఞ) విజయనగర రాజ్యాన్ని మొత్తంపై __________ మంది రాజులు పరిపాలించెను.

**(13, 14, 15, 16)**

**4. కింది వారిని కాలాన్ని అనుసరించి వరుస క్రమంలో రాయండి.**

రెజియా, బాల్బన్, కుతుబుద్దీన్, ఇల్‌తుత్‌మిస్, మహమ్మద్ బిన్ తుగ్లక్, అల్లాఉద్దీన్ ఖిల్జీ

## మీరు చేయవలసిన పని :

మీరు చేయవలసిన పని :

ఢిల్లీని పరిపాలించిన వివిధ రాజుల ఫోటో చిత్రాలను సంపాదించి వారి కీర్తి ప్రతిష్టలకు సంబంధించిన విషయాలను రాయండి.

## మూడవ అధ్యాయం

# మొగల సామ్రాజ్యం (1526-1707)

### భారతదేశానికి మొగలుల రాక :

పదహారవ శతాబ్దం ప్రారంభంలో తుగ్లక్ వంశం పతనమైన తరువాత సుల్తాన్ల పరిపాలన బలహీనమైపోయింది. సామంతులు, స్థానిక రాజులు సుల్తాన్లను లెక్క చేయకుండా తమంతటతాముగా స్వతంత్ర్యాన్ని ప్రకటించుకున్నారు. దీని ఫలితంగా దేశంలో అరాచకత్వం, విశృంఖలత పెరిగిపోయింది. ఆ సమయంలో లోడీ వంశపు సుల్తాన్ ఇబ్రహీం లోడి ఢిల్లీని పరిపాలించు చుండును. అతని నియంత్రత్వ పరిపాలన యడల అఫగన్ అమీరులు అసంతృప్తి చెంది అతనికి వ్యతిరేకంగా కుతంత్రాలు పన్నారు. అతన్ని అధికారం నుండి తొలగించుటకు ప్రయత్నాం చేయసాగారు. దీని కొరకు కాబుల్ రాజైన బాబర్ సహాయం కొరారు. అదే సమయానికి భారతదేశంపై దండెత్తి వచ్చుటకు బాబర్ ఏర్పాట్లు చేస్తుండెను. అందుచేత అతడు అఫగన్ అమీరుల అహ్వానాన్ని స్వీకరించి భారతదేశంపై దండెత్తి వచ్చెను. రెండు వందల సంవత్సరాలు సుధీర్ఘకాలం మొగలులు భారతదేశాన్ని పరిపాలించారు. ఈనాడు స్వతంత్ర దినోత్సవం నాడు ప్రధానమంత్రి ఢిల్లీలో మన జాతీయ పతాకాన్ని ఏగురవేసే ఎర్రకోట ఆనాటి మొగల చక్రవర్తుల నివాస భవనం.

**మీకు తెలుసా ?**

మొగల వంశం పేరు మొంగల శబ్దం నుండి వచ్చింది. ఈ వంశం భారతదేశాన్ని చాలా కాలం పరిపాలించింది.



లాల్‌కిల్లా (ఎర్రకోట)


## బాబర్ (క్రీ.శ. 1526-1530) :

బాబర్ తైమూర్‌లంగ్ వంశానికి చెందినవాడు. అతని తండ్రి పేరు ఉమర్‌శేఖ్ మిర్జా. అతడు తుర్కీస్థాన్‌లోని ఫరగణా రాజు. బాబర్ గొప్ప సాహసం, వీరత్వం కలవాడు. సైనిక నిర్వాహణలో అతనికి అపారజ్ఞానం ఉండెను. అతడు కాబుల్, కాందహారలను జయించెను. ఆ తరువాత భారతదేశంపై దండెత్తి వచ్చెను. క్రీ.శ. **1526**లో పానిపట్టు అనే స్థానంలో బాబర్, ఇబ్రహీం లోడీ మధ్య ఘోర యుద్ధం జరిగింది. దీన్ని మొదటి పానిపట్టు యుద్ధం అందురు. ఈ యుద్ధంలో బాబర్ విజయం పొందెను. ఆ తరువాత ఢీల్లీ, ఆగ్రాలను వశపరచుకొని భారతదేశంలో ఒక విశాల మొగల సామ్రాజ్యానికి పునాదులు వేసెను.



(బాబర్)

బాబరు క్రీ.శ. **1527** రాణాసింగ్‌ని ఖాన్వా వద్ద ఓడించెను. దీన్ని ఖాన్వా యుద్ధం అందురు. ఆ తరువాత మేదినీ రావునకు వ్యతిరేకంగా యుద్ధం ప్రకటించి క్రీ.శ. **1528**లో చందేరీ దుర్గాన్ని వశపరచుకొనెను. క్రీ.శ. **1529**లో నుసరత్, మహమూద్‌లను పాట్నా సమీపంలో ఝుర్ఘరా నదీ తీరములో ఓడించెను. ఇది ఝుర్ఘర యుద్ధంగా ప్రసిద్ధి గాంచినది. ఇది బాబర్ చేసిన చివరి యుద్ధం క్రీ.శ. **1530**లో అతడు చనిపొయెను. అతడు చనిపొయే నాటికి మొగల సామ్రాజ్యం పంజాబ్ నుండి బీహార్ వరకు వ్యాపించియుండెను.




బాబర్ కేవలం ఒక యోదుడే కాదు. గొప్ప సాహిత్య ప్రియుడు. అతడు తుర్క భాషలో తన ఆత్మకథను రాసెను. దాన్ని "బాబరునామా" అందురు.

క్రింది భారతదేశ చిత్రపటంలో పానిపట్టు, ఖాన్వా, ఘర్ఘరలను గుర్తించండి.



**మీకు తెలుసా ?**

పానిపట్టు : ఢిల్లీ నుండి కురుక్షేత్రం వెళ్ళే మార్గంలో పానిపట్టు ఉన్నది.

ఖాన్వా : ఆగ్రా నుండి సుమారు **37** కి.మీ. దూరంలో ఫతెపూర్ సమీపంలో ఖాన్వా అనే ప్రదేశం గలదు.

## హుమాయూన్ (1530-1556) :



హుమాయున్

బాబర్ మరణం తరువాత అతని జ్యేష్ఠపుత్రుడు (పెద్ద కొడుకు) హుమాయున్ క్రీ.శ. **1530**లో మొగల చక్రవర్తి అయ్యెను. కాని మొగల సామ్రాజ్యం పునాదులు ఇంకా బలపడకుండుట వల్ల దాని రక్షణకై ప్రారంభంలో అఫగనీ అమీరులు దృష్టి తిరిగి ఢిల్లీపై పడింది. అదే సమయంలో హుమాయూన్ సోదరుల మధ్య సింహాసనం కొరకు కుమ్ములాట ప్రారంభమయ్యింది. కొంతమంది సామంతులు, ఉన్నత రాజోద్యోగులు కూడ హుమాయూన్‌కి వ్యతిరేకంగా కుట్రలు చేయసాగారు.

కొత్తగా ఏర్పాటు చేసిన సైన్యం కూడా తగిన శక్తిని పుంజుకొలేదు. ఈ విధంగా అన్ని దిక్కుల నుండి ఆపదలు ముట్టడించాయి. స్వయాన సాహసం, క్షమతాలేని హుమాయున్ ఈ పరిస్థితులను ఏదుర్కొలేకపోయాడు. దీని ఫలితంగా అతడు తన రాజ్యాన్ని కొల్పోయెను.

**ఆలోచించండి :**

హుమాయున్ స్థానంలో మీరు ఉంటే ఈ పరిస్థితులలో మీ సామ్రాజ్యాన్ని కాపాడుకొనుటకై ఏం చేసేవారు ?

## షర్షాతో పోరాటం :



షర్షా

హుమాయున్ బహదుర్ షను ఓడించి గుజరాతు, మాల్వాలను వశపరచుకొనెను. పడమరలో బహదుర్‌షా వలే తూర్పులో శేర్‌ఖాన్ లేక షర్షా అనే పరాక్రమశాలి అతడు అఫగన్ తిరుగుబాటు దారుడు ఉండెను. సింహాసనాన్ని అదిష్టించిన తరువాత హుమాయున్ షర్షాతో యుద్ధం చేసెను. షర్షా లొంగపోయెను.

హుమాయున్ బహదుర్ షాతో యుద్ధం చేస్తున్న సమయంలో షర్షా తిరిగి బెంగాల్‌పై దండెత్తి వచ్చెను. ఆ సమయంలో బెంగాల్ రాజైన సుల్తాన్ మహమ్మద్ షా అధిక పరిమాణంలో ధనాన్ని షర్షాకు ఇచ్చి అతనితో సంధీ చేసుకొనెను. దీనివల్ల షర్షా ప్రభావం యావత్తు బీహర్, బెంగాల్‌లో పెరిగిపోయింది.

క్రీ.శ. **1537**లో హుమాయున్ గుజరాత్ నుండి తిరిగి వచ్చి షర్షాతో యుద్ధం చేసి చునార దుర్గాన్ని వశపరచుకొనెను. ఆ తరువాత అతడు బెంగాల్‌పైకి జైత్రయాత్ర ప్రారంభించి గౌఢ రాజ్యాన్ని వశపరచుకొనెను. షర్షానారా, బెనారస్, జౌనపూర్‌లను వశపరచుకొనెను. కొశి, గంగా నదుల మధ్య గల ప్రాంతాన్ని షర్షా ఆక్రమించుకొనెను. దీన్ని విన్న హుమాయున్ ఆగ్రా దిశగా జైత్రయాత్ర చేసెను. మార్గ మధ్యంలో షర్షా హుమాయునిని ఎదిరించెను. చౌసారాలో క్రీ.శ. **1539**లో వారిద్దరి మధ్య యుద్ధం జరిగింది. ఈ యుద్ధంలో హుమాయున్ ఓడిపోయెను. ప్రాణాలు కాపాడుకొనుటకై అతడు ఆగ్రా పారిపోయెను.

> **మీకు తెలుసా ?**
> హుమాయున్ అనే పదం యొక్క అర్థం అదృష్టహీనుడు.

క్రీ.శ. **1540**లో కనోజ్ వద్ద హుమాయున్ షర్షాతో యుద్ధం చేసి ఢీల్లీ సింహసనాన్ని కొల్పొయెను. అతని కుటుంబం పంజాబుకి తర్వాత పారశీకం (ఇరాన్)కి పారిపోయెను. క్రీ.శ. **1540** నుండి క్రీ.శ. **1555** వరకు షర్షా ఢీల్లీని పరిపాలించెను. షర్షా మరణం తరువాత హుమాయున్ పొయిన తన రాజ్యాన్ని తిరిగి సంపాదించుకొనుటకై ప్రయత్నాలు చేసెను. అతడు పారశీకం (ఇరాన్) రాజు సాయంతో కాబుల్, కాందహర్‌లను వశపరచుకొనెను. క్రీ.శ. **1555**లో పంజాబ్‌ని జయించి ఢీల్లీ, ఆగ్రాలను వశపరచుకొనెను. కాని తిరిగి పొందగలిగిన రాజ్యాన్ని కేవలం ఒక సంవత్సరం కంటె అధికంగా పరిపాలించలేక పొయెను. ప్రార్థన చేసిన తరువాత మెట్లు దిగుతుండగా కాలు జారి పడిపొయెను. తరువాత క్రీ.శ. **1556**లో చనిపొయెను.

> **ఆలోచించండి :**
> హుమాయున్ ఒక విఫల పరిపాలకుడుగా చరిత్రలో ఎందుకు మిగిలిపొయాడొ ఆలోచించి రాయండి.

## మొగల సామ్రాజ్యం విస్తరణ :

అక్బర్ మొదలుకొని ఔరంగజేబు వరకు పరిపాలనా కాలాన్ని మధ్య యుగ చరిత్రలో చెప్పుకొదగ్గ కాలం. ఈ కాలంలో మొగలులు భారతదేశంలో అధిక భాగంలో తన సామ్రాజ్యాన్ని వ్యాపింప చేయగలిగారు. దీనికి తోడు రాజకీయ ఐక్యతను సాధించగలిగారు. సాహిత్యం, కళలు, వ్యవసాయం, వాణిజ్యం వంటి రంగాలు ఎంతో అభివృద్ధి చెందాయి. హిందూ, ముస్లిం సంస్కృతుల సమన్వయంతో భారతదేశంలో ఒక కొత్త సంస్కృతిని అభ్యుదయమయ్యింది.

## అక్బర్ (1556-1605) :

మొగల చక్రవర్తులలో అక్బర్ సర్వశ్రేష్టుడుగా చరిత్ర చెబుతుంది. అతని తండ్రి హుమాయున్ చనిపొయినప్పటికి అక్బర్ వయసు కేవలం **13** సంవత్సరాలు అప్పటికి అతడు పంజాబ్‌లో పరిపాలనా భాధ్యతలు నిర్వహిస్తుండెను. అచ్చట మొగల చక్రవర్తిగా అతనికి పట్టాభిషేకం జరిగింది. కాని వాస్తవానికి బైరాంఖాన్ అతని సంరక్షునిగా పరిపాలన



అక్బర్

సాగించెను. హుమాయున్ చనిపోయిన తరువాత హెమ్ము మొగలులను ఓడించి ఢీల్లీ ఆగ్రాను వశపరచుకొనెను. అతడు షర్షా వంశానికి చెందిన ఒక సుయోగ్యుడైన రాజుకి మంత్రిగాను, సేనాపతిగాను ఉండెను. అక్బర్ బైరాంఖాన్ సాయంతో క్రీ.శ. 1556లో రెండవ పానిపట్టు యుద్ధంలో హెమ్మును ఓడించెను. అతడు ఢీల్లీ, ఆగ్రాలను వశపరచుకొని మొగల సామ్రాజ్యాన్ని శక్తివంతంగా చేయగలిగెను.

**ఆలోచించండి :**
మొదటి, రెండవ పానిపట్టు యుద్ధాలలో ఏది అధిక ప్రాధాన్యత సంపాదించుకున్నదొ ఆలోచించి రాయండి.

## అక్బర్ సామ్రాజ్య విస్తరణ :

అక్బర్ గొప్ప వీరుడే కాదు మహాయోధుడు. అందుచేత అతడు అధికారంలోని వచ్చిన తర్వాత ఆజ్మీర్, గ్వాలియర్, అయోధ్య, కాన్పూర్, మాల్వా, గాండ్వానా మొదలైన రాజ్యాలను జయించెను. దీనివల్ల మొగల సామ్రాజ్యం రాజపుత్రుల సరిహద్దులను తాకింది. ఆ సమయంలో రాజపుత్రులు అత్యంత యుద్ధ ప్రియులు, సాహసులు, దేశ భక్తులుగా ఉండిరి. అటువంటి వారి సహాయంతో తన సామ్రాజ్యం మరింత శక్తివంతంగా తీర్చిదిద్ద వచ్చునని అక్బర్ భావించెను. అందుచేత అతడు రాజపుత్రుల యడల ఉదార నీతిని అవలంభించెను. వారితో వివాహ సంబంధాలు పెట్టుకొనెను. అతడు రాజపుత్ర స్త్రీని వివాహం చేసుకొనెను. రాజమాన సింహుడు అక్బర్‌నకు ఒక ప్రధాన సేనాపతిగా ఉండెను. మేవాడ రాజైన రాణాప్రతాప సింహుడు అక్బర్ యొక్క వశీకరణాన్ని ఆమోదించలేదు. అందుచేత అక్బర్ రాణాప్రతాప సింహుని రాజ్యాన్ని ఆక్రమించుకొనుటకు సైన్యాన్ని పంపించెను. క్రీ.శ. 1576లో హల్దీఘాట్ యుద్ధంలో మానసింహుని నాయకత్వంలో మొగల సైన్యం రాణాప్రతాప సింహుని ఓడించి చిత్తూరును వశపరచుకొనెను.






**మీరు చేయవలసిన పని :**
భారతదేశ మేపులో అక్బర్ జయించిన రాజ్యాలను గుర్తించి వాటి పేర్లను రాయండి.

**ఆలోచించండి :**
మీ వయసులో ఉన్నప్పుడు అక్బర్ పరిపాలన భాధ్యతలు నిర్వహించేడివాడు. నీవు ఒక రాజ్యానికి రాజు అనుకుందాం. ఆ రాజ్యం స్థిరంగా అభివృద్ది చెందే విధంగా ఉండుటకై నీవు ఏం చేస్తావొ ఆలోచించి రాయండి.

ఆ తరువాత అక్బర్ గొప్ప ధనవంతమైన రాజ్యంగా గుర్తింపబడిన గుజరాత్‌ని జయించెను. గుజరాతు రేవు పట్టణాల నుండి అరబ్బు దేశాలు, వివిధ ఐరొపా దేశాలతో వర్తక వ్యాపారాలు జరుగుతుండేవి. అందుచేత రాజధనాగారానికి వాణిజ్య, పన్నుల రూపంలో అధిక ధనం వస్తుండేది. అదే విధంగా బెంగాల్ కూడా వ్యవసాయం, వాణిజ్యం లందు అభివృద్ధి చెంది యుండును. చైనా, ఈశాన్య ఆసియా దేశాలకు చెందిన వర్తకులు వ్యాపారం చేయుటకు వచ్చేవారు. వారు చైనా మట్టిపాత్రలు, మసాలా ద్రవ్యాలు తెచ్చి వాటికి బదులుగా అనేక రకాల బట్టలు కొనుకొని వెళ్ళేవారు. అక్కడ బెంగాల్‌ని వశపరచుకొని అధికంగా లాభం పొందగలిగెను. అక్బర్ క్రీ.శ. **1595** వరకు కాశ్మీర్, సింధూ, ఒడిషా, కాందహర మొదలైన రాజ్యాలను జయించెను. అస్సాం మినహా మొత్తం ఉత్తర భారతదేశమంతా అక్బర్ సామ్రాజ్యంలో అంతర్భాగమై యుండెను.

మధ్యాసియా, పారసీకంలో భారతదేశానికి సుసంపర్కాన్ని నెలకొల్పెను. ఇందుకొసం వర్తక వ్యాపారాలను అభివృద్ధి చేసెను. దీనివల్ల మొగల సామ్రాజ్యపు ఉత్తర సరిహద్దు సురక్షిత ప్రాంతంగా మారిపొయెను. అక్బర్ దక్షిణ భారతదేశంలో ఖందేశ, బెరార, అహమ్మద్ నగర రాజ్యాలలో కొంత భాగం జయించి తన సామ్రాజ్యంలో కలుపుకొనెను.



## అక్బర్ పరిపాలన :

ప్రజాక్షేమమే అక్బర్ పరిపాలనా విధానంగా ఉండెను. పరిపాలనలో రాజే సర్వొన్నతుడు. సైన్యానికి అతడు ముఖ్యుడు. సర్వొన్నత న్యాయమూర్తి. పరిపాలన సక్రమంగా జరుగుటకు, పర్యవేక్షించుటకు, అతడు అనేక మంది రాజొద్యోగులను నియమించెను. వారికి వివిధ విభాగాలను అప్పగించెను. వారిలో దివాన్‌కి ఆర్థిక విభాగం, బక్షీకి సైన్య విభాగం, కజికి చట్టాలు-విచారణ విభాగం, చౌకిదారు సమాచారం, గుఢాచారి విభాగంల భాధ్యతలను నిర్వహించెడివారు.

అక్బర్ తన సామ్రాజ్యాన్ని 15 భాగాలుగా విభజించెను. వీటిని సుభాలు లేక ప్రాదేశికాలు అందురు. ప్రతి సుభాను కొన్ని సర్కారులు (జిల్లా), ప్రతి సర్కారు కొన్ని పరగణాలుగాను విభజించెను. కొన్ని గ్రామాలు మొత్తం ఒక పరగణాగా ఉండెను. సుభాకు ముఖ్య పరిపాలకుడు సుబేదారు. అక్బర్ రెండు పద్ధతులలో పన్నులు వసూలు చేయించేవాడు. ఒకటి భూమి శిస్తు, రెండవది వాణిజ్య పన్ను.

మీ నాన్నగారు ఏఏ పన్నులు చెల్లిస్తున్నారో అడిగి రాయండి.

రాజా తోదరముల్లు అక్బర్ యొక్క రెవిన్యూ మంత్రిగా ఉండెను. తొదరముల్లు భూములను కొలిపించి, వాటిపై రైతులకు అధికారం ఇచ్చెను. సాధారణంగా రైతులు తన ఆదాయంలో 1/3 వంతు పన్నుగా చెల్లించేవారు. ఈ పన్నులను ధాన్య రూపంలో గాని, ధన రూపంలో గాని చెల్లించేడివారు.

**మీకు తెలుసా ?**

మునసబు అన్నది ఒక పదవి దీన్ని ఒక వ్యక్తికి ఇవ్వబడును. అతని ఆధీనంలో కొంత సైన్యం ఉండును.

సైన్యంని శక్తివంతంగా తీర్చిదిద్దుటకై అక్బర్ మునసబుదారీ పద్ధతిని ప్రవేశపెట్టెను. అక్బర్ మునసబుదారులను 33 భాగాలుగా విభజించెను. ప్రతీ మునసబుదారు ఆధీనంలో 5 నుండి 10 వేల మంది వరకు సైనికులు ఉండేవారు.

**ఆలోచించండి :**

అక్బర్ కాలంలో దివాన్ ఆర్థిక విభాగం, ఖాజీ న్యాయ విభాగం లందు ముఖ్యులు. ఈనాడు మన ప్రభుత్వంలో వివిధ భాగాలకు ముఖ్యులెవరొ ఆలోచించి రాయండి.

## అక్బర్ యొక్క మత విధానం :

అక్బర్ తన ఉదారమత విధానం వల్ల చరిత్రలో చిరస్మరణీయుడయ్యెను. అతడు హిందూ, ముస్లిముల మధ్య గల భేద భావాలను తొలగించుటకై అధిక కృషి చేసెను. హిందువులపై గల జిజియా పన్నును, తీర్థయాత్ర పన్నును ఇతడు తొలగించెను. అప్పుడప్పుడు హిందువుల వలే బట్టలు ధరించేవాడు.

**మీకు తెలుసా ?**

దిన్-ఇ-ఇల్లాహీ అనగా స్వర్గం యడల నమ్మకం.

హిందూ పండుగలు, ఉత్సవాలలో పాల్గొనేవాడు. అనేక హిందూ దేవాలయాలను నిర్మించాడు.



ఇబాదత్‌ఖానా

భారతదేశంలో ఒక సార్వజనీన మతాన్ని ప్రతిష్టించాలన్నది అక్బర్ లక్ష్యంగా ఉండేది. అందుచేత అతడు ఫతేపూరసిక్రీ వద్ద "ఇబాదత్ ఖానా" అనే పేరుతో ఒక ప్రార్థనా మందిరాన్ని క్రీ.శ. 1575లో నిర్మించెను. అప్పటకు హిందూ, ముస్లిం, పారశీక, క్రైస్తవ, జైన మతలకు చెందిన పండితులను ఆహ్వానించి మత చర్చలను జరిపించేవాడు. ఈ సర్వమత సారాంసాన్ని గ్రహించి అతడొక కొత్త మతాన్ని సృష్టించాడు. అది దీన్-ఇ-ఇల్లాహి పేరుతో ప్రసిద్ధి గాంచినది. ఈ మతాన్ని స్వీకరించమని అతడు ఎవరినీ బలవంతము చేయలేదు.


## కళలు - సాహిత్యం :

అక్బర్ పరిపాలనా కాలంలో కళలు, సాహిత్య రంగాలు అత్యంత ఉన్నతిని చెందాయి. ఆగ్రా సమీపంలో ఫతేపూరసిక్రీ వద్ద ఒక కొత్త రాజధానిని అక్బర్ నిర్మించెను. అచ్చట ఎర్ర రాతితో ఒక అందమైన రాజభవనం తయారయ్యింది. అచ్చట బులంద దర్వాజ్ అనే పేరు గల ఒక విశాలమైన ప్రవేశ ద్వారం నిర్మించడమయ్యింది.



బులంద దర్వాజ్

అక్బర్ కాలంలో సంస్కృతం, అరబ్బీ పారశీకం, హిందీ భాషలు, సాహిత్యం అభివృద్ధి చెందాయి. పారశీకం లేక పార్శీ రాజభాషగా ఉండేది. అక్బర్ ఆస్థానంలో అనేక మంది పండితులు ఉండేవారు. వారిలో అబుల్ ఫజర్ అక్బర్‌నామా, అయిన్-ఇ-అక్బరీ అనే రెండు చరిత్ర గ్రంథాలను పర్సీ భాషలో రాసెను. రామాయణ, మహాభారతాలు కూడా పర్షీ భాషలోకి అనువరించబడ్డాయి. తులసీదాస్ హిందీలో రామాయణాన్ని రచించెను. అది రామచరిత్ర-మానస్ పేరుతో ప్రసిద్ధి గాంచినది. తాన్‌సేన్ అక్బర్ ఆస్థానంలో గొప్ప సంగీత విద్వాంసుడు. క్రీ.శ. **1605**లో అక్బర్ చనిపొయెను.



## జహంగీర్ (క్రీ.శ. 1605-1627) :

అక్బర్ పరిపాలన ఉత్తమంగా ఉండుటవల్ల సామ్రాజ్యం శక్తివంతంగా, సమృద్ధిగా ఉండెను. అందుచేత అక్బర్ పాలనపైన జహంగీర్, షాజహన్, ఔరంగజేబులు రాజ్య పరిపాలనలో అధిక ఇబ్బందులు ఎదుర్కొలేదు.

అక్బర్ చక్రవర్తి చనిపొయిన తరువాత అతని కుమారుడు జహంగీర్ క్రీ.శ. **1605**లో ఆగ్రా నందు పట్టాభిషిక్తుడు అయ్యాడు. క్రీ.శ. **1611**లో జహంగీర్ నూర్జహాన్‌ని వివాహమాడెను. నూర్జహాన్ గొప్ప అందగత్తె. చాలా తెలివైనది. ఆమె తన సౌందర్యం, గుణం, తెలివితేటల వల్ల జహంగీర్‌ని ప్రభావితం చేసింది. జహంగీర్ విలాసవంతమైన జీవితానికి అలవాటు పడి పరిపాలన యందు అశ్రద్ధ చూపెను. ఆ సమయంలో నూర్జహాన్ పరిపాలనా కార్యక్రమాలు పర్యవేక్షించేది. ప్రభుత్వ ఆదేశం, శాసనాలు పై జహంగీర్ పక్షాన ఆమే సంతకాలు చేసేది. ఆ కాలంనాటి నాణేలపై జహంగీర్‌తో పాటు నూర్జహాన్ పేరు కూడా ఉండేది.

జహంగీర్ బెంగాల్‌లోని తిరుగుబాటులను అణచివేసి అచ్చట తన అధికారాన్ని మరింత శక్తివంతం చేసెను. మేవాడ రాజైన రాణాప్రతాప్ సింహుదు జహంగీర్‌తో సంధి చేసుకొని అతని సార్వభామాధికారాన్ని

స్వీకరించెను. పంజాబ్‌లోని కొండ ప్రాంతాలలో గల కాంగ్రా దుర్గంను ఇతడు వశపరచుకొనెను. దక్షిణాన అహమ్మద్ నగర్ రాజు ఇతని వశమయ్యెను. ఇతడు తన తండ్రివలే రాజపుత్రులతో వివాహ సంబంధాలు పెట్టుకొనెను.

ఇంగ్లాండ్ రాజైన ఒకటవ జేమ్సు తరువాత అయిన సర్‌థామస్‌రొను జహంగీర్ ఆస్థానంనకు పంపించెను. సర్‌థామస్‌తో జహంగీర్‌ను కలసి భారతదేశంలో ఆంగ్లేయుల వ్యాపారం పొందుటకై అనుమతి పొందెను.

రాజకుమారుడైన ఖుర్రుం, షాజహాన్‌లు జహంగీర్ పరిపాలన చివరి సంవత్సరంలో తిరుగుబాటు చేసిరి. క్రీ.శ. **1627**లో జహంగీర్ చక్రవర్తి మరణించెను.

## షాజహాన్ (క్రీ.శ. 1627-1658) :

జహంగీర్ మరణం తరువాత అతని మూడవ కుమారుడైన షాజహాన్ క్రీ.శ. **1627**లో చక్రవర్తి అయ్యెను. ఇతడు **1628**లో బుందేల్‌ఖండ్‌లోని తిరుగుబాటును అణచివేసెను. అధే విధంగా క్రీ.శ. **1629**లో గుజరాత్, దక్షిణాత్య భాధ్యతలు నిర్వహిస్తున్న ఖాన్ జహన్ లోడీ తిరుగుబాటును అణచి వేసెను. ఆ తరువాత బెంగుళూర్ నందు గల పోర్చుగీస్ వారిని అణచి వేసెను.



షాజహాన్

కాందహార దుర్గాన్ని పారశీక రాజు నుండి వశపరుచు కొన్నప్పటికి కొన్ని రోజులు తరువాత దాన్ని కొల్పొయెను. అతడు కాందహార్‌ను వశపరచుకొనుటకై మూడు సార్లు ప్రయత్నించి విఫలమయ్యెను. చివరికతడు అహమ్మద్ నగర్‌ను వశపరచుకొనెను.

బీజపూర్, గొల్కొండ సుల్తాన్లు షాజహాన్‌తో సంధి చేసుకొని అతడి అధికారాన్ని అంగీకరించారు. షాజహాన్ తన కుమారుడైన ఔరంగజేబును దక్షిణాన సుబేదారుగా నియమించెను.

షాజహాన్ పరిపాలనా కాలంలో మొగల కళలు, నిర్మాణ వికాస దశకు చేరుకున్నది. ఆగ్రాలో యమునా నదీ ఒడ్డున గల తాజ్‌మహల్ షాజహన్ భార్య ముంతాజ్ జ్ఞాపకార్ధంగా నిర్మించబడింది. ఈ తాజ్‌మహల్ సౌందర్యం ఈనాటికి పర్యాటకులను కనులపండుగ చేస్తున్నది.



తాజ్‌మహల్

ప్రపంచంలో ఏడు అద్భుతాలలో తాజ్‌మహల్ ఒకటిగా స్థానం సంపాదించుకున్నది. ఇతడు నిర్మించిన మోతీ మసీదు, జమ్మా మసీదు అందమైన శిల్పకళను, నగషీ కళలు కలిగియుండెను. ఇతడు ఢిల్లీలో యమునా నదీ తీరంలో షాజహాన్‌బాద్ అనే నగరాన్ని నిర్మించెను. ఇచ్చట లాల్‌కిల్లా లేక ఎర్రకోట నిర్మాణం జరిగింది. ఈ కోట మధ్యన గల భవనంలో

మోతీమహల్, రంగమహల్, హీరా మహల్, దివాన్-ఇ-ఖాస్, దివాన్-ఇ-అమ్‌లు చెప్పుకోతగ్గవి. చివరకు క్రీ.శ. 1666లో తన 74 సంవత్సరాల వయసులో షాజహాన్ 8 సంవత్సరాలు జైలుశిక్ష అనుభవించి చనిపోయెను.

## ఔరంగజేబు (1658-1707) :

తండ్రి షాజహాన్ బ్రతికి ఉండగానే క్రీ.శ. 1658లో ఔరంగజేబు మొగల చక్రవర్తి అయ్యెను.

### మత విధానం :

ఔరంగజేబు నైష్టిక ముస్లిం. హిందువులపై అతినికి అధిక ద్వేషం ఉండేది. అతడు హిందువులపై జిజియా పన్ను, తీర్థయాత్ర పన్ను విధించెను. రాజపుత్రులను కూడా దూరం చేసుకున్నాడు. శిక్కులపై కూడా దమన కాండ జరిపారు. దీని ఫలితంగా దేశంలో నలు మూలలందు అశాంతి పరిస్థితులు నెలకొన్నాయి. అందుచేత జాట్లు, శిక్కులు, సతనామీలు, బుందేల్, రాజపుత్, మరాఠీలు, ఔరంగజేబు మతాధికార బుద్ధికి హిందూ ద్వేషానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు.



ఔరంగజేబు

### రాజ్యాల విజయం - తిరుగుబాటుల అణచి వేయుట :

ఔరంగజేబు అస్సాం, కుచ్‌బీహార్‌లను జయించెను. వాయువ్య భారతదేశంలో పర్వత ప్రాంతాలలో నివసిస్తున్న కొండజాతి వారి తిరుగుబాటును అణచివేసి, సరిహద్దులో శాంతిని స్థాపించెను. ఇతడు మధురలో జాట్లను, పంజాబ్‌లో సత్‌మాన్లను కఠినంగా అణచి వేసెను. మేవాడ రాజైన జయచంద్రుడు ఔరంగజేబుతో సంధి చేసుకొనెను. కాని దుర్గాదాస్ నాయకత్వంలో మేవాడ రాజపుత్రులు ఔరంగజేబుతో ఘోరంగా యుద్ధం చేసి అతని అధికారాన్ని స్వీకరించెను.


> **మీకు తెలుసా ?**
> ఔరంగజేబు నైష్టిక ముస్లిముడు. అతడు కేవలం ముస్లిములనే ఇష్టపడేవాడు.

శిక్కుల తొమ్మిదవ గురువైన తేద బహదూర్ ఇస్లాం మత స్వీకరణను తిరస్కరించుట వల్ల ఔరంగజేబు అతన్ని హత్య చేసెను. దాని ఫలితంగా శిక్కులు పదవ గురువైన గొవిందుసింగు తన తండ్రి హత్యకు ప్రతికారంగా ఔరంగజేబునకు వ్యతిరేకంగా పోరాటం సాగించెను.

> **ఆలోచించండి :**
> ఒక రాజుకి మతం, రాజ్య పరిపాలన ఈ రెండింటిలో ఏది ముఖ్యం ఏందుచేత ? ఔరంగజేబును దృష్టిలో పెట్టుకొని రాయండి.

శివాజీ నాయకత్వంలో మరాఠీలు దక్షిణాన క్రమంగా శక్తిని పుంజుకున్నారు. కాని అహమ్మద్ నగర్, గొల్కొండ, బీజాపూర్‌లను జయించి ఔరంగజేబు వాటిని మొగల రాజ్యంలో కలుపుకొన్నాడు. భారతదేశ తూర్పు, పడమర లందు పోర్చుగీస్‌వారు, ఆంగ్లేయులు ఉపద్రువాల నుండి ఔరంగజేబు ప్రజలను రక్షించ గలిగెను. అతడు పోర్చుగీస్ సముద్రపు దొంగలను ఓడించి చొట గ్రామాన్ని వశపరచుకొనెను. ఆంగ్ల సముద్రపు దొంగలను కూడా అణచివేసి వారి నుండి ఒకటిన్నర లక్షల రూపాయలను జరిమానా వసూలు చేసెను.

ఔరంగజేబు క్రీ.శ. **1707**లో మరణించెను. అతడు గొప్ప కర్తవ్య పారాయణుడు. ఇతడు మొగల




చక్రవర్తుల వలే విలాసవంతమైన జీవితం గడపలేదు. మిక్కిలి నిరాడంబమైన జీవితాన్ని గడిపాడు.

కింది టేబుల్‌లో క్రీ.శ. **1526** నుండి **1707** వరకు వరుసగా పరిపాలించిన మొగల చక్రవర్తుల

పేర్లను, పరిపాలించిన కాలమును రాయండి.

| పేరు | కాలం |
|---|---|
| | |
| | |

### మొగల పాలకులకు ఇతర పాలకులతో గల సంబంధాలు :

మొగలులు గొప్ప సామర్థ్యం కలవారు. భారతదేశంలో తమ అధికారాన్ని అంగీకరించని రాజులందరితో వీరు యుద్ధం చేసారు. అందుచేతనే భారతదేశంలోని అనేకమంది వీరితో సంధీ చేసుకొనేవారు. అటువంటి వారిలో రాజపుత్రులు ముందుండేవారు. అనేకమంది రాజపుత్రులు తమ కన్యలను మొగల కుటుంబాలలో వివాహాలు జరిపి, మొగలుల ఆస్థానంలో ఉన్నత పదవులు నిర్వహించేవారు. అటువంటి వారిలో జహంగీర్ తల్లి అంబర (జయపూర్) రాజకుటుంబానికి చెందిన రాజపుత్ర కన్య. షాజహాన్ తల్లి రాఠోర్ రాజకుమారి. ఆమె తండ్రి మార్వాడ (జోద్‌పూర్) పాలకుడు.

శిశోదయ రాజపుత్రులు మొగల సార్వభౌమాధికారాన్ని అంగీకరించలేదు. మొగలుల వీరిని ఓడించారు. కాని వారిని తగిన విధంగా గౌరవించి వారి భూభాగాన్ని వారికి ఇచ్చి వేశాడు. శత్రువు రాజులు ఓడిపోయినప్పటికి మొగలులు వారిని సమ్మానరహితంగా చూడలేదు. దీనివల్ల అనేకమంది రాజపుత్ర రాజులపై మొగల పాలకుల ప్రభావం అధికంగా ఉండేది. కాని ఔరంగజేబు కాలంలో అతడు శివాజీని అవమానించుట వల్ల దాని చెడు ప్రభావం మొగల సామ్రాజ్యంపై పడింది.

> **ఆలోచించండి :**
> ఒక రాజు పొరుగు రాజులతో ఎలాంటి సంబంధాలు కలిగి ఉండాలను కుంటున్నారో రాయడి.

### మొగలుల పరిపాలన :

మొగలుల భారతదేశంలో విశాల సామ్రాజ్యం స్థాపించుటే కాదు. చక్కని పరిపాలనా విధానాలను ప్రవేశపెట్టారు. మంచి పరిపాలకునిగా అక్బర్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాడు.

అక్బర్ పరిపాలనా విధానం కేంద్రీయ రాజనీతి పరిపాలనలో రాజు సర్వాధికారి. సైన్యావాహినిలో ముఖ్యుడు. సర్వోన్నత న్యాయమూర్తి పరిపాలనలో సలహ లిచ్చుటకై ఒక మంత్రిమండలి, ఇతర రాజోద్యోగులు ఉండేవారు.

మంచి పరిపాలన కొరకు అక్బర్ తన సామ్రాజ్యాన్ని **15** సుబాలుగా విభజించెను. ఒక్కొక్క సుబాకు ఒక్కొక్క సుబేదారుని నియమించెను. అతని ఆధీనంలో అనేక మంది రాజోద్యోగులు పని చేస్తుండేవారు. ఒక్కొక్క సుబాన్ని కొన్ని సర్కారులయిన లేక జిల్లాలుగా విభజించెను. ఒక్కొక్క సర్కారు పరిపాలన భాద్యతలు నలుగురు రాజోద్యోగులు నిర్వహించేవారు. ఒక్కొక్క సర్కారుని కొన్ని పరిగణాలుగా విభజించెను. ప్రతీ పరగణా పరిపాలనా భాద్యతలు నలుగురు రాజోద్యోగులు ఆధీనంలో ఉండెను. కొన్ని గ్రామాలు కలసి ఒక పరగణాగా ఉండెను.

సైనిక పరిపాలన లేక మునసబ్‌దారీ పద్ధతిని అక్బర్ ప్రవేశపెట్టెను.

అక్బర్ కాలంలో హిందువులపై గల తీర్థయాత్ర పన్ను, జిజియా పన్ను తొలగించెను. భూమిశిస్తూ దేశంలో అత్యధిక ఆధాయంగా ఉండేది. పంటలో **1/3**వ వంతు పన్నుగా వసూలు చేసేవారు.

> **ఆలోచించండి :**
> మొగలుల పరిపాలనా పద్ధతులకు ఈనాటి మత పరిపాలనా పద్ధతులకు గల పోలికలను రాయండి.

అక్బర్ న్యాయ వ్యవస్థ కూడా ఉన్నతంగా ఉండెను. హిందువులను విచారించుటకై హిందూ న్యాయమూర్తులనే నియమించెను.

> **మీకు తెలుసా ?**
> అక్బర్ జహంగీర్ పరిపాలనా కాలంలో ధనవంతులు, బీదవారు, బలవంతులు, బలహీనులు అందరూ ఒకే విధమైన న్యాయాన్ని పొందేడివారు.

### మొగలుల మత విధానం :

మొగల చక్రవర్తులు ఇస్లాం మతస్థులైనప్పటికీ ఔరంగజేబు తప్ప మిగిలిన వారంత ఉదారమత విధానం కలిగియుండిరి. భారతదశంలోని ప్రజలు మత విశ్వాసాలను వీరు గౌరవించేడివారు. వీరి కాలంలో భారతదేశంలో శైవం, వైష్ణవం, శిక్కు, ఇస్లామి, క్రైస్తవం, జైన, జెరొష్టర మతాలు ఉండేవి. అన్ని మతాలకు చెందిన ప్రజలు మధ్య మంచి సంబంధాలు ఉండేవి.

మొగల చక్రవర్తులలో అక్బర్ గొప్పవాడు. అతడు "దిన్-ఇ-ఇల్లాహీ" మతాన్ని స్థాపించెను. ప్రతి మతంతో అనురాగం కలిగియుండి ఒక సర్వ భారతీయ జాతిని ఏర్పరచుట అక్బరు అభిమతమై యుండెను. హిందువులపై హీనంగా ఉన్న తీర్థయాత్ర పన్ను, జిజియా పన్నును అక్బర్ తొలిగించెను. అన్ని మతాలకు చెందిన ప్రజలకు సమాన సదుపాయాలు కలిగించెను.

> మొగలుల మత విధానంలో మీకు ఏది నచ్చిందో రాయండి.

కాని ఔరంగజేబు పాలనా కాలంలో హిందువులకు ఎటువంటి ఉన్నత పదవులు ఇవ్వలేదు. ఇతని హిందూ వ్యతిరేక విధానం వల్ల మొగల సామ్రాజ్య పతనం ప్రారంభమయ్యింది.

### మొగలుల కాలంలో ప్రజలు సామాజిక-ఆర్థిక స్థితిగతులు :

మొగలుల పరిపాలనలో చక్రవర్తి సమాజంలో ప్రథమ పౌరుడు. మహారాణి సమాజంలో ప్రథమ మహిళగా పరిగణించేవారు. ఆ కాలం నాటి ముస్లిం సమాజం నాలుగు తరగతులుగా విభజింపబడి యుండేది. చక్రవర్తి తరువాత సమాజంలో సామంతుల తరగతి, మధ్య తరగతి, కింది తరగతులుగా ప్రజలు విభజన ఉండేది. సామాంత వర్గం ప్రజల విలాస జీవితాన్ని గడిపేవారు. మధ్య తరగతికి చెందిన ప్రజలు వ్యాపారాలు, లేఖకులు, వైద్యులు, కళాకారులు మొదలైన వృత్తివారుగా ఉండేవారు. కింది తరగతి ప్రజలు వ్యవసాయం, నేత, కూలి పనులు, బంగారం పనులు మొదలైన వాటిని చేసేవారు. వీరి పరిస్థితి మిక్కిలి భాధాకరంగా ఉండేది. సుల్తానుల పరిపాలనలో వలే మొగలుల పరిపాలన కాలంలో కూడా బానిస విధానం ఉండేది.

ముస్లిముల అన్నం, రొట్టెలు, వివిధ రకాల మాంసం తినేవారు. బిరియాని, కచంబర్ (సల్లాడ్) వీరికి ప్రియమైన భోజనం. వీరు యాపిల్, ద్రాక్ష మొదలైన పండ్లను తినేడివారు. వీటిని సర్బత్తుగా త్రాగేవారు. హిందువులకు ప్రీతి భోజనం ఖిచడి. ఉత్తర భారతదేశంలో హిందువుల ముఖ్య ఆహారం రొట్టె. పండుగలు, ఉత్సవాలు సందర్భాలలో హిందువులు పూరీ, లడ్డు, పాయసం మొదలైన వాటిని వండేవారు.

> **ఆలోచించండి :**
> మొగలుల కాలంలో సమాజంలో ప్రజలు వివిధ తరగతులుగా ఉన్నట్టే ఇప్పుడు మన సమాజంలో ఉన్నారా ?

మొగల యుగంలో చక్రవర్తులు, సామాంతులు, నౌకవిహారం, వేట, కుస్తీ, గుర్రపు స్వారీ, ధనుర్విద్యా ప్రయోగం మొదలైన ప్రదర్శనల ద్వారా వినోదాన్ని పొందేవారు. సామాన్య ముస్లిములు చతరంజి, గాలిపటాలు ఏగురవేత, పావురాలు ఏగురవేయుట, కొళ్ళ పందాలు మొదలైన వాటి ద్వారా వినోదం పొందుచుండిరి. ఈ సమయంలో హిందువులు మల్లయుద్ధం, కుస్తి, వేట మొదలైన వాటి ద్వారా వినోదాన్ని పొందేవారు. వీటితో పాటు డైస్‌బోర్డు, వాద్యాలు, రామలీల, కృష్ణలీల మొదలైన వినోద కార్యక్రమాలు ఉండేవి.

అప్పటి ముస్లింల ప్రియమైన భోజనం, ప్రస్తుత ముస్లింల ప్రియమైన భోజనంలో తేడా ఆలొచించి రాయండి.

ముస్లింలు మొహరం, ఈద్ పండగలను, హిందువులు జన్మదినం, నామకరణ, తలనీనాలు తీయుట, రక్షాబంధనం, జన్మాష్టమి, దీపావళి, శివరాత్రి, రామనవమి వంటి పర్వదినాలను జరుపుకొనేవారు.

మొగలుల కాలంలో ముస్లింలు బడి చదువులు తర్వాత మద్రాస్‌లో చదువుకొనేవారు. హిందువులు ప్రాథమిక విద్యాలయాలు, టొల్ విద్యాలయాలు వంటి పాఠశాలలో చదువుకొనేవారు. వీరు ఉన్నత విద్య కొరకు శిక్ష కేంద్రాలకు వెల్లెడివారు.

మొగలుల కాలంలో హిందూ, ముస్లిం స్త్రీలు ధరించిన వస్త్రాలు, ఆభరణాలకు ఈనాడు వారు ధరిస్తున్న వాటి మధ్య గల భేధాలను రాయండి.

## సాహిత్యం-కళలు-నిర్మాణ రంగాల వికాసం :

మొగలుల పరిపాలనా కాలంలో పార్సీ, ఆరబ్బీ, ఉర్దూ, హిందీ భాషలు, సాహిత్యం విశేష ఉన్నతి స్థితిలో ఉండెను. మొగలుల ఆస్థానంలో అనేక మంది మహా కవులు, పండితులు, విద్యావేత్తలు ఉండేవారు. అక్బర్ నిరక్షరుడు (చదువు రానివాడు) అయినప్పటికి గొప్ప సాహిత్యభిలాష గలవాడు. బాబరు, హుమయూన్, జహంగీర్, ఔరంగజేబు వారి ఆత్మకథలు రాయుట ద్వారా మొగల యుగంలో సాహిత్యాన్ని పోషించ గలిగారు. కబీరు, తులసీదాస్ రాసిన గ్రంథాలు ప్రజానురంజక మయ్యాయి. అంధకవి (గుడ్డి కవి) సూరదాసు 'సురసాగర' అనే గ్రంథాన్ని రాసెను. రసఖాన్ యొక్క భక్తి గీతాలలో "ప్రేమవాటిక" ప్రసిద్ధి గాంచినది. అనేక ప్రాచీన హిందూ గ్రంథాలు ఈ కాలంలో పర్షీ భాషలోకి అనువదించ బడ్డాయి. సాహిత్యం ద్వారా హిందూ-ముస్లిం సంస్కృతిలో సమన్వయం ఏర్పడింది.

## కళలు - నిర్మాణం :

మొగలుల యుగంలో కళలు-నిర్మాణ రంగం భారతదేశ మందే కాదు ప్రపంచమంతటా వికాసం పొందింది. మొగల వంశంలో ప్రజారంజకమైన పరిపాలకుడు అక్బరు, షాజహాన్‌ల పోషణలో ఈ సమయ మందు కళలు, నిర్మాణ శైలిలు అభివృద్ధి చెందాయి. షాజహాన్ పరిపాలనా కాలంలో కళలు, నిర్మాణ రంగం స్వర్ణ యుగంగా కీర్తి గాంచింది.

మొగల చక్రవర్తులు లెక్కలేనంత ధనాన్ని ఖర్చు చేసి శిల్పకళా పరిపూర్ణమైన మనోహర రాజభవనాలు, కోటలు, దుర్గాలు, మసీదులు, సమాదులు, సౌధాలు నిర్మించారు. అక్బర్ కాలంలో ఆగ్రాదుర్గం ఫతేపూర్ సిక్రిలో రాజభవనం మొదలైనవి ఎర్ర రాతితో నిర్మించారు. కాని షాజహాన్ కాలంలో పాలరాయి వినియోగించడ మయ్యింది. యమునా నదీ తీరంలో గల తాజ్‌మహల్ షాజహాన్ యొక్క అద్వితీయ కీర్తి. అతని ఇతర కీర్తి చిహ్నాలలో మోతీ మసీదు, లాల్‌కిల్లా, జుమా మసీదు మొదలైనవి ప్రధానమైనవి. ఇవన్నీ ఇస్లామి-భారతీయ కళల మిశ్రమ శైలిలో నిర్మించబడ్డాయి. ఇది కాకుండా వజ్రవైడుర్యాలతో నిర్మించిన నెమలి సింహాసనం ప్రపంచ ప్రసిద్ధి గాంచినది. దీన్ని షాజహాన్ నిర్మించెను.

> మొగలుల కీర్తి చిహ్నాల జాబితాని రాయండి. వాటిలో ఇప్పుడు ఏవి ఉన్నాయో తెలుసుకొని రాయండి.

జహంగీర్ కాలంలో చిత్రకళ అభివృద్ధి చెందింది. జహంగీర్‌ను సర్‌ధామస్‌రొ కలియుట వల్ల ఐరొపా చిత్రకళ యడల జహంగీర్ ఆకర్షితుడయ్యెను. బిసన్‌దాస్ అతని ఆస్థానంలో గల గొప్ప చిత్రకారుడు.

### మనం ఏం నేర్చుకున్నాం ?

- తుగ్లక్ వంశం పతనమైన తరువాత భారతదేశంలో సుల్తాన్ల పరిపాలన బలహీనమై పొయింది.
- బాబర్ మొదటి పానిపట్టు యుద్ధంలో ఇబ్రహీంలోడీని ఓడించి భారతదేశంలో మొగల పరిపాలనని పునాది వేసెను.
- బాబరు తరువాత హుమాయన్, అక్బర్, జహంగీర్, షాజహన్, ఔరంగజేబులు ఢీల్లీ సింహాసనాన్ని అధిరోహించెను.
- మొగల చక్రవర్తులలో అక్బర్ సర్వశ్రేష్టుడు.
- అక్బర్ అన్ని మతాల సారాన్ని గ్రహించి "దిన్-ఇ-ఇల్లాహీ" అనే కొత్త మతాన్ని స్థాపించెను.
- షాజహాన్ తాజ్‌మహల్ నిర్మించెను. మొగల చక్రవర్తుల అనేక మసీదులు, దుర్గాలు నిర్మించారు.
- చక్కని పరిపాలనకై అక్బర్ వివిధ రకాల పాలనా వ్యవస్థను ప్రవేశపెట్టెను. వీరి కాలంలో కళలు-నిర్మాణంలకు స్వర్ణయుగం అందురు.

## ప్రశ్నలు

**1. కింది ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి.**

క) తుగ్లక్ వంశం పతనమైపోయిన తరువాత సుల్తాన్ల పరిపాలన బలహీనమై పోవుటకై కారణాలేవి ?

ఖ) భారతదేశంలో మొగల సామ్రాజ్య స్థాపనకు బాబరు పునాది వేసెనని ఎలా చెప్పగలరు ?

గ) హుమాయూన్ ఎదుర్కొన్న విపత్తులు ఏవి ?

ఘ) శేర్‌ఖాన్ (షర్షా) హుమాయూన్‌ని కలిగించిన ఇబ్బందులేవి ?

ఙ) అక్బర్ మొగల సామ్రాజ్యాన్ని శక్తివంతంగా ఎలా చేయగలిగాడు ?

చ) హల్దీ ఘాట్ యుద్ధం ఎప్పుడు జరిగింది ? దాని ఫలితాలేవి ?

ఛ) అక్బర్ ఉదార మత విధానాన్ని ఎందుకు అవలంభించెను ?

జ) నూర్జహన్ ఎవరు ? జహంగీర్ పరిపాలనా కాలంలో ఆమే పాత్ర ఎట్టిది ?

ఝ) షాజహన్ సాఫల్య కీర్తి చిహ్నాలు ఏవి ?

ఞ) ఔరంగజేబు హిందువులు యడల ఎట్టి మనోభావం కలిగియుండెను ?

ట) మొగల పాలకుల ఇతర పాలకులతో ఎటువంటి సంబంధాలు కలిగియుండిరి ?

ఠ) మొగలుల మత విధానం ఎట్లుండెను ?

డ) మొగలుల పరిపాలనా కాలంలో ప్రజల సామాజిక-ఆర్థిక పరిస్థితులు ఎట్లుండెను ?

ఢ) మొగలుల పాలనలో భాషలు-సాహిత్యం ఎట్లు ఉన్నతి చెందింది ?

ణ) మొగలుల కాలం కళలు-నిర్మాణంకి స్వర్ణయుగం అనుటకు కారణాలేవి ?

**2. ప్రతీ ప్రశ్న దిగువున గల సమాధానాలలో సరైన దాని ప్రక్కన (✓) గుర్తును ఉంచండి.**

క) బాబరు తండ్రి పేరు ఏమిటి ?

శేరుఖాన్ ( ), ఉమర్‌శేఖ్ మిర్జా ( ), శేఖ్‌ఉమర్ మిర్జా ( ), శేఖ్‌మీర్జా ( )

ఖ) ఘర్ఘరా యుద్ధం ఎప్పుడు జరిగింది ?

1529 ( ), 1530 ( ), 1531 ( ), 1532 ( )

గ) పారశీకం యొక్క ప్రస్తుత పేరేమిటి ?

ఇరాక్ ( ), కువైట్ ( ), సౌధీ అరేభియా ( ), ఇరాన్ ( )

ఘ) అక్బర్ సంరక్షకుడు ఎవరు ?

బైరాంఖాన్ ( ), ఛోటాఖాన్ ( ), బడేఖాన్ ( ), ఉమర్‌ఖాన్ ( )

ఙ) అక్బర్ తన సామ్రాజ్యాన్ని ఎన్ని సుబాలుగా విభజించెను.

12 ( ), 13 ( ), 14 ( ), 15 ( )

చ) అక్బర్ జ్యేష్ఠ పుత్రుని పేరేమిటి ?

అలిమ్ ( ), సలిమ్ ( ), ఖురమ్ ( ), హలీమ్ ( )

ఛ) మొగలుల పాలనలో కొన్ని గ్రామాలను కలిపి దేనిగా పిలవబడేది ?

జిల్లా ( ), రాజ్యం ( ), పరగణా ( ), దేశం ( )

జ) అంధకవి సూరదాస్ రాసిన గ్రంథం ఏది ?

సురసాగర్ ( ), అమృతసాగర్ ( ), రామచరిత మానస ( ), ప్రేమ వాటిక ( )

ఝ) ఫతేపూర్ సిక్రి రాజభవనం ఏ రాయితో కట్టబడినది ?

నల్లరాయి ( ), ఎర్రరాయి ( ), పాలరాయి ( ), సుద్దరాయి ( )

**3. తప్పులుంటే సరిదిద్ది రాయండి.**

క) బాబర్ ఛెంగీజ్‌ఖాన్ వంశానికి చెందినవాడు.

ఖ) హుమయూన్ మహమ్మద్‌షాను ఓడించి గుజరాతు, మాల్వాలను వశపరచుకొనెను.

గ) మానసింహుని నాయకత్వంలో మొగలుల హల్దీఘాట్ యుద్ధంలో రాణా రతనను ఓడించిరి.

ఘ) బీర్‌బల్ అక్బర్ ఆస్థానంలో ఒక గొప్ప సంగీత విద్వాంసుడు.

ఙ) లాల్‌కిల్లా అక్బర్ ప్రతిష్టించెను.

చ) ఔరంగజేబు శిక్కుల తొమ్మిదవ గురువైన గురుగోవింద్ సింగ్‌ను హత్య చేయించెను.

ఛ) మేవాడ ఈనాటి పేరు జయపూర్.

జ) అక్బర్ పంటలో 1/4వ వంతు పన్నుగా వసూలు చేసేవాడు.

ఝ) మొగలుల పాలనలో ముస్లిం సమాజం 5 భాగాలుగా ఉండెను.

ఞ) రోముఖాన్ సురసాగర గ్రంథాన్ని రాసెను.

**4. జత చేసి రాయండి.**

| **'క' స్తంభం** | **'ఖ' స్తంభం** |
|---|---|
| క్రీ.శ. 1530 | అక్బర్ ఇబాదత్‌ఖానా నిర్మించెను |
| క్రీ.శ. 1575 | జహంగీరు సింహాసనం అధిరోహించెను |
| క్రీ.శ. 1605 | షాజహన్ చనిపోయెను |
| క్రీ.శ. 1666 | ఔరంగజేబు సింహాసనానికి వచ్చెను. |
| క్రీ.శ. 1658 | హుమాయున్ సింహాసన అదిరోహణ |
| | అక్బర్ మరణం |

**మీరు చేయవలసిన పని :**

వివిధ చారిత్రక చిహ్నాల ఫొటోలను సంపాదించి అల్బమ్ తయారు చేయండి.

## నాల్గవ అధ్యాయం

# ఐరోపా దేశీయుల భారతదేశ ఆగమనం

### భారతదేశానికి నీటిమార్గం కనుగొనుట :

పదిహేనవ శతాబ్దంలో ఐరోపా దేశీయులు భారతదేశానికి నీటిమార్గం కనుగొన్నారు. అతి ప్రాచీనకాలం నుండి ఐరోపా దేశీయులు భారతదేశంలో వర్తక వ్యాపారాలు చేస్తుండేవారు. పట్టువస్త్రాలు, లవంగాలు, మిరియాలు మొదలైన సుగంధ (మసాల) ద్రవ్యాలు, వజ్రాలు, ఏనుగు దంతాలు మొదలైన విలువైన సామాన్లు ఐరోపా దేశీయులుకి ఎంతో ప్రీతి పాత్రమగుట వల్ల ఇవి అధిక పరిమాణంలో భారతదేశం నుండి ఐరోపా దేశాలకు ఎగుమతి అయ్యేవి.

పదమూడవ శతాబ్దంలో ఇటలీ నుండి మార్కొపోలో అనే ఒక సాహసవంతుడైన యువకుడు ఆసియాలో పర్యటించెను. అతడు స్వదేశానికి వెళ్ళిన తర్వాత భారతదేశం వజ్రాలు, రత్నాలు, వస్త్రాలు, ఇతర శ్రేష్ఠమైన వస్తువులకి నిలువయై ఉన్నదని ప్రజలకు తెలియజేసెను.

> **మీకు తెలుసా ?**
>
> మొదటి శతాబ్దంలో రోమ్‌లను పరిపాలించిన అగస్టస్ పరిపాలనా కాలంలో రోములో భారతదేశానికి వర్తక వ్యాపార సంబంధాలు ఉండేవి.

అతడు భారతదేశంలో చూసినవాటి అన్నింటిని తన యాత్రా వివరణ గ్రంథంలో రాసాడు. ఆ గ్రంథం ద్వారా అనేకమంది ఐరోపా దేశీయులు భారతదేశం గూర్చి తెలుసుకొని భారతదేశానికి వచ్చుటకై సిద్ధమయ్యారు. కాని ఆ రోజులలో ఐరోపా నుండి భారతదేశానికి వచ్చుటకై సరైన మార్గం లేకుండెను. అందుచేత భారతదేశంలో తయారయ్యే వస్తువులకు కాబుల్, ఆఫ్ఘనిస్థాన్, పారశీకం, కానిస్టాంట్, నోపిల్ మొదలైన దేశాల మీదుగా చుట్టూ తిరిగి ఐరోపా చేరుకొనేవారు. వస్తువుల రవాణా ఖర్చులు అధికమై పోయేవి. దీనివల్ల వస్తువులు ధరలు కూడా పెరిగిపోయేది. ఈ విధంగా ఐరోపా దేశాలలో భారతదేశానికి వర్తక వ్యాపారాలు జరుగుతుండేవి.



**16**వ శతాబ్దానికి చెందిన ఓడ నమూనా

పదిహేనవ శతాబ్దం మధ్యకాలం (క్రీ.శ. **1453**)లో అటొమాన్ తురష్కులు ఒక సామ్రాజ్యాన్ని స్థాపించి కానిస్టాంట్ నొపిల్‌లు వశపరచుకొన్నారు. దీనివల్ల ఈ మార్గం గుండా భారతదేశం నుండి ఐరోపా దేశాలకు వస్తువుల ఎగుమతి ఆగిపోయింది. దీనివల్ల భారతదేశంలో ఐరోపా దేశాల వర్తక వ్యాపారాలు ఆగిపోయాయి. ఐరోపా దేశీయులు ప్రయత్నాలు ప్రారంభించారు. చివరకు ఇది కార్యరూపం దాల్చి పదిహేనవ శతాబ్దంలో ఐరొపా నుండి భారతదేశానికి నీటిమార్గం కనుగొనడమయ్యింది.

> మీ ప్రాంతం నుండి ఏఏ వస్తువులు ఏఏ ప్రాంతాలకు పంపిస్తున్నారు. నీటిమార్గంలో ఎగుమతులు, దిగుమతులు అధిక సదుపాయంగా ఉండుటకు కారణాలను స్నేహితులతో ఆలొచించి రాయండి.

## పోర్చుగీస్‌వారు భారతదేశానికి వచ్చుట :

ఐరోపా దేశాల నుండి భారతదేశానికి నీటిమార్గం కనుగొనుటలో పోర్చుగీస్‌వారు మొదటివారు. దీని కొరకు అనేకమంది పోర్చుగీస్ నావికులు అవిచ్ఛిన్నంగా ప్రయత్నించారు. వారిలో బర్తలొమియో డయోజ్ అనే పోర్చుగీస్ నావికుడు ఆఫ్రికా తీరం నుండి యాత్రను ప్రారంభించి ఉత్తమాశ అగ్రం వరకు చేరుకొనెను. ఆ తరువాత పోర్చుగీసు ప్రభుత్వ ఉద్యోగి అయిన కొలంబస్ భారతదేశానికి నీటిమార్గం కనుగొనుటకై ప్రయత్నించెను. కాని అతడు సముద్ర ప్రయాణం చేసి భారతదేశానికి చేరుకొకుండా అమెరికాను చేరుకొనెను. అప్పటికి ఆరు సంవత్సరాలు తర్వాత వాస్కొడిగామా అనే పోర్చుగీసు నావికుడు భారతదేశానికి నీటిమార్గం కనుగొనుటకై ప్రయత్నించెను.



వాస్కొడిగామా

భారతదేశానికి నీటిమార్గం కనుగొనుటకై వాస్కొడిగామా మూడు పడవలలో పోర్చుగల్ నుండి బయలుదేరెను. అతడు అట్లాంటిక్ మహాసముద్రం మీదుగా పడవలను నడిపించుకొని ఆఫ్రికా ఖండం దక్షిణ సరిహద్దులో ఉన్న ఉత్తమాశ అగ్రమును చేరుకొనెను. తరువాత హిందూ మహాసముద్రం మీదుగా ప్రయాణం చేసి క్రీ.శ. **1498**లో భారతదేశ పడమర తీరమందు గల కాలికట్ అనే ప్రదేశానికి చేరుకొనెను. దీని ఫలితంగా భారతదేశానికి నీటిమార్గం కనుగొనుట జరిగింది.




ఆ సమయంలో కాలికట్‌ను జామెరిను అనే హిందూ రాజు పరిపాలించుచుండెను. అతడు వాస్కొడిగామాకు ఆతిథ్యమిచ్చి స్నేహభావాన్ని ప్రదర్శించెను. వాస్కొడిగామా వ్యాపారం చేసుకొనుటకై జామెరిన్ అనుమతి ఇచ్చెను. వాస్కొడిగామా నీటిమార్గం ఫలించింది. దీని ఫలితంగా భారతదేశం-ఐరొపా దేశాల మధ్య వర్తక వ్యాపారాలు అధికం కాసాగాయి.

> ఒకవేళ మీరు వాస్కొడిగామాతో సముద్ర మార్గంలో ప్రయాణం చేసియుండి నట్లైతే మీతో ఏమేమి తీసుకొని పోయెడివారో స్నేహితులతో ఆలొచించి రాయండి.

మేపును చూసి వాస్కోడిగామా ఏ మార్గం ద్వారా భారతదేశానికి వచ్చెనో గుర్తించి వాటి పేర్లను రాయండి.

## పోర్చుగీస్ :

వాస్కోడిగామా కాలికట్ నందు 6 నెలల నుండి అనేక మసాలా పదార్థాలను పడవలలో నింపి పోర్చుగీస్‌నకు తిరిగి ప్రయాణమై క్రీ.శ. 1499లో లిస్‌బన్ చేరుకొనెను. అతడు పోర్చుగల్ రాజు స్థానంలో భారతదేశ వస్తువుల అవసరం ఐరొపాలో ఎంత అధికంగా ఉన్నదొ తెలియపరిచెను. దానివల్ల భారతదేశంలో వర్తక వ్యాపారాలు చేయుటకై పోర్చుగీస్‌వారు ఉత్సాహాన్ని ప్రయత్నించారు. ఫలితంగా క్రీ.శ. 1500లో మార్చి నెలలో పెడ్రెల్ వారెజ్ కాబ్రెల్ అనే నావికుడు 13 వాణిజ్య పడవలలో లిస్‌లున్ నుండి బయలుదేరి భారతదేశం దిశగా నీటిమార్గంలో ప్రయాణం చేసి సెప్టెంబర్ నెలలో భారతదేశానికి చేరుకొనెను. కాని జామెరిన్ రాజుతో అతనికి అభిప్రాయ భేదాల వచ్చుటవల్ల అతడు కాలికట్‌ను విడిచిపెట్టి కొచ్చిన్‌లో నివాసం ఏర్పాటు చేసెను.

క్రీ.శ. 1502లో వాస్కోడిగామా తిరిగి కాలికట్‌ను చేరుకొనెను. జామెరిన్ అనుమతిని పొంది కాలికట్‌లో ఒక వ్యాపార కేంద్రాన్ని నిర్మించెను. క్రీ.శ. 1500 నుండి 1505 వరకు పోర్చుగీస్‌లకు అరబ్బులకు మధ్య యుద్ధం జరిగింది. చివరికి ఆరబ్బు వర్తకుల ప్రభావం తగ్గిపోయింది. మాళవా తీరప్రాంతంలో పోర్చుగీస్‌వారి ప్రాధాన్యత పెరిగిపొయింది.

**మీకు తెలుసా ?**

వాస్కోడిగామా సముద్ర మార్గంలో పోర్చుగల్ రాజధాని ఇస్‌బన్‌ను చేరుకొనే సమయానికి నాలుగు పడవలను, 170 మంది ప్రయాణీకులను కొల్పోయెను. అతనితో పాటు కేవలం 54 మంది మాత్రమే స్వదేశానికి చేరుకొగలిగారు.

**మీకు తెలుసా ?**

- భారతదేశంలో పోర్చుగీస్ గవర్నర్లు మూడేసి సంవత్సరాలు కొరకు నియమితులయ్యేవారు.
- ఫ్రాన్సిస్కోడి అల్మీడా పోర్చుగీస్‌వారి మొదటి గవర్నరు.
- అల్బుకర్క్‌నకు పోర్చుగీస్ చరిత్రలో శైవు స్థానం ఇవ్వడం జరిగింది.
- పోర్చుగీస్ వారి బలహీన పరిపాలన, దొషపురితమైన వాణిజ్య వ్యవస్థ, హిందూ ముస్లింల యడల వారి మనోభావాలు, పరస్పర అంతఃకలహాలు, ఐరొపా రాజకీయ సంఘటనలు వారి విఫలతకు కారణమయ్యాయి.

పోర్చుగీస్ వారికి ఆరబ్బు వారికి మధ్య ఏఏ కారణాలవల్ల పోరాటం జరిగి ఉంటుందో ఆలొచించి రాయండి.

తరువాత కాలంలో పోర్చుగీస్‌వారి వ్యాపార కేంద్రాలు పర్యవేక్షణకై పోర్చుగీస్ రాజు గవర్నర్లను నియమించెను. భారతదేశంలో నియమితుడైన పోర్చుగీస్ గవర్నర్లలో అల్బుకర్క్ ప్రసిద్ధి గాంచెను. అతడు బీజాపూర్ సుల్తాన్ నుండి గొవా ఓడరేవును పొందగలిగెను. తరువాత కాలంలో వచ్చిన గవర్నర్ల కాలంలో దయ్యూ, డామ్, సలసేలు బేసిన్ బొంబాయి, బెంగాల్ నందలి హుగ్లీ మొదలైన స్థానాలు వీరి వశమయ్యాయి. వీరు సుమారు **100** సంవత్సరాలు భారతదేశంలో వర్తక వ్యాపారాలను విస్తరింపజేశారు. కాని పద్దెనిమిదవ శతాబ్దం నాటికి భారతదేశ వ్యాపార రంగంలో పోర్చుగీసువారి వ్యాపార ప్రభావం కనుమరుగైపోయింది.

అల్బుకర్క్ పోర్చుగీస్ వారి వ్యాపారభివృద్ధికై ఏఏ చర్యలు తీసుకొనెనో ఇతరులతో ఆలోచించి రాయండి.

## దచ్చివారు :

పదహారవ శతాబ్దం చివరి కాలంలో హాలెండ్ దేశానికి చెందిన దచ్చివారు భారతదేశంలో వ్యాపారం చేయుటకై వచ్చారు. క్రీ.శ. **1602**లో వారు దచ్చి ఈస్టిండియా కంపెని అనే పేరుతో ఒక వ్యాపార సంస్థను ఏర్పాటు చేసారు. భారతదేశం, తూర్పు ఆసియా నుండి గరమసాలాను దిగుమతి చేసుకొనుట వారి ప్రధాన ఉద్దేశం. దచ్చివారు పోర్చుగీసు వారిని ఓడించి వారి ఆధీనంలో ఉన్న అనేక ప్రాంతాలను వశపరచుకొన్నారు. వీరు గుజరాత్, కొరమండలం తీరంలోని బెంగాల్, బీహారు మొదలైన ప్రాంతాలలో వ్యాపార కేంద్రాలను నిర్మించారు. వాటికి తోడు మచిలీపట్నం, సూరత్, కాసిమ్ బజారు, కొచ్చిన్, బాలేశ్వర్ మొదలైన ప్రదేశాలలో వర్తక కేంద్రాలను స్థాపించారు. భారతదేశానికి ఆంగ్లేయులు వచ్చిన తరువాత దచ్చివారి పరిస్థితులు ఎందురీతకు గురయ్యాయి. చివరకు వీరు ఆంగ్లేయులు, ఫ్రెంచివారిని ఎదుర్కొలేక భారతదేశాన్ని విడిచిపెట్టి వెళ్లిపొయారు. తరువాత వారు జావా, సుమత్రా, మలేషియా దీవులందు వర్తక వ్యాపారాలు చేసారు. వీరు కాకుండా డెన్మార్కునకు చెందిన దినామార్లు, బెంగాల్ నుండి శ్రీరామపూర్ వద్ద వర్తక వ్యాపారాన్ని స్థాపించారు.

దచ్చివారు ఆంగ్లేయులను, ఫ్రెంచివారిని ఎందుకు ఎదుర్కొవలసి వచ్చింది ? తెలుసుకొని రాయండి.

## ఇంగ్లీషువారి ఈస్టిండియా కంపెని :

క్రీ.శ. **1599**లో లండన్ పట్టణానికి చెందిన కొంతమంది వర్తకులు, నావికులు కలసి ఒక వ్యాపార సంస్థను స్థాపించారు. ఇంగ్లాండ్ రాణి ఎలిజెబిత్ వ్యాపారం చేసుకొనుటకై ఈ సంస్థకు అనుమతి ఇచ్చెను. తరువాత కాలంలో ఈ సంస్థ ఈస్టిండియా పేరుతో పిలువబడింది. ఈస్టిండియా కంపెని మొదట జావా, సుమత్రా మొదలైన స్థానాలలో వ్యాపారం చేసింది. ఈ స్థానాలన్నింటిలోనూ వీరు దచ్చివారిని ఎదుర్కొవలసి వచ్చింది. అందుచేత వీరు భారతదేశంలో వ్యాపారం చేయదలచారు. ఈ కాలంలో భారతదేశాన్ని పరిపాలిస్తున్న మొగల చక్రవర్తి జహంగీర్ ఆస్థానంనకు ఆంగ్లేయులు కెప్టెన్ వాకిన్స్‌ను పంపించారు. జహంగీర్ అత్యంత ఆనందంతో సూరత్ వద్ద వ్యాపారానికై వీరికి అనుమతి ఇచ్చారు. కాని పోర్చుగీస్‌వారి ఎత్తుగడ్డల వల్ల హాకిన్స్ ఎటువంటి వ్యాపార లావా దేవీలు జరపలేకపొయి, ఇంగ్లాండునకు తిరిగి వెళ్లిపొయెను.

**మీకు తెలుసా ?**

రాణి ఎలిజబెత్ పరిపాలనా కాలం ఇంగ్లాండ్‌లో స్వర్ణయుగం. ఈమె పాలనా కాలంలో ఫ్రాన్సిస్ డ్రెక్ అనే నావికుడు సముద్ర మార్గంలో ప్రపంచం చుట్టూ తిరిగి వచ్చెను.

> మీరు కెప్టెన్ హాకిన్స్ అయ్యుండి జహంగీర్ ఆస్థానానికి వెళ్లి ఉంటె వర్తకానికై ఏలా అనుమతిని పొందగలిగి ఉండేవారో రాయండి.

మొదటి జేమ్స్ సర్ థామస్ అనే నైపుణ్యం గల రాజ ప్రతినిధిని జహంగీర్ ఆస్థానానికి ఆంగ్లేయులు పంపించి భారతదేశంలో అనేక రకాల వ్యాపార సదుపాయాలను పొందగలిగారు. అతడు క్రీ.శ. **1619**లో భారతదేశం నుండి తిరిగి వెళ్లిపోయె సరికి ఆగ్రా, అహ్మదాబాద్, సూరత్ మొదలైన స్థానాలలో వ్యాపార కేంద్రాల నిర్మాణం జరిగిపోయింది. ఆ తరువాత ఆంగ్లేయులు భారతదేశ ఈశాన్య తీరంలో వ్యాపార కేంద్రాల నిర్మాణం కొరకు ప్రయత్నాలు ప్రారంభించారు. దీని ఫలితంగా గొల్కొండ రాజ్యంలోని ముఖ్య రేవు పట్టణమైన మచిలీపట్నం బొంబాయి, బెంగాల్‌లోని సుతానటి, ఒడిషాలోని బాలేశ్వర్ నందు ఆంగ్లేయుల వర్తక స్థానాలను నెలకొల్పగలిగారు. ఈ విధంగా ఆంగ్లేయుల వర్తక స్థావరాలను నెలకొల్పగలిగారు. ఈ విధంగా ఆంగ్లేయులు భారతదేశంలో వీరి వ్యాపారభివృద్ధి చేస్తూ తరువాత కాలంలో రాజకీయాలలో జోక్యం చేసుకొనసాగారు.

> **మీకు తెలుసా ?**
>
> ❖ ఇంగ్లాండ్ రాజైన రెండవ చార్లెస్ పోర్చుగీస్ రాజకుమార్తెను వివాహమాడి బొంబాయిని కట్నంగా పొందెను.
>
> ❖ క్రీ.శ. **1717**లో మొగల చక్రవర్తి అయిన ఫరూక్ సయ్యద్ బెంగాల్‌లో వ్యాపారానికై ఆంగ్లేయులకు కొన్ని ప్రత్యేక సదుపాయాలను కలిగించెను.

> ఆంగ్లేయులు తీరప్రాంతాలలో వ్యాపార కేంద్రాలను ఎందుకు నిర్మించారో ఆలోచించి రాయండి.

### ఫ్రెంచి ఈస్టిండియా కంపెని :

పోర్చుగీస్, డచ్, ఆంగ్లేయులు వచ్చిన చాలా సంవత్సరాల తర్వాత ఫ్రెంచివారు వ్యాపారానికై భారతదేశానికి వచ్చారు. క్రీ.శ. **1664**లో ఫ్రెంచి ఈస్టిండియా కంపెని ఏర్పడింది. తూర్పు దేశాలతో వర్తక వ్యాపారాలు చేయడం ఈ సంస్థ ముఖ్య ఉద్దేశ్యమై యుండెను. ఆ తరువాత కాలంలో గొల్కొండ సుల్తాన్ అనుమతి పొంది మచిలిపట్నం వద్ద వర్తక స్థావరాలను నిర్మించెను. వెంటవెంటనే వీరు పాండిచెరి, బంగ్లాదేశ్ నందలి చందనగర్, ఒడిషాలోని బాలేశ్వర్ నందు వర్తక వ్యాపార కేంద్రాలను నిర్మించెను. దీనితో పాటు మాల్వా తీరంలోని మహరేవును వీరు ఆక్రమించుకొని వర్తక కేంద్రాన్ని స్థాపించారు.

పద్దెనిమిదవ శతాబ్దం మధ్యకాలంలో ఆంగ్లేయులకు, ఫ్రెంచివారికి మధ్య వర్తక వ్యాపారాలు, రాజకీయ రంగం నందు వైరుధ్యం పెరిగిపోయింది. అది యుద్ధాల రూపు మార్చింది. ఇలా జరిగిన యుద్ధాన్ని కర్ణాటక యుద్ధం అందురు. ఆంగ్లేయులకు, ఫ్రెంచివారికి మధ్య మూడు కర్ణాటక యుద్ధాలు జరిగాయి. మూడవ కర్ణాటక యుద్ధంలో ఫ్రెంచివారు ఆంగ్లేయుల చేతిలో ఓడిపోయారు. దీనివల్ల ఫ్రెంచిలో వర్తక వ్యాపారాలు ఇబ్బందులకు గురయ్యాయి. వీరు భారతదేశంలో సామ్రాజ్య స్థాపన చేయలేకపోయారు.

**మీకు తెలుసా ?**

మొదటి కర్ణాటక యుద్ధం :
క్రీ.శ. **1664-1715**

రెండవ కర్ణాటక యుద్ధం :
క్రీ.శ. **1716-1746**

మూడవ కర్ణాటక యుద్ధం :
క్రీ.శ. **1746-1763**

**మనం ఏం నేర్చుకున్నాం :**

- అతి ప్రాచీన కాలం నుండి ఐరొపా దేశాలు, భారతదేశం మధ్య వర్తక వ్యాపారాలు జరుగుతుండేవి.
- పదమూడవ శతాబ్ధంలో మార్కోపోలో అనే ఇటలీ యాత్రికుడు ఆసియాలో పర్యటించెను.
- పోర్చుగీసు నావికుడైన వాస్కోడిగామా క్రీ.శ. **1498**లో భారతదేశానికి నీటిమార్గం కనుగొనెను.
- భారతదేశంనకు నీటిమార్గం కనుగొన్న తర్వాత పోర్చుగీసు, డచ్చి, ఇంగ్లీషు, ఫ్రెంచివారు భారతదేశంలో వర్తక వ్యాపారాలు చేసారు.

## ప్రశ్నలు

**1. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

క) ప్రాచీన కాలంలో ఐరొపా దేశీయులు భారతదేశం నుండి ఏఏ వస్తువులను దిగుమతి చేసుకొనేవారు ?

ఖ) ఐరొపా దేశీయులు భారతదేశానికి ఎందుకు రావాలనుకున్నారు ?

గ) భారతదేశం నుండి దిగుమతి చేసుకొన్న వస్తువులు ఐరొపాలో అధిక ధరలకు ఎందుకు అమ్మవలసి వచ్చింది ?

ఘ) ఐరొపా దేశాలతో భారతదేశ వర్తక వ్యాపారాలు ఎందుకు ఆగిపోయాయి ?

జ) భారతదేశానికి నీటిమార్గం కనుగొనుటకై పోర్చుగీసువారు ఏఏ చర్యలు తీసుకొన్నారు ?

చ) పదహారవ శతాబ్దంలో డచ్చివారు భారతదేశానికి ఎందుకు వచ్చారు ?

ఛ) క్రీ.శ. 1599లో లండన్‌లో వర్తక వ్యాపారులు ఏ సంస్థను స్థాపించిరి ? దీనివల్ల వారికి గల లాభాలు ఏమిటి ?

జ) ఫ్రెంచి ఈస్టిండియా కంపెని ఎందుకు ఏర్పడింది ?

ఝ) కర్ణాటక యుద్ధం అనగానేమి ? ఎందుకు జరిగింది ?

**2. కింది వాక్యాలలో గీతలున్న పదాలను మార్చి తప్పులుంటే సరిదిద్ది రాయండి.**

క) అటామన్ తురష్కులు క్రీ.శ. 1448లో కానిస్టాంట్ నోపిల్ వశపరచుకొనెను.

ఖ) బర్తలొమియా ఫ్రెంచి నావికుడిగా యుండెను.

గ) పెడ్రెయర్‌వారెజ్ 50 వాణిజ్య పడవలో లిస్‌బన్ నుండి భారతదేశానికి నీటిమార్గంలో ప్రయాణం చేసెను.

ఘ) డచ్‌వారు ఒరిస్సాలో పారాదీప్ నందు వర్తక వ్యాపారాలు స్థాపించిరి.

ఙ) జహంగీర్ ఆంగ్లేయులపై ఆనందంతో బొంబాయి వద్ద వ్యాపారానికి అనుమతి నిచ్చెను.

చ) పార్శీలు మలబర్ ఒడ్డున కొచ్చిన్ రేవును ఆక్రమించుకొనిరి.

**3. తప్పులుంటే సరిదిద్దండి.**

క) 13వ శతాబ్దంలో యురేపియన్లు భారతదేశానికి నీటిమార్గాన్ని కనుగొనిరి.

ఖ) భారతదేశానికి నీటిమార్గం కనుగొనుటకై ఫ్రెంచివారు ముందుండిరి.

గ) శ్రీరామపూర్ ఉత్తరప్రదేశ్‌లో గలదు.

ఘ) ఫ్రెంచివారు హాకిన్స్‌ను జహంగీర్ ఆస్థానానికి పంపించారు.

ఙ) ఫ్రెంచి ఈస్టిండియా కంపెని క్రీ.శ. 1662లో ఏర్పడింది.

చ) చందనగర్ ఒడిషాలో గలదు.

**4. క్లుప్తంగా రాయండి.**

క) వాస్కొడిగామా భారతదేశానికి నీటిమార్గం కనుగొనుట.

ఖ) పెడ్రొయల్ వారేజ్ కబ్రెల్

గ) భారతదేశంలో డచ్చివారి వాణిజ్యం

ఘ) క్రీ.శ. 1599లో లండన్‌లో ఏర్పడ్డ ఈస్టిండియా కంపెని

ఙ) ఫ్రెంచి ఈస్టిండియా కంపెని

**మీరు చేయవలసిన పని :**

మీ ప్రాంతంలో ఏఏ వస్తువులు ఎలా వ్యాపారం చేయబడుతున్నాయో రాయండి.

ఐదవ అధ్యాయం

# ధర్మ సంస్కార ఆందోళన - ప్రాంతీయ సంస్కృతి అభివృద్ధి

## భక్తి - సుఫీ ఆందోళనలు

మధ్య యుగంలో ఇస్లాం, హిందూ మత ప్రభావాలు పరస్పరం చూసాయి. దీని ఫలితంగా మతాలకు చెందిన మత ప్రచారకులు మతపరమైన కఠిన పరిస్థితులను తొలగించుటకై కృషి చేసారు. ఇవి భక్తివాదం-సుఫీవాధంగా అవతరించాయి.

### భక్తివాదం :

భక్తివాదానికి చెందిన సాధువులు, సరళమైన, నిరాడంబరమైన మత ఆరాధన వల్ల అధిక శ్రద్ధ చూపించారు. వీరు భక్తిని ఆధారంగా చేసుకొని దాని సహాయంతో భగవంతుని ఆరాదించుట కొరకు ఉపదేశించారు. భక్తివాద ప్రచారకులతో కబీర్, నానక్, శ్రీ చైతన్యుడు ముఖ్యులు.

### కబీర్ (క్రీ.శ. 1400–1518) :

బెనారస్ నంధు కబీర్ అనే నేతగాడు భక్తివాధలను అధికంగా ప్రచారం చేసెను. అతడు ఒక బ్రాహ్మణ సంతానం. అతని తల్లి అతన్ని బెనారస్‌లో విడిచిపెట్టి వెళ్ళిపోయింది. అతన్ని ముస్లిం దంపతులు పెంచి పెద్ద చేసిరి. బట్టలునేత వారి వృత్తి. హిందూ, ముస్లిం ఇద్దరూ ఒకే భగవంతుని సంతానమని కబీరు భోదించెను. ఇంకా అతడు హిందువులు, ముస్లింలు భిన్న భిన్న వర్గానికి చెందినవారు కాదు. భగవంతుడు ఒక్కడే. అందుచేతనే భగవంతుని పేరుతో పొట్లాడుట మాని అతన్ని ప్రేమించుట మంచిది. భగవంతుని చేరుటకు భక్తి ఒక్కటే సరైన మార్గం అని భోదించెను. అతని అభిప్రాయం ప్రకారం ప్రపంచంలో అన్ని వస్తువులు అశాశ్వితమైనవి.



కబీర్

జాతిభేదాన్ని కబీరు ఘోరంగా వ్యతిరేకించాడు. అస్పృశ్యత, పెద్ద చిన్న అనే భావాలను మానవుడు విడిచిపెట్టమని అతడు ప్రభోదించెను. అతని భోదన "భీజక" అనే పేరు గల గ్రంథంలో రాయబడినవి. ఇవి సరళమైన హిందీ భాషలో రాయబడి ఉన్నాయి. ఇతని భజనలు దొహ పేరుతో ప్రసిద్ధి గాంచాయి. కబీరు అనుచరులు "కబీరుపంథీ" పేరుతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసి అతని భోధనలు ప్రజాభిమానం పొందినట్లు ప్రచారం చేసిరి.

**మీకు తెలుసా ?**

దొహ : ఒక విషయాన్ని లేక భావాన్ని రెండు వరుసలలో రాయబడిన భజనలను దొహలు అందురు. కబీరు తన దొహల ద్వారా భక్తివాదాన్ని ప్రజల వద్దకు చేర్చాడు.

మీరు కబీర్‌పంథికి చెందిన వారైనచో ఏం చేయగలరో రాయండి.

## గురునానక్ (క్రీ.శ. 1469–1538) :

ఈ కాలంలో ఉత్తర భారతదేశంలో భక్తివాదాన్ని ప్రచారం చేసిన నానక్ పంజాబు నందలి తల్వండిలో జన్మించెను. అతడు శిక్కు మత స్థాపికుడు. భగవంతుడే శక్తివంతుడు. అతడే ప్రపంచ సృష్టికర్త. భగవంతుని కడఆత్మ సమర్పణ చేసుకున్న వారికి శాంతి, ముక్తి లభిస్తుంది. నిర్మలమైన మనసు, ఉత్తమ శీలం గలవారికి భగవంతుని అనుగ్రహం సులభంగా లభిస్తుంది. అని నానక్ భోదించెను.

కబీర్ వలే నానక్ కూడా మానవులంతా ఒకటేనని, వారంతా భగవంతుని సంతానమని భోదించెను.



గురునానక్

ఇతని భోధనలు “ఆదిగ్రంథ” లేక గురుగ్రంధ్ సాహేబ్ అనే గ్రంథంలో రాయబడి ఉన్నాయి. ఇది శిక్కుల పవిత్ర మత గ్రంథం

## శ్రీచైతన్యుడు (1486–1833) :

కబీరు, నానక్ వలే భక్తివాద ప్రచారకులతో శ్రీచైతన్యుడు గొప్పవాడు. ఇతడు పశ్చిమ బెంగాల్ నందలి నవద్వీప్ మందు ఒక బ్రాహ్మణ కుటుంబంలో జన్మించెను. ఇతడు బ్రాహ్మణ మతంలోనని పూజలు, వ్రతాలను తీవ్రంగా వ్యతిరేకించెను. ఇతడు సంకీర్తనంనకు అధిక ప్రాధాన్యత నిచ్చెను. వాస్తవానికి భగవంతుని ప్రేమ, భక్తి, గానం, నృత్యంపై ఆధారపడి ఉండునని అతడు భోదించెను. అన్ని జాతుల వారిని ఇతడు తన శిష్యులుగా స్వీకరించెను. జీవన హరిదాస్ ఇతని ప్రధాన శిష్యుడు.

శ్రీ చైతన్యుని భజనలు “చైతన్య చరితమృతం” అనే గ్రంథంగా వెలువడెను.



శ్రీచైతన్యుడు


**మీకు తెలుసా ?**

బాల్యంలో శ్రీ చైతన్యుని పేరు విశ్వంబల్ లేక నిమాయి. అతని తండ్రి జగన్నాధ మిశ్రా. గురువు గారైన ఈశ్వరీపూరి వద్ద అతడు కృష్ణ మంత్రాలను స్వీకరించెను. అతడు భక్తులతో కలసి మృదంగం, కరతాళ ధ్వని, ఇతర వాద్యాలు సహాయంతో కృష్ణనామ సంకీర్తన చేస్తూ నగర సంచారం చేసేడివారు.

## భక్తివాదంలో మరికొంతమంది ప్రచారకులు :

భక్తివాదాన్ని ప్రచారం చేసిన వారిలో మహరాష్ట్రకు చెందిన జ్ఞానేశ్వర్ ఒకరు. అతడు సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో పాటలను మరాఠీ భాషలో రాసి గానం చేసేడివాడు. మహారాష్ట్రలో నామదేవు, తుకారం అనే మరొ ఇద్దరు ప్రభోధకులు ఉండెను. శ్రీచైతన్యుని వలే తుకారం భజన కీర్తనల ద్వారా భక్తివాదాన్ని ప్రచారం చేసెను.


నామదేవు


తుకారం


జ్ఞానేశ్వర్

## సుఫీ ఉద్యమం :

పదకొండవ శతాబ్దంలో అనేక మంది ముస్లిం మత ప్రచారకులు ముస్లిం మతంలోని కాఠిన్యతను తొలిగించి సరళీకృతం చేయుటకై కృషి చేసారు. వారిని సుఫీలందురు. సుఫీసాధులలో ఖ్వాజీ మొయినుద్దీన్ చిస్తి గొప్పవాడు. అతడు అజ్మీరులో ఉండేవాడు. సేక్ నిజాముద్దీన్ ఉలిమా మరొక ప్రసిద్ధి గాంచిన సుఫీ సన్యాసి. ఇతడు ఢీల్లీ సమీపంలో గియాస్‌పూర్ నందు ఉందేవాడు. అజొధాన (నేటి పాకిస్థాన్)లో బాబా పరీద్, గుజరాత్‌లో అలాంబకారీ, ములతాన్‌లో బాహఉద్దీన్ కాజరియా, సిలహట్ నందు సేఖొసియా ఉద్దీన్ మొదలైనవారు. ఈ సమయంలో సుఫీవాదాన్ని ప్రచారం చేసిన గొప్పవారు.

> **మీకు తెలుసా ?**
> సుఫీ సఫ్ లేక పొడవైన దుస్తులను ధరించే ముస్లిం సన్యాసులు లేక ఫకీరులను సుఫీ అందురు.


రాణీ మీరాబాయి

## భక్తి-సుఫీవాదోద్యమాల ఫలితాలు :

భక్తి, సుఫీ వాద ఉద్యమ ఫలితాలు చెప్పుకొదగినవి. ఈ రెండు మతొద్యోమాలు హిందూ-ముస్లంల మధ్య సాన్నిహిత్యాన్ని పెంచాయి. ఇది ఒక నూతన భారతీయ సంస్కృతి వికాసం దిశగా పయనించింది. కబీర్, నానక్ వంటి మత గురువులు సమాజంలోని జాతి భేదాన్ని వ్యతిరేకించారు. స్త్రీలు పురుషుల కంటే తక్కువేమికారని

ప్రభోదించారు. ఈ సమయంలో రాజస్థాన్‌కి చెందిన రాజపుత్ర స్త్రీ రాణీమీరాబాయి కృష్ణుని భక్తురాలై సుందరమైన సులకితమైన భజన గీతాలను రచించి గానం చేసెను. భక్తివాదొద్యమల ఫలితంగా హిందువులు, ముస్లిములు "పీర" లను ఆరాదిస్తూ ఫకీరులకు దానం చేసేవారు. అధే విధంగా ముస్లిముల హిందు దేవుడైన నారాయణుని భక్తితో పూజించేవారు. ఈ సాంస్కృతికి కలయుక వల్ల హుస్సేన్ సుల్తాన్‌కాలంలోబెంగాల్‌నందు "సత్యపీర" ఆరాధన ప్రసిద్ది గాంచినది. భారతదేశంలో ఏకత్వ సాధనలో భక్తివాదం ముఖ్యపాత్ర పోషించింది.

మీరు భక్తివాద సాదువులైనచో ప్రజలకు ఏమిటి భోదించేవారో రాయండి.

## ప్రాంతీయ భాషలు-సాహిత్యం-సంగీతం-చిత్రకళా వికాసం :

మధ్యయుగంలో ప్రాంతీయ భాషలు, సాహిత్యం, సంగీతం, చిత్రకళా రంగాలు అభివృద్ధి చెందాయి. వీటిలో చాలా వరకు ఈనాటికి వాడుకలో ఉన్నాయి.

### ప్రాంతీయ భాషలు-సాహిత్య వికాసం :

భక్తివాద ఉద్యమ ప్రభావం ఫలితంగా ప్రాంతీయ భాషలలో అనేక సాహిత్యం రచనలు జరిగాయి. భక్తివాద ప్రచారకులు వారి మత భోదనలను ప్రాంతీయ భాషలో ప్రచారం చేసేవారు. అందుచేత తెలుగు, తమిళం, కన్నడ, గుజరాతి, మరాఠి, హిందీ, బెంగాళీ, ఒడియా, పంజాబీ భాషలలో రాయబద్ద భక్తిగీతాలు, భజనలు ప్రజామోదం పొందాయి. సంస్కృత భాషలో ఉన్న అనేక గ్రంథాలు ప్రాంతీయ భాషలోకి అనువదించబడ్డాయి.

**మీకు తెలుసా ?**

అమీర్ ఖుస్రో వాస్తవ పేరు మహమ్మద్‌హసన్
అతడు గొప్ప కవి, చారిత్రకారుడు, సంగీత విద్వాంసుడు
అమీర్ ఖుస్రో పారసీక భాషలో ఒక కొత్త శైలిని సృష్టించెను. దాన్ని "సాబక్-ఇ-హింద" అందురు.

ఒడియా, హిందీ వలే ఇంకా ఏఏ భాషలు ఉన్నాయో రాయండి.

సుఫీ సాధువులు హిందీలో రాయబడిన భక్తిగీతాలను అనేక సంగీత సభలలో గానం చేసేవారు. సుఫీ సాధువులలో మాలిక్ మహమ్మద్ జయసీ హిందీ భాషలో "పద్మావతి" కావ్యాన్ని రచించెను. అమీర్ ఖుస్రో హిందీలో అనేక గ్రంథాలు రాసెను. తులసీదాస్ హిందీలో "రామచరితమానస" అనే గ్రంథాన్ని రచించెను.

జియాఉద్దీన్ బరాణీ, మిన్‌హజ్-ఉద్దీన్-సిరాజ్, ఇజామిలు పార్సి భాలో అనేక గ్రంథాలు రాసిరి. పార్సి, హిందీ భాల కలయిక వల్ల ఉర్దూ భాష సృష్టించబడింది. ఇది ఉత్తర, దక్షిణ భారతదేశంలో బహుళ ప్రచారం పొందింది.

**మీకు తెలుసా ?**

ఉర్దూ అర్థం టెంటు సైనికుల తమలో తాము మాట్లాడుకొనేది
ఉర్దూ భాషను మొదట జబన్-ఇ-హుందాలి అనేవారు.

72

దక్షిణ భారతదేశంలో విజయనగర రాజు కృష్ణదేవరాయులు తెలుగులో "ఆమక్త మాల్యాద" అనే ప్రబంధాన్ని రాసెను. ఈ సమయంలో ఒడిషాలో ఒడియా భాషలో సరలాదాస్ "మహాభారతం" రచించెను. జగన్నాథదాస్ "భాగవతంను" బలరాందాస్ "దండి రామాయణం" రచించెను.

> భక్తివాదం వల్ల ప్రాంతీయ భాషలు అభివృద్ధి చెందుటవల్ల ప్రజలు ఎట్టి ప్రయోజనాలు పొందగలిగారో ఆలోచించి రాయండి.

**మీకు తెలుసా ?**

మధ్య యుగంలో వచ్చిన వివిధ సాహిత్య గ్రంథాలు

సూరదాస్ - సురసాగర్

రామానుజుడు - వేదాంత సంగహం

చాంద బురదాలు - పృధ్విరాజరాసొ

మినహాజ్ - ఉద్దీన్ - సిరాజ్, తబాకత్-ఇ-నాసిరి

జియాఉద్దీన్ బరాణీ - తారిక్ - ఇ -ఫిరొజషాహి

అమీర్‌ఖుస్రొ-తారిఖ-ఇ-అల్లాహీ

## చిత్రలేఖనం అభివృద్ధి :

మధ్యయుగంలో గోడలపై పెద్ద పెద్ద చిత్రాలను చిత్రించేడివారు. రాజ వాటికలను అందంగా ఉంచుటకై వాటి గోడలపై పెద్ద పెద్ద అందమైన చిత్రాలను గీసేడివారు. సుల్తాన్ల పరిపాలనా కాలంలో గ్రంథాలను అందంగా ఉంచుటకై అనేక చిన్న చిన్న చిత్రాలు గీసి వాటికి రంగులు వేసేవారు. అనేక సమయాలలో రాజులు బొమ్మలను అందంగా గీసి వాటిని అందమైన రంగులు వేయుటవల్ల అవి ఎంతో ఆకర్షణీయముగా ఉండేవి. అక్బరు తస్వింఖాన (చిత్ర లేఖకల కార్యాలయం)ను నిర్మించెను. ఇచ్చట వివిధ ప్రాంతాలకు చెందిన చిత్రకారులు వచ్చి ఒక్కటిగా చిత్రలేఖనం చేసేడివారు.



మొగల చిత్రకళ

ఈ చిత్రలేఖకులు భారతీయ, పారశీక చిత్ర కళాశైలిని కలిపి కొత్త చిత్రకళా రూపాన్ని చిత్రించేవారు. సాధారణంగా వేట, పశువులు, పక్షుల చిత్రాలు రాజదర్బారు దృశ్యాలు చిత్రలేఖనంలో అధికంగా ఉండేవి. ఆ సమయంలో ఎరుపు, కాంతివంతమైన ఎరుపు రంగులను అధికంగా వాడేవారు. అక్బరు ఎంతో గొప్ప చిత్రకారులను నియమించి వారిచేత అందమైన చిత్రాలను గీయించెను. అటువంటి వారిలో దస్వాన్, దస్వానీలు చెప్పుకొదగ్గవి. ఇతర మొగల చక్రవర్తులు, దక్షిణాత్య రాజులు చిత్రకళను పోషించారు.



(మధ్యయుగంలో ధక్షిణాత్య చిత్రకళ)

ఒకవేళ అక్బర్ ఆస్థానంలో చిత్రలేఖకునిగా మీరుంటే ఎటువంటి చిత్రాలను గిసేవారో ఆలోచించి రాయండి.

మీకు తెలుసా ?

అక్బర్ **17** మంది ప్రసిద్ధులైన చిత్రలేఖకులను నియమించెను. వారిలో **13** మంది హిందువులు.

## సంగీత కళల అభివృద్ధి :

మధ్య యుగానికి చెందిన రాజులో సామంతుల పోషణలో సంగీతకళ ఉన్నతి చెందింది. సుఫీ, భక్తివాద ప్రచారకులు సంగీత సమావేశాలు జరిపి భక్తి సంగీతాన్ని వినిపించి ప్రజలను ఆనందపరిచేవారు. అమీర్ ఖుస్రా కవాళీ ద్వారా సుఫీ మతాన్ని ప్రజారంజకంగా వినిపించేవాడు. అదే సమయంలో భక్తి కీర్తనల ద్వారా భక్తివాధం ప్రజల చెంతకు చేరేది.

సంగీత సమావేశాలలో ఏం చేస్తారో ఆలోచించి రాయండి.

భారతీయ, పార్శీ సంగీత భాణీలు మిశ్రమం వల్ల భారతదేశంలో శాస్త్రీయ సంగీతం ఉన్నతి గాంచింది. సంగీతంలో అమీర్‌ఖుస్రా గొప్ప ప్రతిభాశాలి. అతడు పర్షియా-అరేభియా సంగీతాన్ని ప్రజల చెంతకు చేర్చగలిగెను. అంతేకాదు అతడు ప్రజాకవిగా - సంగీత విద్వాంశునిగా ప్రసిద్ధి చెందెను. సితార వాద్యాన్ని అతడు తయారు చేసెను. ఆ సమయంలో తబలా, సారంగి వాద్యాలు ప్రజలకు మిక్కిలి ఇష్టమైన వాద్యాలుగా ఉండెను.

సితార వంటి వాద్యాలు మీకు తెలిస్తె వాటి పేర్లను రాయండి

ఫిరొజ్‌షా తుగ్లక్ పరిపాలనా కాలంలో "రాగదర్పణం" అనే గ్రంథం పార్శి భాషలోనికి అనువదింపబడింది. అక్బర్ ఆస్థానంలో గొప్ప సంగీత విద్వాంసుడైన "తాన్‌సేన్" హిందూస్థాని సంగీతాన్ని ప్రజారంజకంగా చేసెను.

మీకు తెలిసిన సంగీత విద్వాంసుల పేర్లను రాయండి.

సంగీత విద్యాభివృద్ధికై గ్వాలియర్, మాల్వా, గుజరాత్, కాశ్మీర్ మొదలైన ప్రాదేశ పాలకులు పోషకులుగా ఉండి సంగీతాన్ని ఉన్నత స్థితికి తేగలిగారు. రాజమానసింహుడు సంగీతంలో వివిధ రాగాలను గూర్చి తాను రాసిన "మానకౌతుహల" అనే గ్రంథంలో వివరించెను.

పారశీక, అరబ్బీ సంగీత కళ దక్షిణాదిలో గల విజయనగరం రాజ్యంలో సంగీతాన్ని విశేషంగా ప్రభావితం చేసింది. మధ్య యుగంలో రాయబడిన "సంగీత రత్నాకరం" అనే గ్రంథంలో ఈ విషయం పేర్కొనబడి ఉన్నది.

సంగీతంలో మీకు తెలిసిన రాగాల పేర్లను రాయండి.

హిందూ, ఇస్లామీ మతాల కలయిక వల్ల రెండు మతాల ప్రజల మధ్య చక్కని అవగాహన పెరిగింది. దీని ఫలితంగా భారతదేశంలో భక్తివాదం, సుఫీవాదం ప్రచారమై ప్రాంతీయ భాషలు, సాహిత్యం, సంగీతం, చిత్రలేఖనం అభివృద్ధి చెందాయి.

### మనం ఏం నేర్చుకున్నాం :

- మధ్య యుగంలో హిందూ మతం-ముస్లిం మతాల కలయిక వల్ల రెండు మతాలలో కఠిన నియమాలను తొలిగించి సరళీకృతం చేయుటకై భక్తివాదం, సుఫీవాదం ఆవిర్భవించాయి.
- భక్తివాద ప్రవక్తలలో కబీరు, గురునానక్, శ్రీచైతన్యుడు, జ్ఞానేశ్వర్, నామదేవు, తుకారాంలు గొప్పవారు.
- సుఫీవాద ప్రచారకులకు నిజాముద్దీన్ ఉలియా, ఖ్వాజీమొయినుద్దీన్ చిస్తి, బాబాఫరీజ్‌షా అలం బుఖారీ చెప్పుకొదగ్గవారు.
- భక్తివాదం-సుఫీవాదం సరళీకరణ వల్ల ప్రాంతీయ భాషలు, సాహిత్యం వికాసం జరిగింది. దీనివల్ల తెలుగు, తమిళం, కన్నడం, గుజరాతి, మరాఠీ మొదలైన భాషలు వికాసంతో పాటు శ్రేష్టమైన గ్రంథ రచనలు జరిగాయి.
- మధ్య యుగంలో సంగీతం, చిత్రలేఖనం అభివృద్ధి చెందాయి.

## ప్రశ్నలు

**1. కింది ప్రశ్నకు సమాధానాలు రాయండి.**

క) భక్తివాదం, సుఫీవాదం ప్రచారానికి గల కారణాలేవి ?

ఖ) భక్తివాద సారాంశం ఏమిటి ?

గ) భక్తివాద ప్రచారకుల పేర్లు రాయండి ?

ఘ) సుఫీ మతాన్ని ఎవరు ప్రచారం చేసెను ?

ఙ) భక్తివాదం, సుఫీవాదం ప్రచారం వల్ల కలిగిన ఫలితాలు ఏవి ?

చ) మధ్యయుగంలో ప్రాంతీయ భాషలు, సాహిత్యం ఎందుకు అభివృద్ధి చెందెను ?

ఛ) మధ్యయుగంలో చిత్రకళ ఎట్లు అభివృద్ధి చెందింది ?

జ) సంగీత కలాభివృద్ధికై మధ్యయుగంలో ఎట్టి చర్యలు తీసుకొబడినవి ?

**2. ప్రతీ ప్రశ్నకు దిగువున గల జవాబులలో సరైనదాని ప్రక్క (✓) గుర్తును చేర్చి రాయండి**

క) కబీరు ఎచ్చట జన్మించెను ?

బెనారస్, కాన్పూర్, లక్నో, అహ్లాబాద్

ఖ) శిక్కు మతాన్ని ఎవరు ప్రచారం చేసెను ?

కబీరు, నానక్, గోవిందసింగ్, తుకారాం

గ) శ్రీచైతన్యుని ప్రధాన శిష్యుడెవరు ?

గొపాదాస్, మధుదాస్, హరిదాస్, గోవిందదాస్

ఘ) నామదేవుడు ఏ రాజ్యంలో మత ప్రచారం చేసెను ?

గుజరాతు, మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు

ఙ) నిజాముద్దీన్ అవులియా ఎక్కడ ఉండేవాడు ?

గియాసపూర్, ఢీల్లీ, గురగాం, మధుర

చ) మహాభారతం, రామాయణంలను బెంగాళీ భాషలో ఎవరు రాసెను ?

నసరత్‌షా, మహమ్మద్ షా, అహమ్మద్ షా, హరిహర షా

ఛ) అముక్త మాల్యద ఏ భాషలో రాయబడింది ?

తమిళం, తెలుగు, బెంగాళీ, మళయాళం

జ) తస్‌బిరఖానాను ఎవరు నిర్మించెను ?

జహంగీర్, షాజహన్, అక్బర్, బాబర్

ఝ) "రాగదర్పణం" ఏ సుల్తాను కాలంలో రాయబడింది ?

బాల్బన్, బాబర్, మహమ్మద్ తుగ్లక్, ఫిరొజ్ షా తుగ్లక్

**3. ప్రతీ వరుసలో సంబంధం లేని పదాన్ని ఎంచి రాయండి.**

క) కబీరు, గురునానక్, షాఅలాంబుఖారీ, జ్ఞానేశ్వర్

ఖ) బీజక్, గురగ్రంథ సాహెబ్, చైతన్య చరితమృతం, బాబాఫిరజ్

గ) పద్మావతి, హింధీ, తెలుగు, పంజాబీ

ఘ) తబలా, డొలక్, హర్మనియం, మృదంగం

**4. జత చేయండి.**

| 'క' స్తంభం | 'ఖ' స్తంభం |
| --- | --- |
| గురునానక్ | మహాభారతం |
| సరళదాస్ | భాగవతం |
| జగన్నాథదాస్ | దండి రామాయణం |
| బలరాందాస్ | ఆదిగ్రంథ |
| | రాగదర్పణం |

**మీరు చేయవలసిన పని :**

వివిధ మత ప్రచారకుల ఫొటోలను సంపాదించి, వారిని గూర్చి క్లుప్తంగా రాయండి.

## ఆరవ అధ్యాయం

# మొగల సామ్రాజ్య పతనం

మొగలులు రెండు వందల సంవత్సరాలకు పైగా భారతదేశాన్ని పరిపాలించారు. అక్బర్ ఉదార రాజనీతి చక్కని పరిపాలన ద్వారా మొగల సామ్రాజ్యం శక్తివంతమయ్యింది. కాని తరువాత కాలంలో ఔరంగజేబు మూఢ మత విశ్వాసం, దుష్ట పరిపాలన మొగల సామ్రాజ్యంను బలహీనపరిచి, పతనానికి దారి తీసెను.

### కేంద్రశక్తి బలహీన మగుట :

ఔరంగజేబు తరువాత వచ్చిన మొగల చక్రవర్తులకు సామ్రాజ్యాన్ని పరిపాలించే సామర్థ్యం లేకపోయెను. మొగల చక్రవర్తుల విలాసాలలో మునిగితెలుట వల్ల నైతికంగా పతనమయ్యారు. అమీరులు, రాజోద్యోగులు, తమ స్వార్థం కొరకు రాజస్థానంలో వివిధ వర్గాలుగా విడిపొయారు. వీరు ప్రభుత్వానికి వ్యతిరేకంగా కుట్రలు చేయసాగారు. క్రమంగా చక్రవర్తులు వీరి కుట్రలతో చిక్కుకొనుట వల్ల కేంద్ర పరిపాలన బలహీనమయ్యింది. ఢిల్లీ చుట్టుప్రక్కల మినహ సుదూర ప్రాంతాలలో కేంద్ర ప్రభుత్వ ప్రాతినిద్యం లేకుండా పొయింది. దీనివల్ల మొగల చక్రవర్తి ఆస్థాన వర్గ పొరాటం కేంద్రశక్తిని బలహీన పరిచింది.

> **మీకు తెలుసా ?**
> ఒక దేశాభివృద్ధి ఆ దేశ పాలకుల నైపుణ్యం ప్రవర్తనపై ఆధారపడి యుంటుంది.

> మన దేశంలో కేంద్ర ప్రభుత్వం బలహీనమైనచో కలిగే నష్టాలను ఆలొచించి రాయండి.

### ఆర్థిక – మత కారణాలు :

అక్బర్ చక్రవర్తి చక్కని ఆలొచనలతో కూడిన పరిపాలనా ప్రణాళికలు ప్రవేశపెట్టెను. దీనివల్ల మొగల సామ్రాజ్యం ఆర్థికంగా బలపడింది. కాని తరువాత కాలంలో వచ్చిన చక్రవర్తులు ఈ ప్రణాళికలలో అనేక మార్పులు చేసారు. జహంగీర్ పాలనలో నూర్జహన్ నిజమైన పాలకునిగా పని చేసింది. ఆమె ఆర్థిక విధానాలపై దృష్టి పెట్టలేదు. షాజహన్ కాలంలో కూడా అనేక రాజభవనాలు, కోటలు నిర్మాణం చేసి చాలా ధనాన్ని ఖర్చు చేసెను. అందుచేత అతని పరిపాలన కాలంలో భూమి శిస్తు నూటికి యాభై వంతులు పెంచెను.

దీనికి తోడు మొగల చక్రవర్తులు శత్రువుల ఆక్రమణ నుండి సామ్రాజ్యాన్ని కాపాడుకొనుటకై వరుసగా యుద్దాలు చేయసాగారు. దీనివల్ల ధనాగారం పూర్తిగా ఖాళీ అయిపోయింది. ఆర్థిక లోపం వల్ల వర్తక వ్యాపారాలు కూడ నష్టపొయాయి. వీటన్నిటికి తోడు కరువులు వచ్చి దేశాన్ని మరింత ఆర్థిక ఇబ్బందులకు గురి చేశాయి.

> **ఆలొచించండి :**
> ఒకవేళ మీరు మొగల చక్రవర్తులు అయ్యుంటే ఆర్థిక పరిస్థితులు బలిష్టంగా ఉండేందుకు ఏం చేసేవారో ఆలొచించి రాయండి.

ఔరంగజేబు హిందూమత ద్వేషం మొగల సామ్రాజ్య పతనానికి మరొక కారణం. అతడు ఎత్తివేసిన జిజియా, తీర్థయాత్ర పన్నులను తిరిగి హిందువులపై విధించెను. రాజోద్యోగుల నుండి హిందువులను తొలిగించెను. శిక్కుల యెడ కూడా క్రూరంగా ఉండెను. అందుచేత వారు ఔరంగజేబుకు విరోధులయ్యారు.

## ప్రాదేశిక పాలకుల స్వతంత్ర ప్రకటనలు :

> **ఆలోచించండి :**
> ఔరంగజేబు ఏం చేసి ఉంటే అతని మత విధానాన్ని ప్రజలంతా అచరించి ఉండేవారో ఆలోచించి రాయండి.

మొగల సామ్రాజ్యం బలహీనమై పోవుటవల్ల కేంద్రపాలన నుండి ప్రాదేశికాలు దూరమై స్వతంత్ర రాజ్యాలుగా అవతరించాయి. శివాజీ నాయకత్వంలో మరాఠులు దక్షిణాత్యంలో క్రమంగా అధికారాన్ని విస్తరించుకొగలిగారు. వీరు అహమ్మద్ నగర్, బీజాపూర్, గొల్కొండ రాజ్యాలను ఆక్రమించుకొని కొన్ని దుర్గాలను వశపరచుకున్నారు. దీని ఫలితంగా వివిధ స్వతంత్ర రాజ్యాలు ఆవతరించాయి. మొగల రాజ్య సరిహద్దు సంకొచించి పోయింది.

శిక్కులు, రాజపుత్రులు, జాటొలు, రొహిలులు మొగలులతో సంబంధాలను తెగతెంపులు చేసుకున్నారు. బెంగాల్ పాలకులు బెంగాల్‌లో ఒడిషా, బీహార్‌లను కలిపి ఒక విశాల స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించారు. ఈ కారణాల వల్ల మొగల సామ్రాజ్యం పతనమైపొయింది.

> మొగల చక్రవర్తుల బలహీనతలను ఆధారంగా చేసుకొని ఏఏ రాజ్యాలు స్వతంత్ర రాజ్యాలుగా అవతరించాయో వాటి పేర్లతో ఒక జాబితాను తయారు చేయండి.

## విదేశి శత్రువుల దండయాత్రలు :

పారసీక చక్రవర్తి నాదీర్షా క్రీ.శ. **1739**లో మొగల సామ్రాజ్యం బలహీనత పడుటను ఆవకాశంగా తీసుకొని ఢీల్లీపై దండెత్తి వచ్చి అధిక పరిమాణంలో ధనాన్ని దోచుకొనిపొయెను. షాజహాను తయారు చేయించిన ప్రసిద్ధ నెమలి సింహాసనాన్ని, కొహినూరు వజ్రాన్ని నాదీర్షా తీసుకొనిపొయెను. ఈ దండయాత్ర వల్ల సిందూ ప్రదేశ్, లాహొరు, కాబుల్ మొదలైన ప్రాంతాలు పారసీక (ఇరాన్) సామ్రాజ్యంలో కలసిపొయెను.


నాదీర్షా

నాదీర్షా తరువాత అఫ్గనిస్థాన్ పాలకుడైన అహమ్మద్‌షా అబ్దాలి క్రీ.శ. **1748** నుండి **1761** మధ్య కాలంలో అనేకమార్లు భారతదేశంపై దండెత్తి వచ్చెను. క్రీ.శ. **1761**లో అహమ్మద్ షా అబ్దాలి మూడవ పానిపట్టు యుద్దంలో మరాఠీలను ఓడించెను.



అహమ్మద్ షా అబ్దలి

ఐరోపా వ్యాపారులు కూడా మొగల సామ్రాజ్యం బలహీనతను అవకాశంగా తీసుకొనెను. పోర్చుగీసు వారి తరువాత డచ్చివారు, డీనారులు, ఆంగ్లేయులు, ఫ్రెంచివారు వారి వారి కంపెనీలతో భారతదేశానికి వచ్చారు. వారిలో ఆంగ్లేయులు, ఫ్రెంచివారి ఈస్టిండియా కంపెనీలు అధిక శక్తివంతమయ్యాయి. చివరకు పద్దెనిమిదవ శతాబ్దం రెండవ భాగంలో ఆంగ్లేయులు అధిక శక్తివంతులై భారతదేశంలో రాజ్యాన్ని విస్తరింపజేశారు. దీని ఫలితంగా మొగల సామ్రాజ్యం పతనమై పోయింది.

ఆలోచించండి :

అనేక మార్లు విదేశీ శత్రువులు భారతదేశంపై దండెత్తి వచ్చుటకు కారణాలేమిటో ఆలోచించి రాయండి.

## మనం ఏం నేర్చుకున్నాం :

- కేంద్ర శక్తి బలహీనత, ఆర్థిక పరిస్థితులు, విపత్తులు, మత విశ్వాసాలు, ప్రాదేశిక రాజుల స్వతంత్ర ప్రకటనలు మొదలైన కారణాల వల్ల మొగల సామ్రాజ్యం పతనమై పోయింది.
- నాదర్షి భారతదేశంపై దండెత్తి వచ్చి షాజహాన్ నిర్మించిన ప్రసిద్ధ నెమలి సింహాసనాన్ని, కొహినూరు వజ్రాన్ని తీసుకొని పొయెను.
- అహమ్మద్ షా అబ్దాలి మూడవ పానిపట్టు యుద్ధంలో మహరాష్ట్రులను ఓడించెను.

## ప్రశ్నలు

**1. క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

క) మొగల సామ్రాజ్య పతనానికి కేంద్రశక్తి బలహీనత ఎలా కారణమయ్యిందో రాయండి ?

ఖ) మొగల సామ్రాజ్య పతనానికి ఔరంగజేబు మత విధానం ఎంత వరకు కారణమయ్యింది ?

గ) ఏఏ ప్రాదేశిక రాజుల స్వతంత్ర ప్రకటనలు మొగల సామ్రాజ్య పతనానికి కారణమయ్యాయి ?

ఘ) విదేశీ శత్రువులు దండయాత్రలు ఏ విధంగా మొగల సామ్రాజ్యాన్ని పతనం చేసాయి ?

**2. ప్రతీ ప్రశ్న దిగువున ఇచ్చిన పదాలలో సరైన పదాన్ని ఎంచి రాయండి.**

క) ఎవరి మత విధానం మొగల సామ్రాజ్య పతనానికి కారణమయ్యింది ?

(బాబరు, జహంగీర్, ఔరంగజేబు, షాజహన్)

ఖ) భారతదేశం నుండి మొగల సింహసనాన్ని ఎవరు తీసుకొని పొయెను ?

(బైరాంఖాన్, శివాజీ, నాదీర్షా, అహమ్మద్ షా)

గ) ఏ విదేశీ సుల్తాన్ చేతిలో మూడవ పానపట్టు యుద్ధంలో మహారాష్ట్రులు ఓడిపొయెను ?

(తైమూర్‌లంగ్, నాదీర్షా, అహమ్మద్‌షా అబ్దాలి, రాబర్ట్ క్లైవు)

ఘ) నాదర్షా భారతదేశంపై ఎప్పుడు దండెత్తి వచ్చెను ?

**(1542, 1739, 1748, 1761)**

3. మొగల సామ్రాజ్య పతనానికి ఆర్థిక, మత కారణాలలో ఏవి ముఖ్యమని మీరు భావిస్తున్నారు ?

4. మహారాష్ట్రులు, బెంగాల్ పాలకులలో ఎవరు మొగల సామ్రాజ్య పతనానికి అధిక కారకులయ్యారు ?

5. ఏ విదేశీ దండయాత్ర మొగల సామ్రాజ్యానికి అధికంగా నష్టం కలిగించింది ?

### మీరు చేయవలసిన పని :

మొగల చక్రవర్తుల ఫొటోలను సంపాదించి, వారి ముఖ్య కార్యక్రమాలను గూర్చి రాయండి.

## ఏడవ అధ్యాయం

# ఒడిశాలో సూర్య వంశ పాలకులు

గంగ వంశ పతనం తరువాత ఒడిషాలో ఒక కొత్త రాజవంశం అవతరించింది. అది సూర్యవంశంగా ప్రసిద్ధి గాంచింది. ఈ వంశపు రాజులు "గజపతి" బిరుదును కలిగి ఉండేవారు. సూర్యవంశ రాజుల పాలనలో ఒడిషా ప్రజలు సామాజిక, సాంస్కృతిక ఉన్నతి గాంచియుండిరి.

### కపిలేంద్రదేవు (క్రీ.శ. 1435-1467) :

కపిలేంద్రదేవు సూర్యవంశ స్థాపకుడు. అతడు గంగ వంశంలో చివరి రాజైన నాల్గవ భానుదేవుని సేనాపతిగా ఉండెను. అతడు సంతానం లేని వాడగుట వల్ల అతని మరణం తరువాత తన శక్తి, మంత్రుల సహకారం వల్ల క్రీ.శ. **1435**లో కపిలేంద్రదేవు సింహాసనంనను అధిరోహించెను. ఆ సంవత్సరం "కపిలాబ్ది"గా వాడుకలోనికి వచ్చింది.

### రాజ్యాల విజయం :

కపిలేంద్రదేవు విచక్షణ గల గొప్ప యోధుడు. అతడు దిగ్విజయ సామ్రాట్‌గా కీర్తి పొందెను. అతడు గౌడలో సుల్తానులను ఓడించి "గౌడెశ్వరీ" అనే బిరుదు పొందెను. దక్షిణాత్యలో శక్తిశాలి అయిన విజయనగర రాజును ఓడించి కర్ణాటక ప్రాంతాన్ని వశపరచుకొని "నవకోటి కర్ణాటి" అనే బిరుదు పొందెను. బహమనీ సుల్తాన్‌ని ఓడించి అతని రాజధాని గుల్బర్గను వశపరచుకొనెను. దీనితో అతడు "కలబర్గేశ్వర" బిరుదు పొందెను.

అతని విశాల సామ్రాజ్యం ఉత్తరమందు గంగానది మొదులుకొని దక్షిణమందు కృష్ణానది వరకు వ్యాపించి యుండెను.

అతడు గజపతి గౌడెశ్వరీ నవకోటి కర్ణాటకల బర్గేశ్వర అనే బిరుదుతో గౌరవింపబడెను.

**మీకు తెలుసా ?**

కపిలేంద్రదేవు బిరుదు, గజపతి గౌడెశ్వర నవకోటి కర్ణాటకల బర్గేశ్వర. కపిలేంద్రదేవు పెద్ద ఏనుగుల సైన్యం కలిగియుండుట వల్ల "గజపతి" అనే బిరుదు వచ్చెను. అతడు గౌడ (బెంగాల్) రాజ్యాన్ని జయించుటవల్ల గౌడేశ్వర బిరుదు వచ్చెను. కర్ణాటక (విజయనగరం) ప్రాంతాన్ని జయించుట వల్ల నవకోటి కర్ణాటకల బర్గేశ్వర బిరుదు వచ్చెను.

మీ ప్రాంతంలో పూర్వం ప్రసిద్ధిగాంచిన వారికున్న బిరుదులను తెలుసుకొని కొన్ని ముఖ్య వ్యక్తుల పేర్లను వారికి గల బిరుదులను రాయండి.

## రాజ్య పరిపాలన - ఇతర కార్యక్రమాలు :

కపిలేంద్రదేవు గొప్ప పరిపాలకునిగా చరిత్రలో ప్రసిద్ధి గాంచెను. అతడు ప్రజాభిమానం గల చక్రవర్తి అతడు రాజ్యంలో అనేక ప్రాంతాలు తిరిగి ప్రజల కష్టసుఖాలను తెలుసుకొనేవాడు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేవాడు. ఇతడు ఉప్పు, ముత్యాలుపై గల పన్నులను తొలిగించెను. ఇతని పాలనలో సామాన్య ప్రజలు ప్రాణాలకు, సంపదలకు రక్షణ ఉండేది. ప్రజలు సుఖశాంతులతో జీవించేవారు. అతని కాలంలో రాజ్యంలో ఆర్థిక పరిస్థితి ఉన్నతంగా ఉండెను. రైతులు, వర్తకులు ఉన్నతి వల్ల ఆర్థిక పరిస్థితులు ఉన్నతి గాంచెను.

కపిలేంద్రదేవు రాజ్యంలో మీరు ఉంటే ఏఏ సదుపాయాలు పొంది ఉండేవారో ఆలోచించి రాయండి.

కపిలేంద్రదేవు కళలను, సాహిత్యాన్ని పోషించెను. భువనేశ్వర్ సమీపంలోని కపిలేశ్వర శివమందిరం ఇతని కాలంలో నిర్మించబడింది. అతడు కపిలేశ్వర పురం, దామోదరపురం అనే రెండు అగ్రహారాలను నిర్మించెను. సంస్కృత భాష, సాహిత్యంలో ఇతనికి అపార పాండిత్యం ఉండేది. ఇతడు "పరశురామ విజయం" అనే సంస్కృత నాటకాన్ని రచించెను. ఇతని కాలంలో నృసింహ వాజపేయి అనే పండితుడు సంస్కృతంలో "సంక్షేప శరీరిక బర్తిక" అనే గ్రంథం రాసెను. ఇతని పరిపాలన కాలంలో సూద్రముని సరళదాసు ఒడియా భాషలో మహాభారతం, చంఢీపురాణం రచించెను.

దక్షిణ భారతదేశంలో పరిపాలనా పర్యవేక్షణలో ఉన్న సమయంలో కృష్ణానదీ తీరంలో 1467లో కపిలేంద్రదేవు చనిపోయెను.

"పరశురామ విజయం" వంటి మరికొన్ని సంస్కృత కావ్యాలను సంపాదించి వాటి జాబితాన తయారు చేయండి.

### మీకు తెలుసా ?

- శాసన (అగ్రహారం) కేవలం బ్రాహ్మణులు నివసించే గ్రామానికి ఒడియాలో శాసన అని అందురు. దీన్ని తెలుగులో అగ్రహారం అందురు. ఒడిషాలో రాజులు బ్రాహ్మణులను పోషించి వారికి అగ్రహారం దానం చేసేడివారు.
- హంబేరుడు - ఇతడు కపిలేంద్రదేవు జ్యేష్ఠ పుత్రుడు. దక్షిణాన జయించుటలో అతడు ప్రముఖపాత్ర నిర్వహించెను. కపిలేంద్రదేవు చనిపోవుటకు ముందు తన చిన్న కుమారుడు పురుషొత్తమ దేవును ఒడిషా రాజుగా ప్రకటించుట వల్ల అతని మరణం తరువాత హంబేరుడు పురుషొత్తముని వ్యతిరేకించెను.

## పురుషోత్తమ దేవు (క్రీ.శ. 1467-1497) :

పురుషోత్తమ దేవు కపిలేంద్ర దేవు కుమారుడు. తండ్రి మరణం తరువాత క్రీ.శ. 1467లో అతడు సింహాసనానికి వచ్చెను. ఆ సమయంలో కపిలేంద్రదేవు పెద్ద కుమారుడు హంబేరునితో సోదర వివాదం జరిగింది. దీన్ని అవకాశంగా తీసుకొని శత్రురాజులు బలవంతులయ్యారు.

### రాజ్యపాలన :

కపిలేంద్ర దేవు మరణాన్ని అవకాశంగా తీసుకొని ఉదయగిరి రాజైన సాల్వ నరసింహుడు దక్షిణంలో ఒడిషాకు చెందిన కోటలను వశపరచుకొన్నాడు. పురుషోత్తమ దేవు గొప్ప సైన్యంతో వెళ్లి సాల్వ నరసింహుని ఓడించి ఉదయగిరి రాజ్యాన్ని వశపరచుకొనెను. సాల్వ నరసింహుడు పురుషోత్తమ దేవుతో సంధి చేసుకొని తన రాజ్యాన్ని తిరిగి పొందగలిగెను, మరియు సాల్వ రాజు తన కూతురుని పురుషోత్తమ దేవుకి ఇచ్చి వివాహం జరిపెను.

> **మీకు తెలుసా ?**
>
> ❖ పురుషోత్తమ దేవు కంచిని వశపరచుకున్నట్లు ఒడిషాలో ఉన్న మాట. అతడు పల్లవుల రాజధాని కాంచీపురంను వశపరచుకొలేదు. అతడు ఉదయగిరి రాజ్యాన్ని వశపరచుకొనెను. అది ప్రజల నోట కంచిగా ప్రచారం జరిగింది.

❖ కంచిని వశపరచుకొనుట : పురుషోత్తమ దేవు కంచిని వశపరచుకున్నట్లు ఒడిషా నోళ్ళలో ఉన్న మాట అతడు పల్లవుల రాజధాని కాంచీపురంను వశపరచుకొలేదు. అతడు ఉదయగిరి రాజ్యాన్ని వశపరచుకొనెను. కింది పదాలను ఉపయోగించి కథను రాయుము.

❖ జగన్నాథుడు, నల్ల-తెల్ల గుర్రములు, పురుషోత్తమ దేవు, సాల్వ నరసింహుడు, పద్మావతి దేవి, చండాలుడు, తెలివైన మంత్రి రథయాత్ర, వాకిలి-ఊడ్చుట, పురుషోత్తమ దేవులా పద్మవతి దేవి వివాహము.

బహమనీ సుల్తాన్లు రాజమహేంద్రవరం (రాజమండ్రి)ని వశపరచుకొనెను. పురుషోత్తమ దేవు బహమనీ రాజ్యాన్ని వశపరచుకొని రాజమహేంద్రవరంతో పాటు కృష్ణా గోదావరి మధ్య ప్రాంతాన్ని వశపరచుకొని గజపతి సామ్రాజ్యంలో కలిపివేసెను.

### రాజ్య పరిపాలన ఇతర కార్యక్రమాలు :

పురుషోత్తమ దేవు ధార్మికుడు. ప్రజా వాత్సల్యం కలవాడు. చక్కని పరిపాలకుడు. అతడు 16 బ్రాహ్మణ అగ్రహారాలను నిర్మించెను. సంస్కృతి, సాహిత్యం, మతం నందు అతనికి అపార జ్ఞానం కలదు. అతడు అభినవ గీతాగోవిందం అనే గ్రంథాన్ని రచించినట్లు భావిస్తున్నారు.

పురుషోత్తమ దేవు క్రీ.శ. 1497లో చనిపోయెను.

పురుషోత్తమ దేవు చక్కని పరిపాలకుడు. దీనిని ప్రతికూలంగా, అనుకూలంగా ఆలోచించి రాయండి.

## ప్రతాపరుద్ర దేవు (క్రీ.శ. 1497-1538) :

ప్రతాపరుద్ర దేవు సూర్యవంశంలో చివరి రాజు. పురుషోత్తమ దేవు తరువాత అతని కుమారుడు ప్రతాపరుద్ర దేవు క్రీ.శ. **1497**లో సింహాసనానికి వచ్చెను. ప్రతాపరుద్ర దేవు రాజైన తరువాత ఒడిషాకు బాహ్య శత్రువులు ఒత్తిడి పెరిగిపోయింది. గజపతి సామ్రాజ్య పతనానికి మార్గమయ్యింది.

### శత్రువులతో యుద్ధం :

ప్రతాపరుద్ర దేవు దక్షిణాదిలో విజయనగరంలో పోరాటం సాగించెను. అదే సమయంలో బెంగాల్ సుల్తాన్ అల్లాఉద్దీన్ హుస్సేన్‌షా సైన్యం ఒడిషాపై దండెత్తి వచ్చెను. ఆ వార్త విన్న ప్రతాపరుద్రుడు సైన్యంతో వెను తిరిగి వచ్చి శత్రు సైన్యాన్ని ఒడిషా నుంచి తరిమి వేసెను.

ప్రతాపరుద్ర దేవు దక్షిణాది నుండి తిరిగి రానిచో ఏమయ్యిందేదో ఆలోచించి రాయండి.

ఆ సమయంలో విజయనగర రాజ్యాన్ని పరిపాలిస్తున్న రాజు కృష్ణదేవరాయులు గొప్ప ప్రతాపశాలిగా పెరుగసాగెను. అతడు ఉదయగిరితొ పాడు ఒడిషాలో అనేక ప్రాంతాలను ఆక్రమించుకొని సింహచలం వరకు చేరుకొనెను. ప్రతాపరుద్రుడు అతన్ని ఎదిరించి ఓడిపోయెను. ఒడిషా రాజ్యంలో కొంత భాగంతో పాటు తన కుమార్తె జగన్మోహినిని ఇచ్చి కృష్ణదేవరాయులుతో వివాహం జరిపించెను. ఈ దండయాత్ర లన్నింటి ఫలితంగా ఒడిషాలో గజపతుల పరిపాలన బలహీనమై పోయింది.

ఒకవేళ ప్రతాపరుద్ర దేవు కృష్ణదేవరాయులతో సంధి చేసుకొన కుండినచో ఏమయ్యిందేదొ తోటివారితొ ఆలోచించి రాయండి.

**మీకు తెలుసా ?**

వీరభద్రుడు : ప్రతాపరుద్ర దేవుని ఒకే ఒక కుమారుడు. అతడు దక్షిణాదిలో కొండవీటి దుర్గాన్ని వశపరచుకొనే సమయంలో విజయనగర సైనికులు చేతికి చిక్కెను. అతన్ని కృష్ణదేవరాయ ఆస్థానంలో ఒక సామాన్య వ్యక్తిగా ఉండమనడంతో అవమానాన్ని భరించలేక తనకు తాను పొడుచుకొని చనిపొయెను. దీనివల్ల ప్రతాపరుద్ర దేవు బలహీనుడయ్యెను.

## కళలు - సాహిత్య పోషణ :

ప్రతాపరుద్ర దేవు జనరంజ పాలకునిగా ప్రసిద్ధి గాంచెను. ఇతడు గొప్ప కవి. విద్యావంతుడు. ఇతడు సంస్కృతిలో రాసిన "సంస్కృతి విలాసం" హిందూ చట్టాలకు సంబందించిన ఒక అమూల్య గ్రంథం. ఈ కాలంలో జగన్నాథదాస్ ఒడియాలో "భాగవతం" బలరాందాస్ దండి రామాయణం రచించారు. రాయ రామానందుడు "జగన్నాథ వల్లభ" అనే నాటకాన్ని రాసెను. అనేక మంది కవులు, పండితులను ప్రతాపరుద్రుడు పోషించెను.

### మీకు తెలుసా ?

పంచసఖులు : బలరామ దాసు, జగన్నాథ దాసు, అనంత దాసు, అచ్యుతానంద దాసు, యశీవంత దాసులను పంచసఖులు అందురు. వీరు ప్రతాపరుద్రునికి సమకాలికులు వీరి రచనలు ఒడియా సాహిత్యంలో అమూల్య సంపద.

ప్రతాపరుద్రుని కాలంలోని పంచసుఖాలతో జగన్నాథదాసు బలరామదాసు రచనలు తెలుసు. మరి మిగిలిన ముగ్గురి రచనలను పెద్దవారిని అడిగి తెలుసుకొని రాయండి.

ప్రతాపరుద్రుడు పూరీ దేవాలయంలో బెడా మధ్యలో ముక్తి మండపం కట్టించెను. అతడు కటక్ సమీపంలో ధవలేశ్వర మందిరాన్ని, ఢెంకనాల్‌లో కపిలాసి పర్వతంపై చంద్రశేఖర మందిరాన్ని నిర్మించెను.

ప్రతాపరుద్రదేవుడు శ్రీ చైతన్యుని భోదనలు విని వైష్ణవ మతముని స్వీకరించెను. ఇతడు క్రీ.శ. **1538**లో చనిపొయెను.

ప్రతాపరుద్రుని కాలంలో జరిగిన సంఘటనలలో ఏది గొప్పదో తెలుసుకొని రాయండి.

## ముకుంద హరిచందనుడు :

ప్రతాపరుద్ర దేవు తరువాత అతని మంత్రి గోవింద విద్యాధరుడు కుట్ర పన్ని ఒడిషాకు రాజయ్యెను. అతడు బోయి వంశాన్ని స్థాపించెను. గోవింధ విద్యాధరుని తరువాత అతని కుమారడు చక్రప్రతాపుడు రాజయ్యెను. అతని తరువాత ముకుంద హరిచందనుడు (క్రీ.శ. **1560--1568**) పరిపాలించెను.

### మీకు తెలుసా ?

తెలెంగా ముకుంద్ : గజపతి సామ్రాజ్యంలో రాజమహెంద్ర ప్రాంతంలో పరిపాలిస్తున్న చాలుక్య వంశంలో ఇతడు జన్మించెను. అందువల్ల అతడు ఒడిషా చరిత్రలో "తెలంగా ముకుంద" పేరుతో ప్రసిద్ధి చెందాడు. అతడు ప్రతాపరుద్రుని సైన్యవాహినిలో ఒక ప్రధాన సైనికుడు. గోవింద విద్యాధరుని కాలంలో అతడు కటక్ పట్టణంలో శాసనునిగా ఉండేవాడు. అతడు మధ్య ముకుంద హరిచందనగా ప్రసిద్ధి చెందాడు.

ఒడియాలో తెలెంగా అనగా తెలుగు అని అర్ధం.

ఒడిషాలో అతడు చివరి స్వతంత్ర రాజు. అతడు కటక్ బారబాటి దుర్గములో నవతళ అను కోటను నిర్మించెను.



బార్‌బాటి దుర్గం

## సామ్రాజ్య వ్యాప్తి :

ముకుంద హరిచందనుడు క్రీ.శ. 1560లో సింహాసనానికి వచ్చెను. అప్పటి నుండి అతడు ముకుందదేవునిగా ప్రఖ్యాతి చెందును. ఒడిషాలో అంతర్గత అల్లకల్లోలను అవకాశంగా తీసుకొని బెంగాల్ నవాబు గియాజుద్దీన్ జలాల్‌షా క్రీ.శ. 1560లో ఒడిషాపై దండెత్తి వచ్చెను. దండెత్తి వచ్చి జాజిపూర్ వరకు ఆక్రమించుకొనెను. ముకుంద దేవు గియాజుద్దీన్‌ని ఓడించి ఒడిషా సామ్రాజ్య సరిహద్దును గంగానది వరకు విస్తరించెను. ఈ విజయ చిహ్నంగా అతడు హుగ్లీ జిల్లాలో గంగానదీ తీరంలో త్రివేణీ ఘాట్‌ని నిర్మించెను.

## యుద్ధాలు - విపత్తులు :

మొగల చక్రవర్తి అయిన అక్బర్ బెంగాల్‌ని జయించదలచి ముకుంద దేవునితో సంబంధాలు పెంచుకొనెను. దీనివల్ల బెంగాల్ నందు అఫగన్ సుల్తాన్ సులేమాన్ కార్ని కోపిష్ఠుడై క్రీ.శ. 1568లో తన సైన్యాన్ని రెండు భాగాలుగా విభజించి ఒడిషాపై దండెత్తి వచ్చెను. సులేమన్ కార్నితో యుద్ధం చేసి ముకుందదేవు ఓడిపాయెను. కార్ని యొక్క మరొక సైనిక భాగం అతని కుమారుడు జయడిద్, సైన్యాధిపతి కలహపడి నాయకత్వంలో కటక్‌ను వశపరచుకొనెను. అదే సమయంలో సారంగ గౌడ సామంత రాజైన రామచంద్రభంజి ముకుందదేవుకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి తనకుతానుగా గజపతి రాజుగా ప్రకటించుకొనెను.

అతనికి తగిన బుద్ధి చెప్పాలని గంగానదీ తీరం నుండి వస్తున్న సమయంలో రామచంద్ర భంజితో జాజిపూర్ దగ్గరగా గౌహరిటికరా వద్ద క్రీ.శ. **1568**లో ముకుందదేవు యుద్ధం చేసెను. ఈ యుద్ధంలో ముకుందదేవు చనిపోయెను. ముకుందదేవు తరువాత ఒడిషా స్వాతంత్ర్యం కొల్పోయెను.

కలాపహడ్ గూర్చి తెలుసుకొని రాయండి.

**మనం ఏం తెలుసుకున్నాం :**

- సూర్యవంశపు రాజైన కపిలేంద్ర దేవు గజపతి గౌడెశ్వర నవకోటి కర్ణాటకల బల్గేశ్వర బిరుదు పొంది యుండెను.
- పురుషోత్తమ దేవు దక్షిణాదిలో ఉదయగిరి రాజ్యాన్ని జయించెను.
- ప్రతాపరుద్రదేవు సూర్యవంశంలో చివరి రాజు.
- ముకుంద హరిచందనుడు ఒడిషాలో చివరి స్వతంత్ర రాజు.

## ప్రశ్నలు

**1. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

క) కపిలేంద్రదేవు రాజ్య విజయాలను గూర్చి రాయండి ?

ఖ) ప్రతాపరుద్ర దేవుకి, కృష్ణదేవరాయులకి మధ్య గల సంబంధాన్ని గూర్చి రాయండి.

గ) ప్రతాపరుద్ర దేవుని కాలంలో ఉత్పత్తి అయిన సాహిత్యం గూర్చి రాయండి.

ఘ) ముకుంద హరిచందనుడు, సులేమాన్ కార్నిల మధ్య యుద్ధ ఫలితాలు ఏవి ?

**2. బ్రాకెట్లలో సరైన పదాన్ని ఎంచి ఖాళీలను పూర్తి చేయండి.**

క) సూర్యవంశాన్ని __________ స్థాపించెను.

(ముకుంద దేవు, కపిలేంద్ర దేవు, పురుషోత్తమ దేవు, ప్రతాపరుద్ర దేవు)

ఖ) చండీ పురాణంను __________ రచించెను.

(బలరాం దాసు, అనంత దాసు, సరళ దాసు, జగన్నాథ దాసు)

గ) కపిలేంద్రదేవు పెద్ద కుమారుని పేరు __________.

(పురుషోత్తమ దేవు, ప్రతాపరుద్ర దేవు, హంబేరుడు, సాల్వ నరసింహుడు)

ఘ) అభినవ గీతాగోవిందంను __________ రచించెను.

(ప్రతాపరుద్ర దేవు, కపిలేంద్ర దేవు, పురుషోత్తమ దేవు, సరళదాసు)

ఙ) __________ ఒడిషాలో చివరి స్వతంత్ర రాజు.

(ప్రతాపరుద్ర దేవు, గోవింద విధ్యాధరుడు, కపిలేంద్ర దేవు, ముకుంద హరిచందనుడు)

**3. కింది పదాలను జతచేయండి.**

| 'క' స్తంభం | 'ఖ' స్తంభం |
|---|---|
| క్రీ.శ. 1497 | కపిలేంద్ర దేవు సింహాసన ఆరోహణ |
| క్రీ.శ. 1538 | ముకుందదేవు సింహాసన ఆరోహణ |
| క్రీ.శ. 1560 | పురుషోత్తమ దేవు మరణం |
| క్రీ.శ. 1435 | ప్రతాపరుద్ర దేవుని మృత్యువు |

**4. క్లుప్తంగా రాయండి.**

కపిలాబ్ధి, సాల్వ నరసింహుడు, కృష్ణదేవరాయులు, హుస్సేన్ షా, ప్రతాపరుద్ర దేవు యొక్క సాహిత్యాభిలాష, గియాజుద్దీన్ జలాల్‌షా, గొహిరీటికిరా

5. కింది వాక్యాలలో గీతలున్న పదాలు మార్చకుండా తప్పులుంటే సరిదిద్ది రాయండి.

క) పురుషోత్తమ దేవు గజపతి గౌడెశ్వర నవకోటి కర్ణాటకల బర్గేశ్వర అను బిరుదు కలిగియుండెను.

ఖ) రాయ రామానందుడు కపిలేశ్వర దేవు యొక్క పెద్ద కొడుకు.

గ) చండీ పురాణం ఒడియా మహాభారతంలను బలరామదాసు రాసెను.

ఘ) ప్రతాపరుద్ర దేవు గంగానది తీరంలో త్రివేణి ఘాట్‌ని నిర్మించెను.

6. కపిలేంద్రదేవు గజపతి గౌదేశ్వర నవకోటి కర్ణాటకల బల్గేశ్వర బిరుదు పొంది యుండుటకు కారణాలేవి ?

7. ఒడిషాలో సూర్యవంశ రాజుల పాలనలో రాయబడిన సాహిత్య గ్రంథాల జాబితా రాయండి.

8. ముకుంద హరి చందనను ఒడిషాలో చివరి స్వతంత్ర రాజనుటకు కారణమేమి ?

9. కపిలేంద్ర దేవు లేక ప్రతాపరుద్ర దేవు పాలనలో ఒడియా సాహిత్యం అధికంగా అభివృద్ధి చెందిందనుటకు నిదర్శణాలను చూపండి.

## మీరు చేయవలసిన పని :

బరబటీ దుర్గం యొక్క చిత్రాన్ని సంపాదించి దానికి సంబందించిన వివరణ రాయండి.




రాజనీతి శాస్త్రము



# భారత రాజ్యాంగం

## ప్రవేశిక స్వరూపం

భారత ప్రజలమైన మేము ఈ భారతదేశాన్ని సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, (ప్రజాస్వామ్య, గణతంత్ర) రాజ్యంగా రూపొందించడానికి భారత పౌరులందరికి సాంఘిక, ఆర్థిక రాజకీయ న్యాయాన్ని, ఆలోచనలోనూ, భావ ప్రకటనలోనూ, మత విశ్వాసంలోనూ, ఆరాధనలోనూ, స్వేచ్ఛను జీవిత అవకాశాలలో సామాజిక విషయాలలోనూ సమానత్వాన్ని, వ్యక్తి గౌరవాన్ని, జాతీయ ఐక్యతను, సమగ్రతను పెంపొందించుకోవడానికి విధంగా సౌభ్రాతృత్వాన్ని కల్పించి ఈ రాజ్యాంగ పరిషత్తులో చర్చించి, తీర్మానించి, పరిగ్రహించి చిట్టరూపంలో మాకు మేము **26** నవంబరు **1949** నాడు సమర్పించుకుంటున్నాము.

1వ అధ్యాయం

# రాజ్యాంగం
# (CONSTITUTION)

పట్టణాలు, బజారులు, పండగలు, ఉత్సవాలు, యాత్రలు, తిరునాళ్ళు మొదలైన చోట్ల ప్రజల రద్దీని నియంత్రించుట కొరకు, పట్టణాలలో ప్రజలు, వాహనాలు నియంత్రణ కొరకు పోలీసు ఆజమాయిసి అవసరమగుచున్నది.

అధే విధంగా మరొక ఉదాహరణ చూడండి. వర్షాకాలంలో అధికంగా వర్షం కురిసినచో నదీ తీరాలను తాకుతూ ఉన్న పల్లెలు, పట్టణాలు నీట మునిగి పోతుంటాయి. కాని నదికి ఆనకట్ట నిర్మించి ప్రవాహాన్ని నియంత్రించినచో అది ఒడ్డులు దాటి ప్రవహించదు. ప్రజలకు ఇబ్బందులు ఎదురవ్వవు. ఆనకట్ట నీటిని నియంత్రిస్తుంది.


పోలీసులు అనేక చర్యలను తీసుకొని ప్రజలకు సహాయపడుతున్నట్లు, ఆనకట్ట నదీ నీటిని నియంత్రించి కట్టలు తెంచుకొని ప్రవహించకుండా ఉండునట్లు ఒక దేశం యొక్క రాజ్యాంగం ఆ దేశ ప్రజలను క్రమశిక్షణలో ఉంచి ప్రభుత్వాన్ని నియంత్రించును. ప్రభుత్వ భాద్యతలను పెంచుతుంది.

## రాజ్యాంగం అంటే ఏమిటి ?

రాజ్యాంగం అంటే మనకు ఏం అర్యమయ్యింది ? రాజ్యాంగమన్నది ఒక రాష్ట్రం (దేశం) యొక్క మౌళిక చట్టం. ఈ మౌళిక చట్టం ద్వారా ప్రభుత్వాన్ని ఏర్పరుస్తుంది. వివిధ రకాల ప్రభుత్వాల (పార్లమెంటరీ ప్రభుత్వం, ప్రజాసామ్య తరహా ప్రభుత్వం, యునిటరీ ప్రభుత్వం, ఫెడరల్ ప్రభుత్వం, ప్రజాసామ్య ప్రభుత్వం మొదలైనవి) సార్వభౌమధికారాన్ని సక్రమంగా నియంత్రించుట, విభజన చేయవచ్చును. రాజ్యాంగం లేనిది ఆధునిక దేశాన్ని ఉహించలేము. ముఖ్యంగా ఒక ఫెడరల్ దేశంలో రాజ్యాంగ అవసరం ఎంతగానో ఉన్నది. ఎందుకంటే ఒక రాజ్యాంగం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికార పంపకం జరుగుతుంది. వాటి వివాదాలకు పరిష్కారం లభిస్తుంది. దేశంలో రాజ్యాంగం సర్వోన్నత చట్టం. మిగిలిన చట్టాలన్ని రాజ్యాంగానికి లోబడి ఉంటాయి.

**ఫయినర్ అభిప్రాయం ప్రకారం :**
రాజ్యాంగం అన్నది మౌళిక రాజకీయ సంస్థల యొక్క ఒక వ్యవస్థ అగును.

**విలసి అభిప్రాయం :**
రాజ్యాంగం అన్నది నియమాల హారం. ప్రభుత్వ అధికారాలు, పౌరహక్కులు. ప్రభుత్వం – ప్రజల మధ్య గల సంబంధం యొక్క సమన్వయం.




### మనం ఏం నేర్చుకున్నాం :

రాజ్యాంగం అంటే మనం కింది విషయాలను తెలుసుకుంటాం :

క) ప్రభుత్వం ఏర్పాడుట : అధికారం

ఖ) దేశ సుపరిపాలనకై నియమాలు, విధానాలు

గ) ప్రజలు-ప్రభుత్వం మధ్య సంబంధాలు

ఘ) ప్రజల హక్కులు-బాధ్యతల వివరణ, రక్షణ

రాజ్యంగాన్ని ముఖ్యంగా రెండు తరగతులుగా విభజించెను.

1) వికసిత రాజ్యాంగం

2) రాజ్యాంగ నిర్మాణం సభ ద్వారా నిర్మితం.

### 1) వికసిత రాజ్యాంగం :

ఈ రాజ్యాంగాన్ని ఎవరూ నిర్మించలేదు. ఇది అప్పుడప్పుడు జరిగే సంఘటనలు, చారిత్రిక విశ్లేషనలు, వికసిత రాజకీయ అవసరాలు ద్వారా వికసిత

**మీకు తెలుసా ?**

❖ క్లుప్తంగా చెప్పాలంటె రాజ్యాంగం అనగా కేవలం లిఖిత రాజ్యాంగమగును. దీనియందు ప్రభుత్వ అధికారాలు, నిర్మాణంలో ప్రజల అధికారాలు, బాధ్యతలు (కర్తవ్యాలు) రాయబడి ఉంటాయి. కాని విశాలర్థంలో రాజ్యాంగం అనగా లిఖిత రాజ్యాంగ నడవడికలు వాటి ద్వారా ప్రభుత్వధికారాలు పని చేయగలిగినచో దాన్ని రాజ్యాంగం అందురు.

❖ బ్రిటన్‌లో రాజ్యాంగం వికసిత రాజ్యాంగానికి తిరుగులేని ఉదాహరణ.

రాజ్యాంగం ఏర్పడుతుంది. ఈ విధమైన రాజ్యాంగం సామాజిక ఆచారాలు, సాంప్రదాయాలు నడవడికలు, రీతులు పరంపరపై ఆధారపడియుండెను.

మీ సమాజంలో వివిధ సాంప్రదాయలకు ఉదాహరణ ఇవ్వండి.




**2) రాజ్యాంగ నిర్మాణ సభ ద్వారా ఏర్పడిన రాజ్యాంగం :**

ప్రజలచే ఎన్నుకొబడిన ప్రతినిధుల ద్వారా రాజ్యాంగ నిర్మాణ సభ ఆహ్వానించబడును. ఆ సభ లేక అధికారం పొందిన సంస్థ ద్వారా రాయబడినచో అట్టి రాజ్యాంగాన్ని లిఖిత రాజ్యాంగం అందురు. ఈ రాజ్యాంగానికి ఒక నిర్థిష్టమైన పద్ధతి అవసరం.

**మీకు తెలుసా ?**
అమెరికా సంయుక్త రాష్ట్రాలు, భారతదేశం, ఫ్రాన్స్ మొదలైన దేశాలలో లిఖిత రాజ్యాంగాలు గలవు.

ఏఏ పరిస్థితులలో ఒక లిఖిత డాక్‌మెంట్, రాజ్యాంగ అవసరం ఏర్పడునో ఆలోచించి రాయండి.

**లిఖిత రాజ్యాంగం (Writtern Constitution) :**

లిఖిత రాజ్యాంగం అన్నది ఒక దేశం యొక్క రాజ్యాంగ చట్టం. ఆ దేశ ప్రభుత్వం, ప్రజలు దాన్ని మన్నించి తీరవలసి ఉంటుంది. ప్రభుత్వ నిర్మాణం, ప్రభుత్వం యొక్క వివిధ భాగాలు, వీటి మధ్య అధికారాల విభజన పౌరులు అధికారాలు, రక్షణకారి ప్రభుత్వం పౌరుల మధ్య గల సంబంధం గుర్చి వివరించి యుండును. ఇది ఒక దేశం యొక్క సర్వోన్నత చట్టం.

**మీకు తెలుసా ?**
గరనర అభిప్రాయం ప్రకారం :
లిఖిత రాజ్యాంగం అన్నది బాగా ఆలోచించిన ప్రణాళిక. ఇది రాజ్యాంగ నిర్మాణ సభ లేక అధికారం పొందియున్న సభ ద్వారా ఆమోదింపబడి యుండును.

ఒక లిఖిత రాజ్యాంగాన్ని న్యాయవాదుల స్వర్గం (Lawyers Paradise) అని అందురు.

ఒకప్పుడు భారతీయ రాజ్యాంగం ప్రపంచంలో అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా గుర్తింపబడింది. కాని ఇప్పుడు యుగొస్లావియా రాజ్యాంగం ప్రపంచంలో అతి పెద్ద రాజ్యాంగం అయ్యింది.

ప్రపంచంలో ఏఏ దేశాలలో లిఖిత రాజ్యాంగం గలదో అటువంటి ఆరు దేశాల పేర్లు తెలుసుకొని రాయండి.

కొంతమంది రాజ్యాంగ వేత్తల అభిప్రాయాన్ని అనుసరించి ఒక దేశం యొక్క భవిష్యత్తును దృష్టిలో నిడుకొకుండా లిఖిత రాజ్యాంగం తయారు చేయడమన్నది. ఒక టైలరు ఒక వ్యక్తి యొక్క భవిష్యత్తు శరీర వికాసాన్ని దృష్టియందు లేకుండా వర్తమానంలో దుస్తులు తయారు చేయుటతో సమానం.

**మీకు తెలుసా ?**

అమెరికా సంయుక్త రాష్ట్రాల రాజ్యాంగం ప్రపంచంలో మొట్టమొదటి లిఖిత రాజ్యాంగం. ఇది **1789**లో అమలులోకి వచ్చింది.

**1946**లో కేబినేట్ మిషన్ సలహాను అనుసరించి భారతదేశంలో లోక ప్రతినిధులు తీసుకొని ఒక రాజ్యాంగ నిర్మాణ సభ ఏర్పడింది. ఈ సభ **1949** నవంబర **26**వ తేదిన పని పూర్తి చేసింది. **1950**లో సంవత్సరం జనవరి **26**వ తేదీ నుండి ఈ లిఖిత రాజ్యాంగం భారతదేశంలో అమలులోకి వచ్చింది.

రెండు గ్రూపుల మధ్య క్రికెట్ ఆట జరుగుతుండగా రిఫరీ తీసుకున్న ఒక నిర్ణయాన్ని ఒక గ్రూపు అంగీకరించగా, మరొ గ్రూపు అంగీకరించలేదు. అప్పుడు రిఫరీ ఏం చేస్తాడు ?

## అలిఖిత రాజ్యాంగం (Unwrittern Constitution) :

అలిఖిత రాజ్యాంగం రాజ్యాంగ సభ ద్వారా తయారుకాదు, లేక ఏదైనా ఒక పుస్తకం గాని లిఖిత పత్రం గాని ముద్రితపై వెలుబడదు. దీని ఉత్పత్తి ముఖ్యంగా సంప్రదాయాలు, ఆచారాలు, నడవడిక పై ఆధారపడి యుండును. అధికారాలు కొన్ని నిర్దిష్టమైన లిఖిత చట్టాలుగా, సంప్రదాయాల ద్వారా పర్యవేక్షించినవిగా ఉండును.

ప్రతీ సమాజం, కుటుంబం, వర్గం మధ్య వివిధ సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ఉండును. ఆ సాంప్రదాయాలను మన్నించనిచో ఏమగును ?

ఒక లిఖిత రాజ్యాంగంలో కూడా అన్ని విషయాలు పూర్తిగా లిఖితమై ఉండవు. అమెరికా సంయుక్త రాష్ట్రాలు, భారతదేశ రాజ్యాంగాలు లిఖిత రాజ్యాంగా లైనప్పటికీ ఈ

**మీకు తెలుసా ?**

ప్రపంచంలో ఏ రాజ్యాంగం కూడా సంపూర్ణంగా అలిఖితం కాదు. **1215**లో మాగ్నాకార్టా, **1628**లో పిటిసన్ ఆఫ్ రైట్స్, **1911**లో పార్లమెంటరీ యాక్టు మొదలైన వాటిని ఇంగ్లాండ్ రాజ్యాంగ పత్రాలుగా స్వీకరించడమయ్యింది. ఇంగ్లాండ్ రాజ్యాంగం ఒక అలిఖిత రాజ్యాంగానికి ఉదాహరణ.

రాజ్యాంగంలో ఆచారాలు, సాంప్రదాయాలు, సామాజిక కట్టుబాటులు, నడవడికలు వంటి అనేక అలిఖిత విషయాలు ఉండును.

గార్నణ అభిప్రాయాన్ని అనుసరించి ఒక అలిఖిత రాజ్యాంగంగా అధిక భాగం చట్టాలు అలిఖితలు కాని చట్టాలు అలిఖితలు కావు.

తెలుసా ?

భారత రాజ్యాంగంలో అధిక మేజారిటీ గల పార్టీ నాయకుని రాష్ట్రపతి ప్రధానమంత్రిగా నియమించుటను రాజ్యాంగంలో లిఖిత రూపంలో లేదు. అయినా అది ఒక సాంప్రదాయానికి ఉదాహరణ ఉన్నది.

ఒక లిఖిత, అలిఖిత రాజ్యాంగాలలో ఏది మీకు నచ్చింది ? ఎందుచేత ?

## కఠిన రాజ్యాంగం (Rigid Constitution) :

సులభంగా సరిహద్దులకు, మార్పు చేయుటకు వీలుపడని రాజ్యాంగంను కఠిన రాజ్యాంగం అందురు. దీని సవరణ ప్రణాళిక చాలా జఠిళంగా ఉంటుంది. కఠిన రాజ్యాంగం వలే రాజ్యాంగ చట్టం (Constitution law) సామాన్య చట్టం (Ordinary law) యొక్క మార్పు లేక సవరణ అన్నది ఒకే తరగతికి చెందినవని చెప్పుటకు వీలుపడదు. ఇచ్చట రాజ్యాంగ చట్టం యొక్క సవరణ ప్రణాళిక సామాన్య చట్టం యొక్క సవరణకు పూర్తిగా భిన్నంగా ఉంటుంది. రాజ్యాంగ చట్టం రాజ్యాంగంలోని నిర్దిష్ట పద్ధతిని అనుసరించి సవరించబడును. వ్యవస్థాపక సభ అనుకున్నప్పుడు అనుకున్న విధంగా దాన్ని సవరించలేం. సవరణ కోసం రాజ్యాంగంలో ఒక నిర్దిష్టమైన పద్ధతి పేర్కొనబడియున్నది.

తెలుసా ?

అమెరికా సంయుక్త రాష్ట్రాల రాజ్యాంగం కఠిన రాజ్యాంగం.

రాజ్యాంగంలో గల వ్యవస్థలన్నీ రాజ్యాంగ చట్టంలో అంతర్భాగమై ఉంటుంది.

భారత రాజ్యాంగంలో **368**వ పరిచ్ఛేదంలో రాజ్యాంగ సవరణ ప్రణాళిక వర్ణించబడింది. భారత రాజ్యాంగం ఒక కఠిన రాజ్యాంగ మైనప్పటికి కేంద్ర పార్లమెంటరీ కొన్ని వ్యవస్థలలో సులభంగా సవరణలు చేసింది. అవి కొత్త రాష్ట్రాల ఏర్పాటు, పౌరహక్కులు, రాష్ట్ర విధాన పరిషత్తు ఏర్పాటు, రద్దు చేయుట మొదలైనవి.

ఒక కఠిన రాజ్యాంగంలో రాజ్యాంగ వ్యాఖ్య లేక విశ్లేషణ, అన్వయంలో న్యాయాలయాల నిర్ణయంపై ఆధారపడియుండెను.

## సులభ రాజ్యాంగం (Flexible Constitution) :

రాజ్యాంగ సవరణ ప్రణాళికం అనుసరించి రాజ్యాంగాన్ని రెండు రకాలుగా విభజించడమయ్యింది.

అవి : కఠిన (Rigid) , సులభ (Flexible) రాజ్యాంగాలు

తెలుసా ?

బ్రిటీష్ రాజ్యాంగం సులభ రాజ్యాంగానికి ఉదాహరణ.

ఒక సులభ రాజ్యాంగ సంశోధనా పద్ధతులు చాలా సులభంగా ఉంటాయి. రాజ్యాంగంలోని రాజ్యాంగ చట్టానికి (Constitutional Law) , సాధారణ చట్టానికి (Ordinary Law)కి సవరణ పద్ధతులలో ఎటువంటి మార్పులు ఉండవు. అటువంటి రాజ్యాంగాన్ని సులభ రాజ్యాంగం అందురు. వ్యవస్థాపక సభ సాధారణంగా రాజ్యాంగాన్ని సవరణ చేయగలుగుతుంది.

ఒక కర్రపుల్ల, ఒక బంతిలలో ఏది కఠినమైనది ? ఏది సరళమైనది ?

ఒక సరళ రాజ్యాంగం అన్నది రోడ్డుపైకి లేచి వచ్చే లేత తీగె వంటిది. ఎదైనా వాహనం రోడ్డుపై రాకపోకలు చేయునపుడు లేత తీగెను పక్కకు తొలగించినచో వాహనం ఆదారిలో వెళ్ళిపోయిన తరువాత లేత తీగె తిరిగి తన మొదట స్థితికి చేరుకుంటుంది. అధే విధంగా ఒక సరళ రాజ్యాంగం యొక్క ఆకారానికి భంగం కలిగించకుండా ఏ పరిస్థితిలోనైనా ప్రవేశపెట్ట వచ్చును.

సరళ రాజ్యాంగం ఫెడరల్ దేశానికి పనికిరాదు. ఫెడరల్ దేశం కొరకు లిఖిత, కఠిన రాజ్యాంగం అవసరం. సులభ రాజ్యాంగం మార్పులనుకూలంగా ఉండుటవల్ల దేశ పరిపాలనా రంగంలో స్థిరత్వం ఉండదు. పార్లమెంట్‌లో గల అధికార పార్టీ నాయకత్వంగా పరిపాలించే అవకాశం గలవు.

ఒక కఠిన, సరళ రాజ్యాంగం మధ్య భేదాలు ఏమిటి ?

## రాజ్యాంగాల అవసరం (Need of Constitution) :

ప్రజాస్వామ్యానికి రాజ్యాంగం పునాది వంటిది అనుటలో అతిశయోక్తి లేదు. రాజ్యాంగ అవసరాలను దిగువున ఇవ్వడమైనది.

1. ప్రభుత్వ అధికారాలను నియంత్రించుట.
2. ప్రభుత్వానికి పని చేయుటలో సూచనలిచ్చును.
3. ఒక సామాన్య వ్యక్తిని ఉత్తమ పౌరునిగా తీర్చిదిద్దుటకు సహాయపడును.
4. ప్రస్తుతానికి, భవిష్యత్‌కి అవసరమయ్యే వివిధ కార్యక్రమాలను క్రమశిక్షణతో నిర్వహించే విధానం రాజ్యాంగం ఇస్తుంది.
5. ఒక ఫెడరల్ పరిపాలన వ్యవస్థలో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికార విభజన రాజ్యాంగం తెలియజేస్తుంది.

**తెలుసా ?**

ఒక దేశ రాజ్యాంగాన్ని ఒక నిర్దిష్టమైన కాలానికి అవసరంగా తయారు చేయాలన్నది రాజ్యాంగ మేదావుల అభిప్రాయం ఎందుకంటే కొత్త రాజ్యాంగం ఒక కొత్త యుగానికి ప్రతిక అవుతుంది. రాజ్యాంగం పాతబడినచో కొత్త సమాజంలో అది కలియలేదు. దీనివల్ల పాత రాజ్యాంగాన్ని సవరించవలసి వస్తున్నది. అందువల్ల కఠిన రాజ్యాంగాన్ని సవరించక తప్పదు. అమెరికా సంయుక్త రాష్ట్రాలు రాజ్యాంగం 26 సార్లు సవరించబడింది. కాని భారతదేశ రాజ్యాంగం 104 సార్లు సవరించబడింది. అందుచేత రాజ్యాంగం సరళమైనది, అయినచో కాలంతో పాటు నడవగలుగుతుంది.

6. పౌరులు, ప్రభుత్వం మధ్య సంబంధం నెలకొల్పుతుంది.
7. పౌరులు వ్యక్తిగత, మౌళిక హక్కులను రక్షణ కలిగిస్తున్నది.
8. అమలులో ఉండే పరిపాలన వ్యవస్థను చట్టబద్ధం చేస్తుంది.

మీకు తెలుసా ?

రాజ్యాంగం మరీ సరళమైనచో అది వ్యవస్థాపక ఆట వస్తువుగా మారిపోతుంది. దీనివల్ల దేశానికి ప్రమాదం కలగవచ్చు.

రాజ్యాంగం ఎందుకు అవసరమో ఆలోచించి రాయండి.

## మనం ఏం నేర్చుకున్నాం ?

- ఒక రాష్ట్రం లేక దేశం యొక్క సక్రమ పరిపాలనకు అవసరమయ్యే మౌళిక చట్టాన్ని రాజ్యాంగం అందురు.
- లిఖిత రాజ్యాంగం రాజ్యాంగ నిర్మాణ సమితి లేక ఇతర అధికారక సమితి ఆమోదం పొందుతుంది.
- అమెరికా సంయుక్త రాష్ట్రాలు, భారతదేశం లందు లిఖిత రాజ్యాంగాలు కలవు.
- అలిఖిత రాజ్యాంగం రాజ్యాంగ నిర్మాణ సమితి ద్వారా తయారుకాదు. ఇది ఎటువంటి లిఖిత గ్రంథం రూపంలో కాని, డాక్యుమెంట్ రూపంలో రాయబడికాని ఉండదు.
- బ్రిటీష్ (ఇంగ్లాండ్) రాజ్యాంగం ఒక అలిఖిత రాజ్యాంగం.
- ఏదైనా ఒక రాజ్యాంగాన్ని సులభంగా, సవరించినచో దాన్ని సరళ రాజ్యాంగం అందురు. ఇంగ్లాండ్ రాజ్యాంగం ఒక సరళ రాజ్యాంగం.
- రాజ్యాంగ సవరణ జఠిలమైన ప్రణాళికతో కూడియున్నచో అట్టి రాజ్యాంగాన్ని కఠిన రాజ్యాంగం అందురు. అమెరికా సంయుక్త రాష్ట్రాలు, భారతదేశం రాజ్యాంగాలు కఠిన రాజ్యాంగాలు.

## ప్రశ్నలు

**1. క్లుప్తంగా సమాధానాలు రాయండి.**

క) రాజ్యాంగం అనగా నేమి ?

ఖ) రాజ్యాంగాలు ఎన్ని రకాలు ? అవి ఏవి ?

గ) లిఖిత రాజ్యాంగ అవసరాలు ఏవి ?

ఘ) అలిఖిత, కఠిన రాజ్యాంగాల మధ్య భేదాలు ఏవి ?

ఙ) ఏ దేశాలకు కఠిన రాజ్యాంగం అవసరం ? ఎందుచేత ?

చ) దేశ ప్రగతికి సరళ రాజ్యాంగం ఎలా సహాయపడుతుంది ?

**2. కింది వానిని ద్వారా కలపండి.**

| 'క' స్తంభం | 'ఖ' స్తంభం |
|---|---|
| కఠిన రాజ్యాంగం | సరళ రాజ్యాంగం |
| పౌరహక్కుల రక్షణ | అమెరికా సంయుక్త రాష్ట్రాల రాజ్యాంగం |
| బ్రిటీష్ రాజ్యాంగం | అతి పెద్ద రాజ్యాంగం |
| యుగొస్లోవియా రాజ్యాంగం | లిఖిత రాజ్యాంగం |

2వ అధ్యాయం

# స్వరాజ్య పోరాటం - భారతీయ రాజ్యాంగ నిర్మాణ ప్రక్రియ

## 1858 - 1949

ఆంగ్ల ఈస్టిండియా కంపెని మొదట వ్యాపారానికై భారతదేశానికి వచ్చింది. అధిక చాతుర్య గల ఆంగ్ల కంపెని రానురాను అన్ని విషయాలలో జోక్యం కలిగించుకొంటూ సామ్రాజ్య వ్యాప్తికి కృషి చేసింది. భారతీయులను పీడిస్తూ, భారతదేశ సంపదలను తమ దేశానికి తీసుకొనిపోయింది. భారతీయ మనస్సులందు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా అసంతృప్తి మంటలు రగిలాయి. క్రీ.శ. 1857లో హిందూ, ముస్లిం సిపాయిలు ఒక్కటై భారతదేశ స్వాతంత్ర్యానికి ఆంగ్ల ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. దీన్ని సిపాయి తిరుగుబాటు అని అందురు. ఈ తిరుగుబాటు భారతదేశ ప్రథమ స్వాతంత్ర పోరాట చరిత్రలో పేర్కొనబడింది. ఆంగ్లేయులు తమ శక్తిని వినియోగించుకొని ఈ తిరుగుబాటును అణచి వేసినారు. భారతీయుల అసంతృప్తిని తగ్గించుటకై, ఆంగ్ల ప్రభుత్వం భారతదేశంలో కొన్ని పరిపాలనా సంస్కారాలు తేవాలనుకున్నది.

> **మీకు తెలుసా ?**
>
> 1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటు భారతదేశంలో ఆంగ్లేయులకు వ్యతిరేకంగా జరిగిన మొదటి స్వతంత్ర పోరాటం.

### 1858లో ఇండియా ప్రభుత్వ చట్టం :-

సిపాయి తిరుగుబాటు ముగిసిన తర్వాత 1858లో ఇంగ్లాండ్ రాణి విక్టోరియా మహారాణి పేరు మీదుగా ఒక ప్రకటన పత్రం వెలువడింది. ఈ ప్రకటన ప్రతాన్ని అనుసరించి భారతీయులు బ్రిటీష్ సామ్రాజ్యంలో ఎక్కడ ఉన్నా బ్రిటీష్ ప్రజలు వలే వారు సమాన అధికారాలు అనుభవించవచ్చు.

విద్యా అర్హాత బట్టి భారతీయులు ప్రభుత్వ ఉద్యోగాలలో నియమకాలు పొందగలరు.

> **మీకు తెలుసా ?**
>
> ❖ 1858లో వచ్చిన ఇండియా ప్రభుత్వ చట్టాన్ని మేధావులు "మాగ్నాకార్టు" గా పేర్కొన్నారు.
>
> ❖ సిపాయి తిరుగుబాటు తర్వాత 1858 ప్రకటన వల్ల ఈస్టిండియా కంపెని పరిపాలన బ్రిటీష్ రాణి వశమయ్యేను.

## 1861 భారతీయ పరిషత్తు చట్టం :

ఈ చట్టం బలంతో వైస్రాయి ఒక ఇంపీరియల్ విధాన పరిషత్తు ఏర్పాటు చేయడమయ్యింది. దీని సభ్యులను వైస్రాయి నోమినేట్ చేస్తాడు, లేక నియమిస్తాడు. దీనివల్ల భారతీయులు చట్టాల కోసం అధికంగా అవకాశం లభించింది.

> **మీకు తెలుసా ?**
>
> బొంబాయి, మద్రాసు ప్రభుత్వాలకు న్యాయపరమైన అధికారాలు ఇచ్చుటతో పాటు, అనురూప విధాన పరిషత్తుల ఏర్పాటుకై అవకాశం కల్పించెను.

## 1892 పరిపాలనా సంస్కరణ చట్టం :-

1861లో ప్రవేశపెట్టిన భారతీయ సంస్కార చట్టం ఏ ఉద్దేశంతో ప్రవేశపెట్టబడినచో ఆ ఉద్దేశం నెరవేరలేదని అప్పటి వైస్రాయి లార్డ్‌రిప్పన్ ప్రకటించెను. భారతీయ కోరకలను ఆంగ్ల ప్రభుత్వ చెంతకు చేర్చుటకై భారతదేశానికి స్వతంత్రం తెచ్చుటకై 1885లో అలన్ అక్టీవియన్ హ్యూమ్ ప్రోద్బలంతో భారతీయ జాతీయ కాంగ్రేస్ ఏర్పడింది. కాంగ్రేస్ పార్టీ నాయకులు ప్రాదేశిక విదాన పరిషత్తుల అధికారాలను పెంచవలసిందిగా ప్రతిపాదించారు. 1892లో భారతీయ పరిపాలన చట్టం బలంతో సర్వోన్నత విధాన పరిషత్తు బొంబాయి, మద్రాస్ వంటి ప్రాదేశిక విధాన పరిషత్తుల సభ్యుల సంఖ్య పెంచుటతో పాటు వారి అధికారాలు కూడా పెంచడం జరిగింది.

> **మీకు తెలుసా ?**
>
> - ఉమేశ్ చంద్ర బెనర్జీ జాతీయ కాంగ్రేస్ మొదటి అధ్యక్షుడయ్యెను.
> - రిజర్వుడు అధికారాలు, గవర్నరు చేతితోను, మార్పిడి అధికారాలు భారతీయ సభ్యుల చేతికి ఇవ్వడం జరిగింది.
> - 1919లో రౌలట్ చట్టం ప్రవేశ పెట్టబడింది. దీన్ని నల్ల చట్టంగా పిలుస్తు భారతీయులు ఆందోళనలు చేయసాగారు.
> - 1919లో అమృత్‌నర్‌లోని జలియన్‌వాలాబాగ్ వద్ద జనరల్ డయ్యార్ సామూహిక కాల్పులు జరిపించాడు.
> - 1919లో ఖిల్లాఫత్ ఉద్యమం జరిగింది.

## 1909 మార్లే-మింట్ పరిపాలన సంస్కరణలు :

1905లో బెంగాల్ విభజన తర్వాత వలసరాజ్య ప్రభుత్వ ఉద్దేశాల బయటపడ్డాయి. మత విభేదాలు సృష్టించుట ప్రభుత్వ లక్ష్యంగా ఉండెను. 1909లో ప్రవేశపెట్టిన పరిపాలన సంస్కార చట్టంలో తొలిసారిగా ముస్లింలకు ప్రత్యేకంగా ఎన్నుకొనే విధానం ప్రవేశ పెట్టబడింది. వైస్రాయి కార్య నిర్వాహక పరిషత్తులో ఒక భారతీయులకు నియమించే అవకాశం కల్పించెను. విధాన పరిషత్తు కార్యక్రమంలో సామాన్య మార్పులు తేబడినవి.

## 1919 భారత పరిపాలనా సంస్కరణ చట్టం :

1918లో పరిపాలన కార్యదర్శి మాంటేగు, వైస్రాయి చేమ్సుఫర్డ్, భారతదేశానికి వచ్చి కాంగ్రేస్ నాయకులతో సమావేశమైన తరువాత వారు 1919లో భారతదేశ మందు పరిపాలనలో సంస్కారాలు చేయుటకై ప్రవేశపెట్టిన చట్టాన్ని 1919 భారత సంస్కార చట్టం లేక మాంటేగు-చేమ్సుఫర్డ్ పరిపాలనా సంస్కారాలుగా పిలువబడినవి.

ఈ పరిపాలనా సంస్కారం చట్టం అనుసరించి రాష్ట్రాలకు ద్వంద పరిపాలన విధానం వచ్చెను. పరిపాలనా వ్యవస్థ అధికారాలు రెండు రకాలుగా విభజింపబడినవి. వాటిని రిజర్వుడు (Reserved) , మార్పిడి (Transferred) అధికారాలు అందురు.


**మీకు తెలుసా ?**

**1935లో ప్రవేశపెట్టిన ఇండియా ప్రభుత్వ చట్టం చాలా పెద్ద చట్టం. దీనిలో 321 విభాగాలు ఉండెను.**

**1935లో చట్టంలో బ్రిటీష్ ప్రభుత్వం యొక్క విభజించు పరిపాలించు (Divide & Rule) విధానం ప్రతిఫలించింది.**

## 1935 భారత పరిపాలన చట్టం :

- **1935లో బ్రిటీష్ పార్లమెంట్ భారత పరిపాలన చట్టాన్ని ప్రవేశపెట్టింది. దీని విశేషాలు దిగువున ఇవ్వబడ్డాయి.**
- భారతదేశంలో ఒక ఫెదరల్ విధానం అమలు చేయాలి.
- బ్రిటీష్ పార్లమెంట్ ఆధీనంలో ఆ రాజ్యాంగం లేక చట్ట సంస్కరణ లేక మార్చుట అనే అధికారాలు ఉండును.
- **1919 చట్టంలో ప్రాదేశాలకు ఇచ్చిన 'రిజర్వుడు' మార్పిడి అధికారాలు తొలిగించి కేంద్ర ప్రభుత్వ అధికారాలను రిజర్వుడ్, మార్పిడి అధికారాలుగా విభజింపబడింది.**
- కేంద్ర రాష్టాల మధ్య అధికారాలు పంచే విధానం ప్రవేశపెట్టబడింది.
- సాంప్రదాయక ప్రతినిధిత్వ విధానం ప్రవేశపెట్టబడింది.
- కేంద్ర-రాష్ట్రాల మధ్య తలెత్తే వివరాలు పరిష్కారం, రాజ్యాంగాన్ని విశ్లేషించుట, సంఘీయ న్యాయ వ్యవస్థ ప్రవేశపెట్టబడింది.



## 1947 భారతదేశ స్వతంత్ర చట్టం :

**1947లో ఆంగ్ల ప్రభుత్వ ప్రతినిధిగా లార్డు మౌంట్‌బటన్ భారతదేశానికి వచ్చెను. అతడు భారతదేశంలో కాంగ్రేస్ నాయక బృందంలోను, ముస్లింలీగ్ నాయకుల బృందంతోనూ భారతదేశంలోని మరికొంతమంది విశిష్ట వ్యక్తులతోనూ, సమావేశాలు జరిపి అతడు ప్రవేశపెట్టిన ప్రతిపాదనను బ్రిటీష్ ప్రభుత్వం ఆమోదం పొందగలిగింది.**

అది ఈ విధంగా ఉన్నది :

- భారతదేశాన్ని విభజించి ఇండియా, పాకిస్థాన్ అనే రెండు దేశాలుగా ఏర్పడతాయి.

**మీకు తెలుసా ?**

**1947 ఆగష్టు 14వ తేదినాడు పాకిస్థాన్ స్వతంత్ర దినోత్సవం జరుపుకొంటుంది. 1947 ఆగష్టు 15వ తేదినాడు భారతదేశం స్వతంత్ర దినోత్సవం జరుపుకుంటుంది.**

❖ ప్రతీ దేశానికి వేరువేరుగా సార్వభౌమాధికారం ఉంటుంది.
❖ రాష్ట్రాలలో గవర్నర్ల నియామకం జరుగుతుంది.
❖ భారతదేశంలో బ్రిటీష్ సామ్రాజ్య పరిపాలన ముగుస్తుంది.

## రాజ్యాంగ నిర్మాణ సభ (CONSTITUTION ASSEMBLY) :

క్యాబినేట్ మిషన్ సూచనల మేరకు రాజ్యాంగ రచనకై ఒక రాజ్యాంగ నిర్మాణ సభ ఏర్పడింది. ఈ సభలోని సభ్యులు పరోక్షంగా ఎన్నికైనవారు. ముస్లింలీగ్ సభ నుండి దూరమయ్యింది. ఈ సభలో **389** మంది సభ్యులు ఉండెను.

రాజ్యాంగ నిర్మాణ సభ మొదట **1946** డిసెంబర్ **9**వ తేదిన సమావేశమయ్యింది. డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రాజ్యాంగ నిర్మాణ సభకి అధ్యక్షునిగా ఉండెను. డాక్టర్ భీమరావు అంబేద్కర్ రాజ్యాంగ రచనా కమిటి అధ్యక్షునిగా ఉండెను. కొత్త రాజ్యాంగం **1949** నవంబర్ **26**వ తేదినాడు స్వీకరించబడమయ్యింది. **1950** జనవరి **26**వ తేది నుండి అమలులోకి వచ్చింది.

### మీకు తెలుసా ?

❖ **1946**లో భారతదేశ పరిస్థితిని సమీక్షించుటకై ఇంగ్లాండ్ నుండి ముగ్గురు క్యాబినెట్ మంత్రులు భారతదేశానికి వచ్చారు వారిని క్యాబినెట్ మిషన్ అని అందురు. ఈ మిషన్ సూచనలను అనుసరించి భారతదేశంలో ఎన్నికలు జరిపించి, భారత రాజ్యాంగ నిర్మాణం కొరకు ఒక సభను ఏర్పాటు చేసెను.

❖ **1946** డిసెంబర్ నెలలో పండిత జవహార్ లాల్ నెహ్రు భారత రాజ్యాంగ ఉద్దేశాలను తెలియజేస్తూ అబ్జెక్టివ్ రిజల్యూషన్‌ని ప్రవేశపెట్టెను. దీనిలో రాబోయే రాజ్యాంగ విధాన సూచనలు ఉండెను.

### మనం ఏం నేర్చుకున్నాం :

❖ **1857**లో భారతదేశ స్వాతంత్ర్యం కొరకు మొట్టమొదట సిపాయి తిరుగుబాటు జరిగింది.
❖ **1858**లో విక్టోరియా రాణి ప్రకటన వెలువడింది. ఈస్టిండియా కంపెని నుండి పరిపాలనాధికారం బ్రిటీష్ ప్రభుత్వ ఆధీనమయ్యింది.
❖ **1861** భారతీయ పరిషత్తు చట్టంను అనుసరించి ఇంపీరియల్ విధాన పరిషత్తు ఏర్పడింది.
❖ **1885**లో భారతీయ కాంగ్రేస్ ఏర్పడింది.
❖ **1892**లో పరిపాలన సంస్కారం చట్టం వల్ల రాష్ట్రాలలో విధాన పరిషత్తులు ఏర్పడ్డాయి.
❖ **1909** మార్లే-మింటొ పరిపాలన సంస్కార చట్టం ద్వారా ముస్లింలకు ప్రత్యేక ఎన్నిక విధానం వచ్చెను.
❖ **1919** భారత సంస్కార చట్టం ద్వారా ద్వంద పరిపాలన వచ్చింది.
❖ **1935** భారత పరిపాలన చట్టం ద్వారా భారతదేశంలో ఫెడరల్ విధానం వచ్చింది.

❖ 1947 భారత స్వాతంత్ర చట్టం వల్ల బ్రిటీష్ పాలన అంతమయ్యింది. భారతదేశం, పాకిస్థాన్‌గా భారతదేశం విడిపోయింది. రాజ్యాంగ నిర్మాణ సభ ద్వారా భారతదేశంలో కొత్త రాజ్యాంగం తయారయ్యింది.

## ప్రశ్నలు

1. భారతదేశంలో స్వాతంత్రోద్యమ సమయంలో బ్రిటీష్ సామ్రాజ్య ఆధీనంలో గల చట్టం చాలా ముఖ్యమైనది. ఎందుచేత ? ఐదు వాక్యాలలో రాయండి ?

2. 1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటు ఉద్దేశం ఏమిటి ? క్లుప్తంగా వివరించండి ?

3. విక్టోరియా రాణి ప్రకటన వల్ల భారతదేశంలో ఎటువంటి మార్పులు వచ్చెను ?

4. ద్వంద్వ పాలన అనగానేమి ?

5. 1935 భారత పరిపాలన సంస్కరణ చట్టం భారతదేశంలో కొత్త రాజ్యాంగ నిర్మాణానికి ఎలా ప్రేరణ ఇచ్చింది ?

6. 1947 చట్టం భారతదేశాన్ని ఒక స్వతంత్ర దేశంగా ఏర్పడుటకు ఎలా సహాయపడింది ?

7. **సరిదిద్ది రాయండి**

క) 1919 భారత సంస్కరణ చట్టం వల్ల విద్యాయోగ్యతలను బట్టి భారతీయులకు పరిపాలనలో ఉద్యోగాలు లభించెను.

ఖ) 1892 పరిపాలన సంస్కరణల చట్టం వల్ల కేంద్ర-రాష్ట్రాల మధ్య వివాదాలను పరిష్కరించుటకై రాష్ట్ర న్యాయలయాలు ఏర్పడ్డాయి.

గ) 1861 పరిపాలన చట్టం వల్ల భారతదేశంలో బ్రిటీష్ పరిపాలన ముగిసింది.

ఘ) భారతదేశంలో కొత్త రాజ్యాంగం 1947 నవంబర్ 26వ తేది నుండి పని చేయుట ప్రారంభమయ్యింది.

3వ అధ్యాయం

# భారత రాజ్యాంగం యొక్క మౌళిక విశేషాలు

## (BASIC FEATURES OF INDIAN CONSTITUTION)

1946లో భారతదేశ పరిస్థితులను పరిశీలించి క్యాబినెట్ మిషన్ ప్రతిపాదిన ప్రకారం రాజ్యాంగ నిర్మాణ సభ (Constituent Assembly) ని ఏర్పాటు చేయుటకు జులై నెలలో ఎన్నికలు జరిగాయి. 1946 డిసెంబర్ 9వ తేది నుండి 1949 నవంబరు 26వ తేది వరకు రాజ్యాంగ నిర్మాణ సభ పని చేసింది. భారతదేశ కొత్త రాజ్యాంగం 1950 జనవరి 26వ తేదినాడు అమలులోకి వచ్చింది.

భారత రాజ్యాంగ నిర్మాణం కొరకు ఏర్పడిన రాజ్యాంగ నిర్మాణ సభ సభ్యులు ప్రపంచంలోని వివిధ దేశాలలో పర్యటించి, ఆయా దేశాలలోని రాజ్యాంగాలను పలిశీలించారు.

భారత రాజ్యాంగంలో అనేక మౌళిక విశేషాలు కలవు. అవి దిగువున ఇవ్వడం జరిగింది.

**మీకు తెలుసా ?**

- 1946వ సంవత్సరంలో భారతదేశ పరిస్థితులను సమీక్షించడానికి ఇంగ్లాండ్ నుండి ముగ్గురు క్యాబినెట్ మంత్రులు భారతదేశానికి వచ్చారు. దీన్ని క్యాబినెట్ మిషన్ అని అందురు. ఈ మిషన్ సలహా అనుసరించి భారతదేశంలో ఎన్నికలు చేసి భారత రాజ్యాంగాన్ని తయారు చేయడానికి ఒక రాజ్యాంగ ప్రణాయణ సభ ఏర్పడిందది.
- 1946వ సంవత్సం డిసెంబర్‌లో పండిత్ జవహార్ నెహ్రూ భారత రాజ్యాంగ ఉద్దేశాలు "అబ్జెక్టివ్ రిజల్యూసన్" ఆమోదించబడింది. ఇందులో భారతదేశం గురించి ప్రస్తావించిన రాజ్యాంగ ఉద్దేశాల గురించి సూచనలు లభించును.

### ప్రస్తావన లేక ఉపోద్ఘాతం (Preamble)

ప్రతి లిఖిత రాజ్యాంగానికి ఒక ప్రస్తావన ఉంటుంది. దీన్ని రాజ్యాంగ పరిచయపత్రం అందురు. ఇది రాజ్యాంగాన్ని ప్రదర్శించే అద్దం వంటిది.

మన రాజ్యాంగంలో ఉపోద్ఘాతం (ప్రస్తావన) ఇలా ఉంటుంది.

మనం భారతీయ ప్రజలు. భారతదేశాన్ని ఒక సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాసామ్య, సాధారణ తంత్ర రాష్ట్రంగా నిర్మించుకుందాం. దీని యొక్క పౌరులందరుకు సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం, ఆలోచన, భావ ప్రకటన, విశ్వాసం, ఆరాధనలందు స్వేచ్ఛ, అవకాశాలలో సమానత ఇచ్చుట, వ్యక్తి మర్యాద, జాతి ఐక్యత, అఖండతను నెలకొల్పుట సోదరభావం నెలకొల్పుటకు ధ్రఢ సంకల్పంతో ఉంటాం.

మన రాజ్యాంగ నిర్మాణ సభలో మొదట 1949 నవంబర్ 26వ తేదినాడు ఈ ఉపోద్ఘాటం (ప్రస్తావన) వినిపించి రాజ్యాంగాన్ని సమర్పించడమయ్యింది.

భారతదేశ, ఒక సార్వభౌమ దేశ మగుటవల్ల దీన్ని అంతర్గత, బాహ్య నియంత్రణలో సంపూర్ణంగా స్వేచ్ఛ ఉన్నది.

ఒక సామ్యవాద దేశ మగుటవల్ల పేదరిక నిర్మూలన దీని ముఖ్య లక్ష్యం.

ఒక మౌళిక దేశమగుట వల్ల దేశం దృష్టిలో అన్ని మతాలు సమానం

ప్రజాస్వామ్య దేశమగుట వల్ల ప్రజా ప్రతినిధుల ద్వారా పరిపాలన జరుగుతుంది.

సాధారణ తంత్ర దేశ మగుటవల్ల వంశ పారంపర్య పరిపాలనకు అవకావం ఉండదు.



డాక్టర్ భీమరావు రామ్‌జీ అంబేద్కర్

భారత రాజ్యాంగం డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షునిగా డాక్టర్ అంబేద్కర్ ఉండెను. అతన్ని భారత రాజ్యాంగ పితగా చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఆధునిక భారతదేశానికి అతడొక మార్గదర్శి. అతడు **1891** ఏప్రిల్ **14**వ తేదినాడు మహారాష్ట్రంలోని రత్నగిరిలో జన్మించెను. అతడు మెనాహర్ (స్వీపర్) జాతికి చెందినవాడు. బలహీన జతులకు చెందినవాకి ఉద్దరణకై అతడు జీవితాంతం శ్రమించెను. అతని పేరు అంభాబాబేద్కర్ నుండి తరగతి ఉపాధ్యాయుడు అంబేద్కర్‌గా మార్చెను.

### మీకు తెలుసా ?

❖ ప్రముఖ రాజ్యాంగ నిపుణుడైన పాల్కేవాలా తన మాటలలో ఈ ఉపోద్ఘాతం రాజ్యాంగం యొక్క పరిచయ పత్రం (Identity Card) అని పేర్కొనెను.

❖ **1973**లో కేశవానందా భారతి మాట్లాడుతూ భారతదేశంలో సర్వోన్నత న్యాయాలయం గూర్చిన విషయం రాజ్యాంగం యొక్క అంశం కావడం ఒక విశేషమని ప్రకటించెను.

❖ **1950** నుండి అమలులోకి వచ్చిన రాజ్యాంగం మొదటి సారిగా **1976**లో **42**వ సవరణలో రాజ్యాంగంలో మూడు పదాలు చేర్చబడినవి. అవి సామ్యవాదం (Socialstic) , లౌకిక విధానం (Secuular) , అఖండత (Integrity)

సార్వభౌమి, సామ్యవాద, లౌకిక, ప్రజాసామ్య, గణతంత్ర పదాలకు వ్యతిరేక పదాలు రాయండి. మీ నియోజక వర్గం (Constituency) నుండి ఒడిషా విధాన సభకు ఎన్నికైన (M.L.A.) పేరేమిటి తెలుసుకొని రాయండి.

## లిఖిత రాజ్యాంగం (Written Constitution) :

రాజ్యాంగ వేత్తలు యమ్.బి. పాయల్ అభిప్రాయం ప్రకారం భారత రాజ్యాంగాన్ని ఒక దున్న ఏనుగుతో సరిపోల్చెను.

రాజ్యాంగ నిర్మాణ సభ **2** సంవత్సరాల **11** నెలల **18** దినములు వివిధ దేశాలు తిరిగి ఆయా దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి ముఖ్యంగా ఇంగ్లాండ్ ప్రభుత్వం భారతదేశాన్ని పాలించిన కాలంలో ప్రవేశపెట్టిన **1935** ఇండియా ప్రభుత్వ చట్టాన్ని విశ్లేషించి భారతదేశం కొరకు ఒక విశాలమైన పెద్ద రాజ్యాంగాన్ని తయారు చేసెను. దీనిలో **395** పరిచ్ఛేదాలు, **22** భాగాలు కలవు. అమెరికా సంయుక్త రాష్ట్రాలు రాజ్యాంగంలో కేవలం **7** పరిచ్ఛేదాలు మాత్రమే ఉన్నాయి.

## సరళ-కఠిన మిశ్రమ రాజ్యాంగం (Mixture of flexible and Rigid Constitution) :

రాజ్యాంగ నిర్మాణ ప్రణాళికలను బట్టి రాజ్యాంగాన్ని సరళ రాజ్యాంగం, కఠిన రాజ్యాంగం అని ఇదివరకే మనం తెలుసుకున్నాం.

భారత రాజ్యాంగంలో కొన్ని నిబంధనలు సవరణ జటిలంగా ఉండగా మరికొన్ని నిబంధనలు సవరణ సులభంగా ఉంటుంది. రెండు సభలలోని సామాన్య మెజారిటి (Simple Majority) తో సవరణలు చేయవచ్చు. అందుచేతనే భారత రాజ్యాంగం అని చెప్పవచ్చును.

ఏ రాజ్యాంగ సవరణ ప్రణాళిక జటిలంగా ఉండి, ఒక నిర్దిష్ట పద్ధతిని అనుసరించి సవరణ జరుగుతుందో దాన్ని కఠిన రాజ్యాంగం అందురు. కాని ఏ రాజ్యాంగంలో రాజ్యాంగ చట్టం, సామాన్య చట్టం సవరణ ప్రణాళికలతో ఎలాంటి భేదం లేదో, దాని సవరణ ప్రణాళిక సులభంగా ఉంటుందో దాన్ని సరళ రాజ్యాంగం అందురు.

## పార్లమెంటరీ ప్రభుత్వ వ్యవస్థ (Parliamentary form of Government) :

రాజ్యాంగ నిర్మాతలు బ్రిటీష్ రాజ్యాంగాన్ని అనుసరించి భారతదేశాన్ని ఒక పార్లమెంటియ దేశం రూపంలో తయారుచేయుటకు ప్రయత్నించారు. అవి :

1) పార్లమెంటరీ ప్రభుత్వ వ్యవస్థలో ఇద్దరు దేశముఖ్యులు ఉంటారు. ఒకరు దేశ ముఖ్యులు కాగా మరొకరు ప్రభుత్వ ముఖ్యులు.

బ్రిటన్‌లో రాజు లేక రాణి దేశ ముఖ్యవ్యక్తి అయినప్పటికి ప్రధానమంత్రి ప్రభుత్వంలో ముఖ్యవ్యక్తి అగును. అదే విధంగా మన దేశంలో కూడా భారత రాష్ట్రపతి దేశ ముఖ్యవ్యక్తిగా ప్రధానమంత్రి పరిపాలనా ముఖ్యవ్యక్తి అగును. దేశ ముఖ్యుడు పేరుకు మాత్రమే ముఖ్యవ్యక్తిగా ఉండును. వాస్తవ రంగంలో ప్రధానమంత్రి ద్వారా పరిపాలన జరుగుతుంది.




2) ఒక పార్లమెంటరీ ప్రభుత్వంలో కార్య నిర్వాహరణ, వ్యవస్థాపక విభాగాల మధ్య సుసంపర్కం ఉంటుంది.

3) ప్రధానమంత్రి, మంత్రిమండలి పరిపాలనా సంబంధిత కార్యక్రమాలకు పార్లమెంట్‌లోని దిగువ లేక లోకసభకు భాధ్యత వహిస్తారు.

4) మంత్రిమండలి పదవీకాలం దిగువ సభలో మెజారిటీ ఉన్నంత వరకే ఉండును.

5) సాధారణంగా మెజారిటి గల నాయకుని రాష్ట్రపతి ప్రధానమంత్రిగా నియమించును.

భారత రాష్ట్రపతి దేశానికి ముఖ్యుడైనప్పటికి భారతదేశం ఒక రాష్ట్ర పరిపాలిత దేశం ఎందుకు కాదో ఆలోచించి రాయండి.

లోకసభలో అవిశ్వాస తీర్మాణం గెలుపొందినచో ప్రధానమంత్రి, మంత్రిమండలి రాజీనామా చేయవలసి ఉంటుంది. వీరి పదవీ కాలం సాధారణంగా **5** సంవత్సరాలు. కింది సభ కావాలనుకున్నచో కాల పరిమితి ముగియక ముందే వారి పదవికాలం ముగుస్తుంది. ఈ కారణం చేతనే **1990** నవంబర్ **7**వ తేదినాడు వి.పి. సింగ్ ప్రభుత్వం పడిపోయింది. ఇదే మొదటిసారి ఈ విధంగా జరిగిన ప్రక్రియ.

## ఏకీభూత - సమాఖ్య వ్యవస్థ (FEDERAL WITH UNITARY FEATURES) :

భారత రాజ్యాంగంలో ఎక్కడా దేశం ఒక సమాఖ్య రాష్ట్రం లేక ఏకీభూత రాష్ట్రం అని పేర్కొనలేదు. కాని భారతదేశం ఒక సంయుక్త లేక సమాఖ్య దేశం అవుతుంది.

ఒక సమాఖ్య దేశానికి కింది లక్షణాలు ఉంటాయి. అవి :

1) ఒక లిఖిత కఠిన రాజ్యాంగం

2) ద్వంద్వ పరిపాలన

3) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆధాయం విభజన

4) స్వతంత్ర న్యాయ వ్యవస్థ

ఈ లక్షణాలన్నీ భారతదేశంలో ఉండుటవల్ల ఇది ఒక సమాఖ్య రాష్ట్రం (దేశం) అవుతుంది.

కేంద్ర-రాష్ట్రాల మధ్య అధికారాల పంపకం వల్ల రాష్ట్రాలకు ఏ విధంగా ఉపయోగమౌతుందో తోటివారితో ఆలోచించి రాయండి.

భారతదేశంలో సర్వోన్నత న్యాయస్థానం (సుప్రీం కోర్టు) యొక్క మొట్టమొదటి ప్రధాన న్యాయమూర్తి పేరేమిటి ? ఇప్పటి ప్రధాన న్యాయమూర్తి పేరేమిటి ? తెలుసుకొని రాయండి.

ప్రొఫెసర్ కె.హొయర్ అభిప్రాయాన్ని అనుసరించి భారతదేశం ఒక సామాన్య రాష్ట్రం అయినప్పటికీ రాజ్యాంగంలో కేంద్ర ప్రభుత్వం అధిక శక్తివంతమై యున్నది. అందుచేత దీన్ని అర్ధ సమాఖ్య రాష్ట్రం. (Quasi-Federation) అని పేర్కొనెను.

ఒక సమాగ్ర దేశంలో కేంద్ర, రాష్ట్రలు మధ్య అధికారాల పంపకం జరిగినప్పటికీ కింది కారణాల బట్టి భారతదేశంలో రాజ్యాంగ నిపుణుల ఏకిభూత దేశంగానే పరిగణిస్తున్నారు.

తెలుసా ?

మన రాజ్యాంగంలోని ముఖ్య విశిష్టతలు ఇంగ్లాండ్ యొక్క ఏకభూత, పార్లమెంటరీయా, ప్రజాసామ్యం, అమెరికా సంయుక్త రాష్ట్రాల యొక్క సమాఖ్య రాజ్యాంగంల మిశ్రమము.

అమెరికా సంయుక్త రాష్ట్రాల వలే మన దేశంలో సమాఖ్య విధానం ఉన్నప్పటికి బ్రిటన్ వలే కొన్ని ఏకీభూత వ్యవస్థలు కలవు.

1) కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్రాలకు అధికారాల పంపకం జరిగి రాష్ట్ర జాబితాలోని అంశాలపై శాసనాలు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చినప్పటికీ అత్యవసర పరిస్థితి కాలంలో రాష్ట్ర జాబితాలోని అంశాలను కేంద్ర ప్రభుత్వం శాసనాలను చేస్తుంది.

2) రాష్ట్ర గవర్నర్లను కేంద్ర ప్రభుత్వమే నియిమిస్తుంది. వీరు రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులుగా పని చేస్తున్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిని ఎన్నిక చేయడం అవసరమైతే తొలిగించడం కూడా కేంద్ర ప్రభుత్వం చేస్తుంది.

3) అమెరికా సంయుక్త రాష్ట్రాలలో రాష్ట్రాలకు స్వతంత్ర రాజ్యాంగం ఉండగా, భారతదేశంలో కేంద్రానికి, రాష్ట్రానికి ఒకే రాజ్యాంగం ఉన్నది.

4) అమెరికా సంయుక్త రాష్ట్రాలు వంటి సమాఖ్య దేశంలో ద్వంద్వ పౌరసత్వం ఉండగా భారతదేశంలోని ప్రజలు ఒకే పౌరసత్వాన్ని కలిగియున్నారు. మనమంతా కేవలం భారతీయ పౌరసత్వాన్ని పొందియున్నాం.

## లౌకిక దేశం (SECULAR STATE) :

భారతదేశంలో జాతీయ మతంగా ఏ మతం లేదు. మన దేశంలో వివిధ మతాలకు చెందిన పౌరులు నివసిస్తున్నారు. వీరు తమకు ఇష్టం వచ్చిన మతాన్ని స్వీకరించవచ్చు. ప్రచారం చేసుకొవచ్చు. భారత రాజ్యాంగంలోని 25 నుండి 28 ఉపపరిచ్ఛేదం వరకు మత సంబంధ అధికారాలు వివరించి యున్నాయి. 1976లో 42వ రాజ్యాంగం సవరణ చట్టం ప్రకారం రాజ్యాంగంలోని ఉపోద్ఘాతం (Preamble) లో కూడా భారతదేశం ఒక లౌకిక రాష్ట్రంగా పేర్కొనబడింది. దేశం ఏ మతానికి వ్యతిరేకంగా పని చేయదు.



## మౌళిక హక్కులు (FUNDAMENTAL RIGHT) :

ఒక ఆధునిక ప్రజాస్వామిక దేశం పౌరులకు వారి వ్యక్తిగత జీవిత వికాసం కొరకు కొన్ని మౌళిక హక్కు (లేక) అధికారాలు ఇస్తుంది. భారత రాజ్యాంగంలోని 3వ పరిచ్ఛేదం 12వ ఉపపరిచ్ఛేదం నుండి 35వ ఉపపరిచ్ఛేదం మధ్య గల మౌళిక అధికారాల నుండి 7 ఆస్థి సబంధిత అధికారాలు ఇప్పుడు తొలిగించబడగా ప్రస్తుతం 6 మౌళిక అధికారాలు ఉన్నాయి. అవి :

1) సమానత అధికారం (Right to Equality)
2) స్వేచ్ఛాధికారం (Right to Freedom)
3) రక్షణాధికారం (Right against Exploitation)
4) మత స్వేచ్ఛా అధికారం (Right to Religion)
5) సాంస్కృతి - విద్యాగత అధికారాలు (Cultural and Educational Rights)
6) రాజ్యాంగ సంబంధిత అధికారాలు (Right to Constitutional Remedies)

దేశం కొసం కొన్ని సమయాలలో ఈ మౌళిక అధికారాలు నియంత్రించబడు చుండును. వాస్తవంగా చెప్పాలంటే భారతీయ పౌరులు మొదటి 5 అధికారాలను అనుభవిస్తున్నారు. ఏదైనా పరిస్థితుల్లో ప్రభుత్వం గాని, వ్యక్తులు గాని ఈ అధికారాలను భంగం కలిగించినచో రాజ్యాంగ సంబంధిత అధికారాల ద్వారా న్యాయస్థానంను అశ్రయించవచ్చు. సుప్రీంకొర్టు లేక హైకొర్టులు గాని పౌరుల హక్కుల కాపాడుటకై రాజ్యాంగ సంబంధిత వ్యవస్థను కలిగియున్నాయి.

> **మీకు తెలుసా ?**
> **2002లో రాజ్యాంగ సవరణ చేసి 21 (క) ఉప పరిచ్ఛేదంలో 6 నుండి 14 సంవత్సరాల వయసు వరకు పిల్లలంతా ఉచితంగా భాధ్యతయుతమై విధ్య నేర్చుకొనుట మఖిక అధికారంలో ఒక భాగంగా పేర్కొనబడింది.**

జధునాద్, నిమేత్ర ఇద్దరూ పదొ తరగతి విద్యార్థులు ఇద్దరూ బొర్డు నిర్వహించే పదొ తరగతి పరీక్ష రాశారు. ఇద్దరూ పరిక్ష బాగానే రాశారు. ఉపాధ్యాయులు సమాచారం ప్రకారం ఇద్దరూ మంచి విద్యార్థులు తరగతి పరిక్షలో మంచి మార్కులు తెచ్చుకున్నారు. పరిక్షా ఫలితాలు వెలుబడ్డాయి. యధునాధ్ **98** శాతం మార్కులు తెచ్చుకొగా సామిత్రకి **38** శాతం మార్కులు వచ్చాయి. దీనివల్ల అంతా విచారం వ్యక్తం చేశారు. న్యాయం కొసం సామిత్ర కొర్టుకి వెల్లడమయ్యింది. అయిన రాజ్యాంగంలో ఏ మౌళిక హక్కు ఉల్లంఘున వల్ల సామిత్ర కొర్టుకు వెల్లవలసి వచ్చింది.

చొగల వయసు పది సంవత్సరాలు. చిన్నప్పటి నుండి అతడు తల్లిని, తండ్రికి కొల్పొయాడు. ఇల్లులు తిరిగి పొట్ట పోషించుకొనేవాడు. గోళీలు ఆడుతూ, గాలిపటాలు ఎగురవేస్తు అతడు కాలం గడిపేసేవాడు. ఇలా అతనికి పది సంవత్సరాలు వయసు వచ్చింది. భీమ్‌సేన్‌ని భువనేశ్వర్‌లో మాష్టర్ కాంటెన్ జంక్సన్‌లో ఒక చిన్న భోజన హొటల్ ఉన్నది. చొగలను పిలిచి హొటల్ పనులు చేయిస్తూ భోజనం పెడుతుండేవాడు. ఒక రోజు అధికారులు వచ్చి భీమ్‌సేన్‌ని శిక్షించారు. ఏ నేరానికి అతన్ని శిక్షించారు అన్నది అక్కడి ప్రశ్న. ఏ మౌళిక అధికారాన్ని ఉల్లంఘించుట వల్ల అతడు శిక్షకు గురయ్యాడు.

## ఆదేశ సూత్రాలు (DIRECTIVE PRINCIPLES OF STATE POLICY) :

భారత రాజ్యాంగంలో నాల్గవ పరిచ్ఛేదంలో **36** నుండి **51** క్లాజు వరకు ఆ దేశ సూత్రాలు పేర్కొనబడియున్నాయి. వీటి ద్వారా పౌరులకి సామాజిక, ఆర్థిక హక్కులు లభిస్తున్నాయి.

అవి : **1)** సమాజవాద విధానం

**2)** ఉదారనీతి విధానం

**3)** గాంధీవాద విధానం

**1) సమాజవాద విధానం :** సంపదలు ఏ కొద్దిమంది ఆధీనంలో ఉండకుండా వాటిని అందరికీ పంచబడును.

- స్త్రీ – పురుష భేదం లేకుండా సమానమైన పనికి సమాన జీతం చెల్లించుట.
- వృద్ధులు, రోగులు, నిస్సాయకులకు ఆర్థిక సహాయాన్ని అందజేయుట.
- దేశ ప్రజలంతా జీవించి ఉండుటకై వారి జీవన విధానాన్ని ఉన్నతం చేయుట, ఆరోగ్య రక్షణ కలిగించుట.

**ఉదారవాధ విధానం :**

- న్యాయ వ్యవస్థను కార్య నిర్వాహక వ్యవస్థ నుండి వేరుచేయుట
- దేశ ప్రజలందరికీ ఒకే విధమైన న్యాయం అందజేయుట
- ప్రముఖ క్షేత్రాలను సంరక్షించుట
- పొరుగు దేశాలతో మంచి సంబంధాలు కలిగి ఉండుట
- అంతర్జాతీయ శాంత భద్రతలు నెలకొల్పుట

**గాంధీవాద విధానం :**

- గాంధీవాదంలో కొన్ని ప్రభావితమైన అంశాలు ఆదేశ సూత్రాలలో చోటు చేసుకున్నాయి. అవి :
- గ్రామ పంచాయితి స్థాపన
- కుటీర పరిశ్రమల అభివృద్ధి
- సెడ్యూల్ జాతులు, తెగలవారి వికాసానికి కృషి
- గొవధ నిషేధం

భారతదేశం ఒక ప్రజా సంక్షేమంతో పాటు ఆదర్శ దేశంగా తీర్చి దిద్దడమే ఆ దేశ సూత్రాల ఉద్దేశమని తెలుస్తుంది. మౌళిక అధికారాల రక్షణ కొరకు న్యాయలయాలను ఆశ్రయించిన మాత్రాన సరిపోదు ఆదేశ సూత్రాలలో పేర్కొన్న అంశాలను పని చేసి విధంగా చూడవలసిన అవసరం ఉంది.

**తెలుసా ?**

మౌళిక అధికారాలు రాజనైతిక అధికారాలుగా ఉన్నప్పటికీ భారతీయ నాగరికులకు సామాజిక, ఆర్థిక అధికారాలు ఇవ్వబడినవి.

**తెలుసా ?**

భారతదేశ సుప్రీం కోర్టులో గొలకనాధ విషయంలో మౌళిక అధికారానికి ప్రాధాన్యత ఇచ్చిన సమయంలో కేశవనంద భారత విషయంలో ఆ దేశ సూత్రాలకు ప్రాధాన్యత ఇవ్వడమయ్యింది. 1978లో 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ఈ విధానసభ ప్రాధాన్యత ఇవ్వడమయ్యింది.

**స్వతంత్ర న్యాయ వ్యవస్థ (INDEPENDENCE OF JUDICIARY) :**

ఒక ప్రజాసామ్య దేశంలో పౌరులతో పాటు దేశంలోని ప్రజానీకం స్వతంత్రాన్ని పొందుటకై హక్కుదారులై ఉన్నారు. కాని సమయా సమయాలలో ఆ స్వతంత్రాన్ని వాస్తగతం చేసుకొవడం అప్రజాస్వామ్యం అవుతుంది.



భారతదేశంలో సర్వోన్నత న్యాయస్థానం (సుప్రీం కోర్టు)

భారతదేశ పౌరులు మౌళిక హక్కులను అనుభవించవచ్చు. ఆ మౌళిక అధికారాల రక్షణదేశ విచార విభాగంపై ఆధారపడియున్నది. భారతదేశం వంటి ఒక సమాఖ్య దేశంలో రాజ్యాంగానికి అధిక ప్రాధాన్యం గలదు. భారతదేశంలో సుప్రీం కోర్టును "రాజ్యాంగ రక్షక సంస్థ'' అని అందురు. న్యాయవ్యవస్థగా సుపర్యవేక్షణకై న్యాయ వ్యవస్థ కేవలం స్వతంత్రంగా ఉంటే సరిపోదు. పక్షపాత రహితంగా ఉండవలసిన అవసరం ఉంది. స్వతంత్రంగా న్యాయవ్యవస్థ అనగా న్యాయాలయాలు వ్యవస్థాపక, కార్య నిర్వాహక వ్యవస్థలను పూర్తిగా భిన్నమైనదిగా, స్వంతమైనదిగా ఉండవలసిన అవసరం ఉంది.

**తెలుసా ?**

భారతదేశంలో న్యాయమూర్తుల నియామకం, తొలగింపు పద్ధతిని స్వచ్ఛంగా ఉండి ఆకర్షణీయమైన వేతనం, దీర్ఘకాలిక నియామకం, న్యాయవ్యవస్థలో స్వతంత్ర్య అధికంగా సహాయపడుతున్నాయి.

భారతదేశంలో హైకోర్టు (High Court) యొక్క న్యాయమూర్తులకు **62** సంవత్సరాలు, సుప్రీం కోర్టు న్యాయమూర్తులకు **65** సంవత్సరాలు వయసులో పదవి వీరమణ గలదు.

## సార్వజనీన వయోజన ఓటుహక్కు (UNIVERSAL ADULT FRANCHISE) :



ఒక ప్రజాసామ్య దేశంలో వయోజనులకు ఓటు వేసే అధికారం గలదు. భారత రాజ్యాంగంలోని **326** క్లాసు అనుసరించి ఓటు వయసు **21** సంవత్సరాలు ఉండెను. కాని ఈ క్లాసుని సవరించి ఓటు వేసే వయసుని **18** సంవత్సరాలకి తగ్గించడమయ్యింది. అనగా **18** సంవత్సరాలు వయసు దాటిన ప్రతీ భారత పౌరుడు ఎన్నికలలో ఓటు వేసే అధికారం పొందియున్నాడు.

## ఒకే పౌరసత్వం (SINGLE CITIZENSHIP) :

భారతదేశంలో నివసించే వారంతా కేవలం భారత పౌరులుగానే పరిగణించడమౌతుంది. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో వలే సమఖ్య దేశాలలో ప్రజలు ఏ రాష్ట్రంలో ఉంటారో ఆ రాష్ట్ర పౌరులుగాను, దానితో పాటు అమెరికా దేశ పౌరులుగాను ఉంటారు.

భారతదేశం అమెరికా వలే సమాఖ్య దేశ మైనప్పటికి రాష్ట్రంలో నివసించే ప్రజలు ఆ రాష్ట్ర పౌరులు కారు. అందరూ దేశపౌరులు అవుతారు.

- మీ ప్రాంతంలో జరుగుతున్న మూడు అభివృద్ధి కార్యక్రమాలను పేర్కొనండి.
- జాతిపిత గాంధీ విధానాలను రాజ్యాంగలోని ఆదేశ సూత్రాలతో పాటు, రాజ్యాంగంలోని మరొక్కడిగా పేర్కొన ఉన్నారేమూ ఆలొచించి రాయండి.
- **26** నవంబర్ **2008**లో పొరుగు దేశానికి చెందిన కొంతమంది ఉగ్రవాదులు ముంబాయిలో సముద్ర తీరమందు గల తాజ్ హెటల్‌పైన, ఛత్రపతి శివాజీ రైల్వేష్టేషన్ పైన కాల్పులు జరుపుట వల్ల కొంతమంది చనిపొయారు. ఇటువంటి అమానుషక్రూర కృత్యాలు జరుపుతున్న పాకిస్థాన్‌తో ఇప్పటికీ భారతీయులు స్నేహాన్ని కోరుకుంటున్నారు. ఈ స్నేహం ఆదర్శ సూత్రాలతో ఏ విభాగంలో అంతర్భాగం అవుతుంది.

## మౌళిక కర్తవ్యాలు (Fundamental Duties) :

భారతీయ పౌరులకు 1976 నుండి పది మౌళిక కర్యవ్యాలు పాటించవలసి యున్నది. కాని ప్రస్తుతం భారత పౌరులకు 11 కర్తవ్యాలు కలవు.

రాజ్యాంగంలోని 51(క) క్లాజుని అనుసరించి రాజ్యాంగాన్ని జాతీయ పతాకాన్ని, జాతీయ సమైక్యతని గౌరవించాలి. భారత సార్వభౌమత్వం, ఐక్యత, అఖండతలను కాపాడవలెను. భారతీయ సంస్కృతిని రక్షించుకొనుట, పకృతి పరిసరాల రక్షణ, మానవీయత, శాస్త్రీయ విజ్ఞానం, జాతీయ సంపదల రక్షణ మొదలైనవి మన మౌళిక కర్తవ్యాలు. చివరకు 2002లో ప్రవేశపెట్టిన పిల్లలకు విధ్యాభోధన కర్తవ్యం అత్యంత విలువైనది.

### మీకు తెలుసా ?

1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగంలోని 51(క) క్లాజ్ (ఉపరిచ్ఛేదంలో 10 మౌళిక కర్తవ్యాలు కలవు.)

2002లో 86వ రాజ్యాంగ సవరణ అనుసరించి మరొక కర్తవ్యం చేర్చుటతో ప్రస్తుతం 11 కర్తవ్యాలు కలవు.

### మనం ఏం నేర్చుకున్నాం :

- భారత రాజ్యాంగంలోని విశేషాలు.
- భారత రాజ్యాంగంలోని ఉపోద్ఘాతం 1973 నుండి రాజ్యాంగంలో ఒక భాగంగా గ్రహించదమయ్యింది.
- భారత రాజ్యాంగ నిర్మాణ సమితి ద్వారా రాజ్యాంగ నిర్మాణం జరిగింది.
- భారత రాజ్యాంగం ఒక లిఖిత రాజ్యాంగం.
- భారత రాజ్యాంగం సరళ, కఠిన రాజ్యాంగాల మిశ్రమం.
- భారతదేశంలో పార్లమెంటరీ ప్రభుత్వ పరిపాలన గలదు.
- భారతదేశం యొక్క సమాఖ్య దేశమైనప్పటికీ ఏకీభూత దేశ లక్షణాలు కూదా గలవు.
- భారతదేశం ఒక లౌకిక దేశం.
- భారత పౌరులకు 6 మౌళిక లేక ప్రాథమిక హక్కులు గలవు.
- రాజ్యాంగంలోని 4వ పరిచ్ఛేదంలో ఆదేశ సూత్రాలు కలవు.
- భారతదేశంలో స్వతంత్ర, న్యాయవ్యవస్థ కలదు.
- భారతదేశంలో 18 సంవత్సరాల వయసు దాటిన వారందరికి ఓటు హక్కు కలదు.
- భారతీయ పౌరులకు కొన్ని కర్తవ్యాలు కలవు.

# ప్రశ్నలు

1. భారత రాజ్యాంగంలో ఉపోద్ఘాతం (ప్రస్తావన) ఎందుకు చేర్చడమయ్యింది ?
2. భారత రాజ్యాంగం ఒక లిఖిత రాజ్యాంగం అయినప్పటికి ఇందులో రెండు అలిఖిత విషయాలకి ఉదాహరణ ఇవ్వండి.
3. భారత రాజ్యాంగంలోని కొన్ని అంశాలు సరళమైనవి. 3 ఉదాహరణలు ఇవ్వండి.
4. భారతదేశాన్ని పార్లమెంటరీ ప్రభుత్వ దేశం అనుటకు కారణమేమి ? దీని యొక్క 3 విశిష్టతలను రాయండి.
5. భారతదేశాన్ని లౌకిక దేశం అనుటకు కారణమేమి ? లౌకిక దేశం కాని ఒక దేశం పేరు రాయండి.
6. రాజ్యాంగం ద్వారా రక్షణాధికారం అనగానేమి ? 3 వాక్యాలలో రాయండి ?
7. ఒక పౌరతత్వం అనగా నేమి ? ప్రపంచంలో ఏ దేశంలో బహు పౌరసత్వం గలదు ?
8. భారత రాజ్యాంగం పిత అని ఎవరిని అందురు ?
9. ఒక ధార్మిక దేశానికి ఉదాహరణ ఇవ్వండి ?
10. 1976లో ఏఏ పదాలు రాజ్యాంగంలో చేర్చబడ్డాయి ?
11. భారతదేశంలో కేంద్రానికి, రాష్ట్రాలకి మధ్య తలెత్తే వివాదాలను ఎవరు పరిష్కరిస్తారు ?
12. భారతీయ సంస్కృతి కాపాడవలసిన కర్తవ్యం ఏమిటి ?

4వ అధ్యాయం

# మానవ హక్కులు
## (HUMAN RIGHTS)

అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని ప్రపంచ వ్యాపార కేంద్రంపై 2001 సెప్టెంబర్ 11వ తేదినాడు ఉగ్రవాదులు ధ్వంసం చేసారు. 2008 నవంబరు 26వ తేదిన భారతదేశంలో ముంబాయి నగరంలో తాజ్‌హోటల్ నందు ఉన్న పౌరులపై కాల్పులు జరిపారు. ఇవి మానవ హక్కుల ఉల్లంఘనకు ప్రజల నిదర్శనాలు.


ప్రపంచ వ్యాపార కేంద్రం

అయితే మానవ హక్కుల అనగా నేమి ?

ఒక ప్రజాస్వామ్య దేశంలో పౌరులు అధికమైన హక్కులను అనుభవిస్తున్న సమయంలో ఒక నియంత్రత్వ పరిపాలనలోని పౌరులు అతి తక్కువ అధికారాలు లేక హక్కులను కలిగియున్నారు. ప్రజాస్వామ్యంలో గాని, నియంత్రత్వంలో గాని మనషులు మనషులుగా జీవించే హక్కు అందరికీ గలదు. సమాజంలోని వ్యక్తులను పీడించుటకు ఇది వ్యతిరేకిస్తున్నది.


హెటల్ తాజ్‌లో ఉగ్రవాదుల కాల్పులు

## మానవ హక్కుల ప్రకటన (Declaration of Human Rights) :

మీకు తెలుసా ?

1215లో ఇంగ్లాండ్ యొక్క మాగ్నాకార్టు 1776లో అమెరికా స్వతంత్ర ప్రకటన పత్రం 1789లో ఫ్రాన్స్ యొక్క మానవ హక్కుల ప్రకటనలను మానవ హక్కులుగా స్వీకరించడమైనది.

1945లో ఐక్యరాజ్యసమితి ఒక ఛార్టర్ (Charter) ని స్వీకరించింది. అది 24 అక్టోబర్ 1945లో నుండి పని చేయసాగింది. అందులో అంతర్జాతీయ సహాయత, సోదరభావం, మానవ హక్కులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. మానవ హక్కులకి మరింత ప్రాముఖ్యత ఇచ్చుటకై ఐక్యరాజ్యసమితి సాధారణ పరిషత్తు 1948 డిసెంబర్ 10 తేదినాడు సార్వజనీన మానవ హక్కులని ప్రకటించింది.

ప్రపంచంలో కేంద్రీకృతమై యున్న శక్తి ప్రయోగించుకొని అభివృద్ధి చేందిన దేశాలు అభివృద్ధి చేందుతున్న దేశాలని పీడిస్తూ, అభివృద్ధి చెందుతున్న దేశాలలో నివసిస్తున్న ప్రజల హక్కులని ఉల్లంఘించడం జరుగుతుంది. కేవలం శక్తివంతమైన దేశల ద్వారా మాత్రమే మానవ హక్కుల ఉల్లంఘన జరుగుట లేదు. ప్రజలను కాపాడవలసిన పోలీసు వ్యవస్థ ద్వారా కూడా మానవ హక్కుల ఉల్లంఘన అవిచ్ఛిన్నంగా జరుగుచున్నది. జైలులో ఉన్న నేరస్థులను, ఖైదీలను రక్షించుట బదులు పోలీసులు క్రూరంగా, నిర్దయంగా ప్రవర్తిస్తున్నారు. దీనివల్ల మనం ప్రతీ రోజు "పోలీసు స్టేషన్‌లో ఖైదీమృతి" అనే వార్తలను చదువుతున్నాం.

మీకు తెలుసా ?

ప్రతీ సంవత్సరం డిసెంబర్ 10వ తేదిన మానవ హక్కుల దినంగా పాలిస్తున్నాం.

1993లో జాతీయ మానవ హక్కుల ప్రణాళిక, 2008లో మన రాష్ట్రంలో ప్రవేశపెట్టిన మానవ హక్కుల ప్రణాళిక పని చేస్తున్నాయి.

అలాగే అంతర్జాతీయ ఉగ్రవాదులు మానవ హక్కులు ఉల్లంఘన వల్ల అమాయక ప్రజలు వీరికి బలైపోతున్నారు.

సాంప్రదాయ సమాజంలో మహిళలు, శిశువులు, వెనుకబడిన వర్గాల ప్రజల యొక్క మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతున్నట్లు అభిప్రాయాలు వెలుబడుతున్నాయి.

అభివృద్ధి చెందిన దేశాలలో మానవ హక్కుల ఉల్లంఘన ఎలా జరుగుతుందో స్నేహితులతో ఆలోచించి రాయండి.

## మహిళ హక్కులు (WOMEN RIGHT) :

స్త్రీలను అశ్లీలంగా చిత్రించడం, హింసించడం, వరకట్న వేదింపులు, శిశు హత్యలు వంటి అనేక ఘటనలు ఈనాడు సమాజంలో అధికంగా జరుగుతూ అతి సామాన్య విషయాలుగా మారపోతున్నాయి. పురుషులు వలే స్త్రీలు కూడా సమాజంలో ఒక బలమైన అంగం. ఆమె తల్లి, భార్య, కొడలు. స్త్రీలు శక్తివంతమైనచో సమాజం అభివృద్ధి చెందుతుంది. ఒక సంతానంలో బాల్య విద్య తల్లి ఒడి నుండే ప్రారంభమయ్యింది. అందుచేత పురుషుల వలే స్త్రీలకి సమాజంలో తగిన అధికారాలు అవసరమగుచున్నాయి. రాజకీయ, సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక రంగాలలో స్త్రీలు మరిన్నీ అధికారాలు పొందవలసిన అవసరం ఉంది.

హిందూ శాస్త్రాలను అనుసరించి స్త్రీ, పురుష దేవతలు ఒక చోట నుండి పూజించబడుతున్నాయి. ఉదాహరణకు శివపార్వతులు, సీతారాములు, లక్ష్మీ-నారాయణులు, రాధా-కృష్ణులు మొదలైనవి. ఏ విషయంలోనూ స్త్రీలు పురుషులు కంటె తక్కువేమి కాదు.

భారతదేశంలో పార్లమెంటరీ, రాష్ట్ర విధాన సభాలలోనూ స్త్రీలకి తగిన ప్రాతినిద్య కలిగించు బిల్లులపై ఆలొచనలు జరుగుతున్నాయి. కాని భారతదేశంలో ప్రజాసామ్య వికేంద్రీకరణలో స్త్రీలకి రిజర్వేషన్లు విధానం కలదు.

**తెలుసా ?**

భారతదేశంలో **1976**లో ప్రవేశపెట్టిన వేతన చట్టం ప్రకారం ఒకే పని చేసిన స్త్రీలకు పురుషులకి ఒకే విధమైన వేతనం (జీతం) ఇవ్వడమగుచున్నది.

గాంధీ మహాత్ముడు, భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని మనం గర్వం పడడం కాదు. అర్ధరాత్రి ఆడది స్వేచ్ఛగా నిర్భయంగా ఇంటికి చేరుకొ గలిగిన నాడే మనకు నిజమైన స్వాతంత్రం వచ్చినట్లు అని భొదించెను.

స్త్రీలకు అధిక అధికారాలు ఎందుకు అవసరమో ఆలొచించి రాయండి.

## బాలల హక్కులు (Child Right) :

పిల్లలు నవ్వితే ప్రపంచం నవ్వుతుంది. నేటి బాలలే రేపటి దేశపౌరులు. దేశ నిర్మాణంలో వారు ప్రముఖపాత్ర పొషించగలుగుతారు. మొగ్గ వికసించి పూవు పూసే వరకు అన్ని జాగ్రత్తలు తీసుకొవలసిన అవసరం ఎంతైనా ఉంది.

**6** నుండి **14** సంవత్సరాలు లోపు వయసు గల బాలబాలికలలో **50** శాతానికి పైబడి పాఠశాల చదువులకు దూరమగుచున్నారు. తగిన ఆహరం, ఆటలు, వినోద కార్యక్రమాలు పొందలేకపొతున్నారు. వారి హక్కులను వారు పొందగలుగుట అన్నది పగటికల వంటిదే.



**86**వ రాజ్యాంగ సవరణ ద్వారా **6** సంవత్సరాల నుండి **14** సంవత్సరాల వరకు పిల్లలందరూ ఉచితంగా ఖాద్యతాయుత విద్య నేర్చుకొనుట అన్నది ఒక మౌళిక హక్కు.

బాలలకు విద్యాభోదన పెద్ద వారి మౌళిక కర్తవ్యంగా పేర్కొనడమయ్యింది. 14 సంవత్సరాల లోపు పిల్లలను గనులు, కుటీర పరిశ్రమ కార్యక్రమాలలో నియమించ రాదు.



> బడిలో టి.వి. ఉంటే పిల్లలకు రెండు అంతర్జాతీయ బాలల చిత్రాలను చూపించవలసిందిగా ఉపాధ్యాయులు కోరుతున్నాం. ముఖ్యంగా 'తరే జమీర్ పర్' స్లమ్‌డాగ్ మిలినియర్ లను తప్పకుండా చూపించండి.



## మహిళా శక్తికరణం (Women Empowerment) :

"మహిళా శక్తి జిందాబాద్" అన్నది మహిళా శక్తికరణ స్లోగన్ భారతదేశంలో పురుష ప్రాధాన్యత గల సమాజం ఏర్పడియున్నది. భారతీయ సమాజంలో పురుషులకి విశేష ప్రాధాన్యత ఇవ్వడమైనది. అమ్మాయిలకు వివాహమైన తరువాత కన్నవారి ఇంటిని విడిచిపెట్టి సాధారణంగా అత్తవారింటిని చేరుకుంటారు. భర్త మాట ఆమె వినవలసి ఉంటుంది. కుటుంబంలో తల్లి కంటె తండ్రికి అధిక ప్రాధాన్యత ఉంటుంది.

బ్రిటీష్ సామ్రాజ్య సమయంలో భారత స్వాతంత్ర పోరాటంలో ఝాన్సీరాణీ, రాణీ లక్ష్మీభాయి మొదలైనవారు ప్రముఖ పాత్రని పోషించారు. అయినా ఆ కాలంలో స్త్రీ విద్య అంతగా ప్రసారం కాలేదు.



శ్రీమతి ఇందిరా గాంధీ



శ్రీమతి ప్రతిభా సింహ పాటిల్

> ప్రతీ సంవత్సరం మార్చి 8వ తేదిన మహిళా దినంగా మే నెల రెండవ ఆదివారం మాతృదినంగా పాటించడ-మగుచున్నది.

119

బాల్య వివాహాలు, సతీసహగమనం మొదలైన మూఢ నమ్మకాలు సమాజాన్ని కలుషితం చేశాయి. తోటి స్త్రీల స్వేచ్ఛకు భంగం కలిగించడమౌతున్నది. రాజా రామమోహన్ రాయ్, ఈశ్వర చంద్ర విద్యాసాగర్, జ్యోతి బాపులే, స్వామీ వివేకానంద, దయానంద సరస్వతి, మహాత్మాగాంధీ మొదలైన వారు సమాజంలో కుసంస్కారాలను తొలిగించుటలో పాటు స్త్రీలకు పురుషులతో సమానంగా చూచుటకై ప్రయత్నాలు చేసారు.



శ్రీమతి కిరణ్ బేడి

కాలం మారింది భారత స్త్రీలు ఈనాడు అబలలు బలహీనులు కారు. సమాజంలో ప్రతీ రంగంలో స్త్రీలు తమ శక్తి సామర్థ్యాలను ప్రదర్శించుటలో ఈనాడు వేనుకంజ వేయుట లేదు. రాజకీయాలు, విద్య, న్యాయ వ్యవస్థ, సైన్సు మొదలైన రంగాలలో ఈనాడు స్త్రీలు ముందంజలో ఉన్నారు. ఏ పరీక్షా ఫలితాలు చూసినా బాలికలు ఫలితాలు అధికంగా ఉంటున్నాయి. పత్రికలు వీటిని పతాక స్థాయిలో ప్రకటిస్తున్నాయి. ఇందిరా ప్రియదర్శిని గాంధీ, ప్రతిభా దేవి సింగ్ పాటిల్, శ్రీమతి అనిత దేశాయి, అరుంధతీ రామ్ కిరణ్ బేడి, విజయలక్ష్మీ పండిత్, సరోజిని నాయుడు, సుదీని శతపతి, రూపా మిశ్రా, శ్రీమా, పి.టి.ఉషా, కల్పనా చావ్లా, సునితా విలియమ్స్, సానియా మీర్జా, శకుంతాల దేవి, మధర్ థెరిస్సా, కరణం మల్లేశ్వరి, లతామంగేస్కర్ మొదలైనవారు ఆయా రంగాలలో ఎంతో ఉన్నతి గాంచారు.

ఈనాడు వివిధ ప్రయివేటు, సహాయక సేవా సంస్థలు, స్త్రీ సంక్షేమ, మాతా సంక్షేమ ప్రణాళికలు నిర్వహిస్తున్నారు.

హిందూ సంస్కృతిలో తల్లికి అధిక ప్రాధాన్యత ఇవ్వడమయ్యింది. దసరా, దీపావళి, దుర్గా కాళి పూజలు చేస్తున్నాం.

**మీకు తెలుసా ?**

**1975** సంవత్సరం అంతర్జాతీయ మహిళా సంవత్సరంగా పాటించడమయ్యింది.

జర్మనీ రచయిత హార్యముల నొబుల్ బహుమతి పొందెను. బ్రిటీష్ నవలా రచయిత్రి మాంటిల్యానబుడ్ విజేత అయ్యెను.

అమెరికాలో ఎలినర బ్రష్టం అర్థిక శాస్త్రంలో నొబుల్ బహుమతి పొందిన మొదటి మహిళ.

సకల శక్తి స్త్రీ ఆధారమనుటలో ఎలాంటి అతిశయోక్తి లేదు. మాతృశక్తి మినహా సృష్టి జరగదు. "జననీ జన్మ భూమిశ్చ స్వర్గాదపి గరీయసి"



మదర్ థేరిసా

కిరణ్ బేడి, రూపా మిత్ర, సునితా విలియం, కరణం మల్లేశ్వరి ఏఏ రంగాలలో కీర్తి గడించారో తెలుసుకొని రాయండి.

**మనం ఏం తెలుసుకున్నాం :**

- ప్రపంచంలో ప్రతీ మనిషి మనిషిగా జీవించే అధికారం గలదు. దీనిని మానవ హక్కు అందురు.
- **1948** డిసెంబర్ **10** నాడు సార్వజనిన మానవ హక్కులను ప్రకటించడమయ్యింది.
- స్త్రీల యడల సమాజంలో అశ్రద్ధ చేయుట తగదు. పురుషులతో పాటు స్త్రీలకు కూడా సమాన స్వాతంత్రం అవసరం.
- బాలబాలికలకు తగిన వివిధ ప్రాథమిక విద్యను భోదించవలెను. వారి హక్కులను కాపాడవలసిన అవసరం ఉంది.
- ఆధునిక యుగంలో స్త్రీలు అన్ని రంగాలలోనూ ముందంజ వేస్తున్నారు.

## ప్రశ్నలు

1. మానవులకు అధికారమివ్వడంలో అర్థమేమిటో రాయండి ?

2. ఒక ప్రజాస్వామ్య దేశంలో 5 మానవ హక్కులను పేర్కొనండి ?

3. పురుషులతో పాటు స్త్రీలు కూడా హక్కులను కలిగియుండవలె ననుటకు మూడు బలమైన కారణాలు రాయండి.

4. బాలబాలికలకు ఉచిత, భాద్యతాయుడ విద్యాభోదన మౌళిక హక్కులో అంతర్భాగమని రాయండి ?

5. మహిళా విద్య, మహిళా అధికారాల కొరకు పోరాడిన స్వతంత్ర పోరాటకు లేవరు ?

6. సర్వజనీన మానవ హక్కులు ఎప్పుడు ప్రకటించడమయ్యింది ?

7. శిశు విధ్యా వ్యాప్తికై ఏ కొత్త అధికారం రాజ్యాంగంలో చేర్చడమయ్యింది ?

8. మీ పుస్తకంలో ఇచ్చిన స్త్రీల పేర్లతో పాటు మరొ ఇద్దరు గొప్ప స్త్రీల పేర్లను రాయండి ?